మీ పుట్టిన తేది లేక పేరునుబట్టి

# సంఖ్యల్లో భవిష్యత్తు

# సంఖ్యాశాస్త్రము

మీ పుట్టిన తేదీలకు ద్వాదశ భావఫలితాలు సంవత్సర, మాస, దినాధిపతుల వివరాలు,
గ్రహానుకూలత, ఇంకామరెన్నో పూర్తి వివరాలతో...




- బ్రహ్మశ్రీ యమ్.సత్యనారాయణ సిద్ధాంతి

మోహన్ పబ్లికేషన్స్, రాజమహేంద్రవరము

# సంఖ్యల్లో భవిష్యత్తు

## సంఖ్యా శాస్త్రం (సంఖ్యా ఫలదీపిక)

శతాధిక గ్రంథకర్త :

**జ్యోతీషాగమ వాస్తు పండిట్**

బ్రహ్మశ్రీ **M. సత్యనారాయణ సిద్ధాన్తి**

**తెనాలి.**



ప్రకాశకులు : ☎ 246 2565

**మోహన్ పబ్లికేషన్స్**

**అజంతా హోటల్ ఎదురుగా,**

**కోటగుమ్మం, రాజమహేంద్రవరము-1.**


**కాపీరైట్** **2016** **వెల : 63-00**

Like us on follow Face book / Mohan publications

google play android app / Mohan publications

www.granthanidhi.com / *www.mohanpublications.com*

*e-books at :- www.kinige.com newshunt app...*



# విషయసూచిక

| | |
|---|---|
| అక్షరములు - వాటి సంఖ్యలు | 10 |
| జన్మ సంఖ్యకు - మిత్ర,సమ, శత్రు సంఖ్యలు | 11 |
| 1వ సంఖ్య సూర్యుడు | 13 |
| 2వ సంఖ్య చంద్రుడు | 18 |
| 3వ సంఖ్య గురువు | 24 |
| 4వ సంఖ్య రాహువు | 30 |
| 5వ సంఖ్య బుధుడు | 36 |
| 6వ సంఖ్య శుక్రుడు | 42 |
| 7వ సంఖ్య కేతువు | 50 |
| 8వ సంఖ్య శని | 56 |
| 9వ సంఖ్య కుజుడు | 63 |
| **పుట్టిన మాసమునుబట్టి ఫలితములు** | |
| జనవరి | 72 |
| ఫిబ్రవరి | 73 |
| మార్చి | 74 |
| ఏప్రియల్ | 75 |
| మే | 77 |
| జూన్ | 78 |
| జూలై | 80 |
| ఆగష్టు | 81 |
| సెప్టెంబర్ | 83 |
| అక్టోబర్ | 84 |

| | |
|---|---|
| నవంబర్ | 86 |
| డిశంబర్ | 87 |
| హోరా టేబుల్ | 90 |
| సూక్ష్మ హోరా టేబుల్ | 91 |
| హోరాధిపతుల ప్రాధాన్యత | 94 |
| హోరా కాలములో చేయు పనులు | 95 |
| సంవత్సర ఫలాధిపతులు | 97 |
| సంవత్సరాధిపతుల ఫలితం | 98 |
| మాసాధిపతులు | 101 |
| మాసాధిపతుల ఫలితములు | 102 |
| దినాధిపతులు | 104 |
| దినాధిపతుల ఫలితములు | 105 |
| వివాహ పొంతన చక్రం | 106 |
| లాటరీలు, రేసులలో విజయం కలిగించే తేదీలు,సంఖ్యలు | 107 |
| జనన సంఖ్యలకు అదృష్ట-అనుకూలము కలిగించే విషయాలు | 108 |
| నవగ్రహములు-వాటి శాంతి విధానములు | 110 |
| సూర్య యంత్రం | 111 |
| చంద్ర యంత్రం | 112 |
| గురు యంత్రం | 113 |
| రాహు యంత్రం | 114 |
| బుధ యంత్రం | 114 |
| శుక్ర యంత్రం | 115 |
| కేతువు యంత్రం | 116 |
| శని యంత్రం | 117 |
| కుజ యంత్రం | 118 |

శ్రీ శివాయ గురవేనమః

# సంఖ్యాశాస్త్రపరిచయము

శ్లో॥ గజాననం భూతగణాధిసేవితం, కపిత్థ జంబూఫలసార భక్షణం ।
ఉమాసుతం శోకవినాశకారణం, నమామి విఘ్నేశ్వర పాదపంకజమ్॥

వేదాంగము లగు ఆరు శాస్త్రములలో నొక్కటియైన జ్యోతిష శాస్త్రము ఖగోళ సంబంధము కలదియై భూమి యందలి జీవరాసుల యొక్క జనన, మరణ రూపమైన జీవిత, సుఖ, దుఃఖములకు ఆధారమగుచున్నది. ఇట్టి జ్యోతిష శాస్త్రమునందు సూర్యాది గ్రహములు, నక్షత్రాత్మకమైన రాశిచక్ర సంచార మొనర్చుచూ ప్రధానత్వము వహించియున్నారు. అట్టి గ్రహముల యొక్క సంచారము, ఉచ్ఛ, నీచలు, దృష్టి మొదలగు విషయాలను తేటతెల్లముగా దెలియజేయునదే జ్యోతిషశ్శాస్త్రము. ఈ శాస్త్రం అనంతమైనది. ప్రాచీన మహర్షి ప్రోక్తములైన కొన్ని గ్రంథముల ఆధారముగా ఈనాడు జ్యోతిష సంప్రదాయ పద్ధతులు కొనసాగుచున్నవి. ఈ పద్ధతుల ద్వారా మానవులు తమయొక్క శుభాశుభ ఫలితములు, భవిష్యత్ ఫలితములు తెలుసుకొనవలెనన్న జననమైన కాలమును ఖచ్చితముగా గుర్తింపవలసి యున్నది. ఇది చాలా మందికి దుర్లభమైన విషయము. జ్ఞానకోవిదులైన కొందరు పెద్దలు ఈ ప్రాచీన జ్యోతిషశాస్త్రము నందలి విషయములను పరిశీలించి, నేటి వర్తమాన కాలమున కనువగురీతిని క్రోడీకరించి, జనులు సులభంగా తమ భూత భవిష్యద్వర్తమాన ఫలములను గ్రహించుట కొరకు **“సంఖ్యాశాస్త్రము”** ను సృష్టించిరి. ఈ సంఖ్యా శాస్త్రము ఖండాంతరముల నుండి వలస వచ్చినదనుట సత్యదూరము. గ్రహములకు కాలమునకు, సంఖ్యలకు పరస్పర సంబంధము కల్పించి ఫల నిర్దేశన గావించినదే **“సంఖ్యాశాస్త్రము”.**

ఈ సంఖ్యాశాస్త్రం క్రీస్తుకి పూర్వకాలం నుంచీ గూడా భారత, గ్రీక్ దేశాలలో వృద్ధినందుతునే వున్నది. కాని కొన్ని శతాబ్దాల నుంచి మాత్రం భారతదేశంలో కన్నా పాశ్చాత్య దేశాల్లో ఈ శాస్త్రము బాగా అభివృద్ధి జెందింది. ఈనాడు అనేక పాశ్చాత్యదేశాలలో సంఖ్యాశాస్త్ర **(Nomerology)** ప్రగతి చాలా గొప్పగా నున్నది. భారతీయులకు పాశ్చాత్యులతోటి సంబంధములు బాగా పెరిగిన పిమ్మట తిరిగి భారతావనిపై ఈ శాస్త్ర ప్రాధాన్యతను గుర్తించుట

కలిగినది. అందువల్ల ఇది పాశ్చాత్య శాస్త్రమని కొందరు భావించుట యుక్తము గాదు. అయితే చల్దియా దేశస్థులు, గ్రీస్ దేశస్థులు ఈ శాస్త్రానికి వన్నెలు దిద్ది అనేక రకాలుగా బాగా ప్రచారంలోకి తెచ్చినమాట వాస్తవం.

మానవ జీవితానికి శరీరంలో ముఖ్యమైనవి తొమ్మిది నాడులు, ప్రపంచలోని భూమి అంతా తొమ్మిది ఖండాలు. ఆ భూమిని పరిభ్రమింప జేసే ఖగోళంలోని ముఖ్యమైన గ్రహాలు తొమ్మిది. ఆ గ్రహగతులను తెలిపే గణితశాస్త్రంలో ముఖ్యమైన అంకెలు తొమ్మిది. అందువల్ల ఈ తొమ్మిది సంఖ్యలకూ గ్రహాలకూ గల సంబంధమును గుర్తించి, నిర్ణయించిన శాస్త్రమగుట వలన దీనిని ప్రధానంగా **"సంఖ్యాశాస్త్రము"** అని పేర్కొనటం జరిగింది. ఈనాడు వ్యవహారికంగా పాశ్చాత్యకాలమానమును వాడుకలో నుండుట వలన అట్టి కాలమానముల కనుగుణ్యముగా ఈ శాస్త్రమును ఆధునీకరించుట చేత దీనికి ఆధునిక జ్యోతిష శాస్త్రమనే నామాంతరము కూడా కలిగినది.

ఈ గ్రంథంలో అన్ని విషయాలను విపులీకరించి, జ్యోతిష శ్యాస్త్రంలో జన్మలగ్న, జన్మరాసుల ద్వారా తెలిపే ద్వాదశ భావ ఫలితములను గూడా ఆయా సంఖ్యా జాతకులకు ప్రత్యేకముగా వ్రాస్తూ, స్త్రీ జాతక గుణాలను కూడా తెలియజేయటమైనది. ఇంకా పాఠకులకు ఉపయోగార్థం పెండ్లి పొంతనాలు చూచే విధానం అదృష్టకరమైన విషయాలను తెలిసికొనుట, ముఖ్యమైన ఘట్టాలు. ఏఏ వయసులో సంప్రాప్తిస్తవి? లాటరీలు, రేసులు మొదలగు వాటిలో నిర్ణయా లెలా తీసుకోవాలి. జనన తేదీనిబట్టి సంవత్సర మాస, దినాధిపతులను, హోరాగ్రహాలను గుర్తించి, ఏ ఏ హోరలలో ఏ ఏ పనులు చెయ్యదగియున్నది. ఏవి చెయ్యకూడదు. అనే విషయాలు, ముహూర్తాలు, నిర్ణయించటం – ప్రశ్న ఫలాలు, జన్మ సంఖ్యకు – మిత్ర సంఖ్యలు, సమ, శత్రుసంఖ్యలు మొదలగు విశేష విషయాలను సులభముగా గ్రహించుటకై టేబిలు రూపంలో వ్రాయటం జరిగింది. నవగ్రహాలు చెడు ఫలితాన్ని ఏ రూపంలో కలిగిస్తాయి. ఏఏ పరిస్థితులు కలిగినప్పుడు ఏ గ్రహాలు బలహీనం అవుతవి. ఆ సమయంలో చెయ్యదగ్గ శాంతి, పూజలు ఏమిటి అనే విషయములను గూడా వ్రాయటం జరిగింది. ఈ గ్రంథములోని అన్ని విషయాలు సంఖ్యాశాస్త్ర పద్ధతిద్వారానే చూచుకోవలసి యున్నది.

సంఖ్యాశాస్త్ర పద్ధతి అంటే ఏమిటో తెలుసుకోవటం చాలా ముఖ్యం. ప్రతివారు తాము పుట్టిన తారీఖు (తేదీ) ఏ సంఖ్యగలదో వారి స్వంతసంఖ్య

అదే అవుతుంది. అయితే సంఖ్యలు తొమ్మిదేగదా! తేదీలు 31 వరకు వున్నవనే సందేహం కలుగవచ్చు. రెండు లేక మూడు, ఇంకా ఎన్ని అంకెలనైనా సరే వరుసగా ఒకదానికొకటి కలిపి ఈ మొత్తం మళ్ళీ రెండు మూడు అంకెలుగా వుంటే తిరిగి కలిపి యిలా ఒక అంకె వచ్చే వరకూ చెయ్యాలి. ఉదా : 24 తేదీ గలవారికి 2+4= 6 స్వంత సంఖ్య. ఆ ప్రకారంగానే 728ని ఏక సంఖ్యగా మార్చాలంటే 7+2+8 = 17, 1+7 = 8 ఏక సంఖ్య. ఈ ప్రకారంగా అన్ని సంఖ్యలను, తేదీలను ఏక సంఖ్యగా అనగా తొమ్మిది వరకు గల అంకెలలో ఏదో ఒక అంకెగా మార్చటయే సంఖ్యా శాస్త్రము యొక్క పద్ధతి. ఈ వివరాలు సోదాహరణంగా ఈ గ్రంథంలో చూపబడ్డవి. రవి, చంద్ర, గురు, రాహు, బుధ, శుక్ర, కేతు, శని, కుజ గ్రహాదులు 1 నుంచి 9 వరకు గల సంఖ్యలకు వరుసగా అధిపత్యం వహిస్తారు. తమ స్వంత సంఖ్యకు ఏ గ్రహము అధిపతియో ఆ గ్రహబలం ప్రభావం ఆ వ్యక్తుల మీద బాగా వుంటుంది. ఆ గ్రహానికి మిత్రగ్రహ సంఖ్యలు సహాయ భూతంగా ఉంటవి. శత్రుగ్రహ సంఖ్యలు, అపకారాలు, అనర్థాలు, నష్టాలు  కలిగిస్తవి. నవగ్రహ సంఖ్యలు జీవితంలో మార్పులు తీసుకువస్తావి. ఈ సిద్ధాంతం మీద ఈ శాస్త్రము యొక్క అన్ని విధములైన ఫలితాలు ఆధారపడి వుండగలవు. సంఖ్యాశాస్త్ర విధానమే స్థూలమార్గము. అందువలన చాలావరకు ఎక్కువభాగం ఫలితాలు అన్వయించ బడుతవి. కొందరికి కొన్ని కొన్ని విషయాలలో తేడాలు కనుపించని యెడల సమిష్టి సంఖ్య అనగా (పుట్టినతేదీ,  నెల, సంవత్సరం మొత్తం కలుపగా వచ్చి ఏకసంఖ్య) ద్వారా ఫలితాలు చూచుకోవటం గూడా ఆచారమై యున్నది. తేదీ తెలియనివారు తమ పేరు ప్రకారం వచ్చిన సంఖ్యతో ఫలితం చూచుకోవచ్చు. ఆ విధానాలన్నీ ఈ గ్రంథంలో గలవు. ఈ శాస్త్రమునకు సంబంధించి గూడా శాస్త్రజ్ఞులందరూ అనేక భిన్నాభిప్రాయాలు కలిగివున్నారు. అయినప్పటికీ, అందరియొక్క అభిప్రాయాలు అనుగుణ్యంగా వుండాలనే ఉద్దేశ్యంతోనే ఈ గ్రంథరచన సాగింది. ఇంకా ఎన్నో విషయాలు పాఠకుల కందించాలనే ఉద్దేశ్యంఉంది. కానీ గ్రంథవిస్తరణ భయంతో ఆ ఉద్దేశ్యాన్ని విరమించుకొని ప్రస్తుతానికి ఈ స్వల్పమైన విషయాలతో యీ **"సంఖ్యల భవిష్యత్"** ను పాఠకలోకానికి అందిస్తున్నాను.

ఇట్లు
గ్రంథకర్త

# సంఖ్యల్లో భవిష్యత్తు

## (సంఖ్యా ఫలదీపిక)

భూమియందు పుట్టిన జీవజాలముల యందు మానవ జన్మము ఉత్తమోత్తమ మైనది. నక్షత్రములకు, గ్రహములకు; గ్రహములకు భూమికి ఎట్టి అవినాభావ సంబంధము గలదో ఆ ప్రకారమే గ్రహములకు, మానవ జీవితములకు మహత్తర సంబంధము కలిగియున్నది. గ్రహముల ననుసరించి వాటి కిరణ ప్రసార ప్రభావము వలననే మనుష్యాది జన్మలు కలుగుచున్నవి. అట్టి గ్రహములలో అతి ముఖ్యమైనవి తొమ్మిదిగా నిర్ణయించబడ్డవి. అందు 1. రవి, చంద్రుడు, 3. గురువు, 4. రాహువు, 5. బుధుడు, 6. శుక్రుడు, 7. కేతువు, 8. శని, 9. కుజుడు, ఈ నవగ్రహాలు వారి వారి వరుస సంఖ్యల ప్రకారం ఆయా సంఖ్యల ప్రకారం ఆయా సంఖ్యలయందు జన్మించినవారికి పూర్వజన్మార్జితమైన శుభాశుభ ఫలితాలను కలుగజేస్తుంటారు.

ఇక ఏ గ్రహ సంఖ్య గలవాడు ఏ వ్యక్తి అని తెలుసుకోవలసియున్నది. ఎన్ని అంకెలున్ననూ 9 లోపలే యిమిడి వున్నవనేది గణితశాస్త్ర విధానం. కనుక కోట్లకొలది అంకెలున్నప్పటికీ వాటి మొత్తమును కూడి ఒకటిగా చేసిన మనకు 9 లోపు అంకె మాత్రమే వస్తుంది. ఉదాహరణకు 2479 అంకెలను ఒకటిగా చెయ్యాలంటే ఆ మొత్తం కూడాలి. 2+4+7+9 = 22, 2+2 = 4 అలా కూడగా నాల్గు వచ్చింది. ఈ ప్రకారమే సంఖ్యా శాస్త్రంలో ముందుగా ప్రతివారు తాము పుట్టిన తారీఖు, నెల, సంవత్సరముల యొక్క సంఖ్యలను మొత్తము ఏక సంఖ్య చెయ్యగా, ఏ సంఖ్య వచ్చునో ఆ సంఖ్యాగ్రహమే ఆ వ్యక్తికి, అదృష్టములకు, ముఖ్య సంఘటనలకు, దురదృష్టములకు, కారణభూతుడగుచూన్నడు. పుట్టిన తారీఖు మాత్రము ఏక సంఖ్యగా మార్చి అట్టి సంఖ్య గల గ్రహము ఆ వ్యక్తికి ప్రధాన గ్రహమై రూపము – విద్యా విషయము, స్వభావము, కర్మ, వృత్తి, ఐశ్వర్యము, కీర్తి, లాభము, సుఖము, కళత్రము, సంతానము, అభివృద్ధి మొదలగు జీవిత విధానమునకు ముఖ్యపాత్ర

వహించుచున్నాడు. కనుక ప్రతివారు ఈ సంఖ్యా పదములను జూచుటకు ముందు తమ పుట్టన తారీఖును మాత్రము ఏక సంఖ్య చేయగా కలిగిన సంఖ్యాధిపతి ముఖ్య గ్రహము (స్వంతం) గాను, తేదీ, నెల, సంవత్సరముల యొక్క సంఖ్యల మొత్తమును ఏకము చేయగా వచ్చిన సంఖ్యాధిపగ్రహము. ఆ సంఖ్య అదృష్టవంతమైనదిగానూ తెలుసుకోవాలి. ఈ రెండు రకములలోనూ మొదటి పద్ధతి ప్రకారం ఏ తేదీన పుట్టినవారు ఆ సంఖ్యా జాతకులగుదురు. ఆ సంఖ్య వారికి స్వంత సంఖ్యగా గుర్తించాలి. ఇక రెండవ పద్ధతిరీత్యా కలిగిన సంఖ్య, ఆ సంఖ్యా జాతకులకు జీవితంలో కల్గే మార్పులకు ముఖ్యమైన ఘట్టాలకు, అదృష్ట దురదృష్టాలకు మాత్రమే వర్తిస్తుందని గుర్తుంచుకోవాలి.

ఈ సంఖ్యా ఫలితాలలో ప్రతివారు తమయొక్క జనన తేదీననుసరించి పై రెండు సంఖ్యలను ముందుగా తెలిసికొనటం చాలా ముఖ్యం. ఇది సంఖ్యా జ్యోతిష శాస్త్రజ్ఞులు నిర్ణయించిన విధానమై యున్నది. ఈ రెండు సంఖ్యలు ఎలా తెలుసుకోవాలో ఉదాహరణ చూడండి. ఒక వ్యక్తి 13-11-1948న పుట్టియున్న అట్టివారికి ముందుగా స్వంత సంఖ్యను నిర్ణయించాలి. పుట్టిన తేది 13 గనుక 1+3 = 4. నాలుగు వీరి స్వంత సంఖ్య. వీరికి 4వ నెంబరుకు ఆధిపత్యము వహించిన రాహువు ప్రధాన గ్రహము. వీరి జీవిత ఫలితము లన్నియూ 4వ సంఖ్యా సంబంధమై యుండును. ఇక ముఖ్య సంఖ్యను తెలుసుకోవాలి. 13-11-1948 జననం గాబట్టి 1+3+11+19 +48 = 82, 8+2 = 10, లేక 1+3+1+1+1+9+4+8 = 28, 2+8 = 10 పుట్టిన తేది, నెల, సంవత్సరం సంఖ్యలను ఏకసంఖ్యగా చేస్తే పది వచ్చింది. పదిలో విలువలేని సున్నాను తీసివేయగా లేక పదిని తొమ్మిదిచే భావింపగా మిగిలే శేషం 1. ఇది వీరి ముఖ్య సంఖ్య. అనగా 13-11-1948 వతేదీన పుట్టిన వ్యక్తులకు ప్రధాన సంఖ్య. 4 ముఖ్య సంఖ్య 1 అని తెలియాలి. ఈ ప్రకారముగానే ప్రతి తేదీకి ప్రధాన, ముఖ్య సంఖ్యలను తెలుసుకొని ఫలితాలు చూసుకోవాలి.

కొందరికి జననతేదీ తెలియకపోవచ్చు. అట్టివారెలా ఫలితాలు తెలుసుకోవాలనే ప్రశ్న వుంది? ఇట్టివారు తమయొక్క పూర్తిపేరును ఇంగ్లీషులోగానీ, తెలుగులోగాని వున్న అక్షరములకు గల సంఖ్యలను మొత్తము ఏకసంఖ్యగా మార్చి, ఆ సంఖ్యను ప్రధాన సంఖ్యగా ఫలితాలు చూచుకోవాలి.

## తెలుగు - ఇంగ్లీషు అక్షరాలు వాటి సంఖ్యలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అ ఙ క ట ప య | ఆ ఎ ఖ ఠ ఫ ర | ఇ ఏ గ డ బ ల | ఈ ఐ ఘ ఢ భ వ | ఉ ఒ జ ణ మ శ | ఊ ఓ చ త ష | ఋ ఔ చ థ స | ౠ జ ద హ | ఌ ఝ ధ క్ష | |
| A I J Q Y | B K R | C G L S | D M T | E H N X | U V W | O Z | P | F | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 0 |

పై టేబుల్ ప్రకారము ఏ అక్షరమునకే సంఖ్య గలదో వారి పేరులో నున్న అక్షరములన్నిటికీ ఆయా సంఖ్యలను వేసికొని మొత్తం కలిపి ఏకసంఖ్యగా చేసి తమయొక్క అదృష్ట సంఖ్యను నిర్ణయించుకోవాలి. తెలుగులో గణితములున్న అక్షరములు అనగా కా కి కీ కు కూ కె కే కౌ కొ కో కం కః లాంటి వాటికి ప్రధానాక్షర సంఖ్యనే వేసుకోవాలి. అక్షరం క్రింది అక్షరం అనగా వత్తులు, క్రావడులు, వృత్వాలు (వట్రసుడి), ఐత్వాలు వచ్చినపుడు మాత్రం పై అక్షరాన్ని వదలి దాని క్రింది నున్న వత్తులనే గ్రహించాలి. ఇంగ్లీషు అక్షరాలు అన్నీ మామూలుగా చూసుకోవాలి.

2 5 6  2 2 4

**ఉదాహరణకు :** రామచంద్రరావు అనే పేరునకు గల అంకెలు 2+5+6+2+2+4 = 21, 2+1 = 3 అదృష్ట సంఖ్య 'ద్ర' అనే అక్షరములో గల క్రిందవున్న రకారమే ముఖ్యం, అలాగే ఇంగ్లీషులో సంతకం చేసేవారు తమ పేరును **K. KRISHNA MURTHI** గా చేశారనుకుందాము. ఈ అక్షరాలన్నిటి సంఖ్యలు వరుసగా కలపాలి. 2+2+2+1+3+5+5+1+4+6+2+4+5+1 = 43, 4+3 = 7 అదృష్ట సంఖ్య అవుతుంది. ఈ ప్రకారం తమ పేరును బట్టి అదృష్ట సంఖ్యను నిర్ణయించుకోవచ్చును.

1. అదృష్ట సంఖ్య, 2. ప్రధాన సంఖ్య, 3. పేరుసంఖ్య ఈ మూడు సంఖ్యలు ప్రధానంగా పెట్టుకొని కొందరు ఫలితాలు చెపుతుంటారు. కాని సంఖ్యాశాస్త్రం **(Numerology)** లో భవిష్యత్ చెప్పటానికి పుట్టిన తేదీ మాత్రమే చాలునని పెద్దల అభిప్రాయమై యున్నది. తేది లేనివారికి మాత్రమే పేరు, సంఖ్య వర్తిస్తుంది. తేది, సంఖ్య, ప్రధాన సంఖ్య ఒకటిగా వుంటే చాలా అదృష్టం.

వాటికితోడు పేరుకు గల సంఖ్యగూడా అదే సంఖ్య అయితే చాలా బంగా వుంటుంది. అందుకే మనవారు ఏ నక్షత్రములో పుడితే ఆ నక్షత్రమునకు సంబంధించిన అక్షరం మొదట వుంచి పేరు పెడుతుంటారు. ప్రతివారు ఒక పేరు కలిగి వుంటుంటారు. ఈ పేరువారికి వారి వారి కర్మానుగుణ్యంగా దైవప్రేరణ వల్ల కలుగుతుంది. ఈ పేరుకిదైనందిన జీవిత వ్యవహారాలకు దగ్గర సంబంధ ముంటుంది. కాబట్టి సంఖ్యాశాస్త్రరీత్యా ఏ తేదీన పుట్టిన వారికి ఆ సంఖ్యాక్షరం మొదట వుంచి, మొత్తం అక్షరాల సంఖ్య, ఆ తేదీ సంఖ్యగా వుండేటట్లు పేరు పెట్టడంలో విశేషం వుంది. 1 తేదీ సంఖ్య గల వారికి మొదట్లో అ క ట ప య అనే అక్షరాలుగానీ **I A J Y Q** అను అక్షరాలుగాను వుండే విధంగా తిరిగి మొత్తం పేరులో అక్షరాల సంఖ్యలు అన్నీ కలిపి 1 వచ్చేటట్లు పేరు పెడితే వారికి ఆ పేరు జీవితంలో బాగా రాణిస్తుంది.

**జన్మ సంఖ్యకు మిత్ర, సమ, శత్రు సంఖ్యలు**

| జన్మ సంఖ్యలు | మిత్ర సంఖ్యలు | సమ సంఖ్యలు | శత్రు సంఖ్యలు |
|---|---|---|---|
| 1 | 2, 3, 7, 9, 4 | 5 | 6, 8 |
| 2 | 1, 4, 7 | 3, 5, 6, 8, 9 | ---- |
| 3 | 1, 2, 4, 7, 9 | 8 | 5, 6 |
| 4 | 2, 3, 7, 9, 1 | 5 | 6, 8 |
| 5 | 1, 4,6 | 3, 8, 9 | 2, 7 |
| 6 | 5, 8 | 3, 9 | 1, 2, 4, 7 |
| 7 | 1, 2, 4 | 3, 5, 6, 8, 9 | --- |
| 8 | 6, 5 | 3 | 1, 2, 4, 7, 9 |
| 9 | 1, 2, 3, 4, 7 | 6, 8 | 5 |

ఈ 9 సంఖ్యలు గల జాతకులకు వారి వారి సంఖ్యకు, పేరు సంఖ్య, ప్రధాన సంఖ్య ఒకటి కావడం చాలా మంచిది. మిత్ర సంఖ్యలుగా వున్నా మంచిదే! సమసంఖ్యలుగా వుంటే సామాన్య ఫలితాలనిస్తవి. శత్రుసంఖ్యలైతే అన్ని విషయాలలోనూ ప్రతికూలం కలిగించి చాలా వ్యతిరేకత కలుగజేయును. ఏ ఏ సంఖ్యలకు ఏవి మిత్ర, సమ, శత్రు సంఖ్యలో పైన చూపబడిన టేబుల్‌లో తెలియగలదు.

సూర్యాది నవగ్రహములకు మేషాదిగా ద్వాదశరాశి సంచారమునందు కలుగు మార్పులవల్ల ప్రతివారికి శుభాశుభఫలాలు లభిస్తున్నవి. అలాగే వారికి గల స్వక్షేత్ర, ఉచ్చ, మూలత్రికోణ స్థానములనుంచి, కేంద్ర కోణాద్యుపచయ స్థానాదిసంజ్ఞల ద్వారా శత్రు, మిత్ర, సమత్వ, స్థితిభావములు కలిగివుంటవి. తమ రాశికి శుభస్థాన రాశ్యాదిపతులను మిత్రులుగాను, సమరాశ్యాధిపతులకు సములుగానూ, చెడు రాశ్యాధిపతులను శత్రులుగానూ పరిగణించుటవల్ల గ్రహములకీ శత్రుమిత్ర సమత్వాది తారతమ్యములు, నమరాశ్యాధిపతులను సములుగానూ, చెడు రాశ్యాధిపతులను శ్రతులగానూ వరిగణించుటవల్ల గ్రహములశక్తి శత్రుమిత్ర సమత్వాది తారమత్యములు సంభవించుట, తదనుగుణ్యమైన పలములను ఆయా గ్రహ సంఖ్యా జాతకు లకు ప్రసాదించుట సంభవించుచున్నది. అందువలన ఈ గ్రహ మైత్రిని బాగుగా గుర్తించి తమ స్వంత సంఖ్యకు మిత్ర సంఖ్యలేవో, సమసంఖ్యలేవో, సమ సంఖ్యలోవో, శత్రు సంఖ్యలేవో నిర్ణయించుకోవాలి.

ప్రతి సంఖ్యా జాతకులు తమయొక్క స్వంత విషయములను అనగా దైనందిన జీవన కృత్యాలు, వ్యాపార వ్యవహారాలు, ముఖ్యమైన పనులు, వాడుకొనే వస్తువులు, ఆహార, పానీయ, వస్త్ర, రత్న, లోహ, యాత్రాదులు, వ్రాతలు, రంగులు మొదలగునవి తమ తేది సంఖ్య ప్రకారంగా పరిశీలించాలి. భార్య, సేవకులు, అదృష్టము, ఆస్థి, వాహనము, జూదము, పందెములు, రేసులు, దేశ విదేశ పరిష్కారాలు, గృహము, లాటరీలు, పదవులు, రాజకీయాలు, సాహసకార్యాలు, పరిశోధనలు, ఆరోగ్యాలు, మందులు, రోగాలు, నష్టాలు, గండాలు, లాభాలు మొదలగునవి ప్రధాన (సమిష్ఠి) సంఖ్యద్వారా చూచుకోవాలి. యిచ్చిపుచ్చుకొనుట, పాట్నర్లు, తగాదాలు, శత్రువులు, పోట్లాటలు, వ్యాపార లేక ఇతర సంస్థలకు గృహమునకు పేర్లు పెట్టుట, ఊళ్ళు, ఇళ్ళు, స్థలములు మారుట మొదలగునవి పేరుకుగల సంఖ్య ప్రకారం చూచుకోవాలి. తేదీ, సమిష్టి, (ప్రధాన) పేరు సంఖ్యలను మూడింటినీ కలపటం పనికిరాదు. ఫలితాలలో తేడాలున్నప్పటికీ, నిత్య వ్యవహారాల్లో 1-4 నెంబర్లు సమానమైనవిగా వుంటవి. అలాగే 2-7 నెంబర్లు, అంటే మామూలు వ్యవహారాల్లో వీటికి భేదముండదు.



# 1 వ సంఖ్య

## సూర్యుడు

సకల చరాచర సృష్టికి ఆధారభూతుడు, ప్రాణికోటికి దేహకారకుడు, సామాన్యులకు కర్మస్వరూపుడు, యోగులకు బ్రహ్మస్వరూపుడూనైన ఈ (రవి) సూర్యగ్రహము ఒకటవ నెంబరు గలవారికి అదృష్ట గ్రహము. ఈ నెంబరు గలవారికి జాతకములయందు రవి ఉచ్ఛ, స్వక్షేత్ర, మిత్రక్షేత్రములయందు బలము కలిగి వుంటాడు. వీరి హస్తరేఖలందు రవిస్థానము లేక రవిరేఖలు శుభలక్షణములు కలిగి వుంటవి. ముఖ్యంగా మధ్యాహ్నకాలంలో జన్మించిన వారి విషయంలో రవి బలం బాగా ఉంటుంది. ఈ ఒకటి నెంబరు గలిగిన రవిబలంగల వ్యక్తులు సాధారణంగా సాత్త్వికగుణం కలిగి వుంటారు. ఏ విషయంలోనైనా కుశాగ్రబుద్ధి, ధైర్యం, సాహసం, పట్టుదల, ఆత్మస్థయిర్యం కలిగి వుండగలరు. వీరు మంచి విషయములందుగానీ, చెడు విషయము లందుగానీ, బాగా ఆరితేరినవారై వుంటారు. స్వశక్తిపైన నమ్మకముంచి స్వయంకృషి వలన బాగా రాణించి అభివృద్ధిలోకి రాగలరు.

ఈ సంఖ్యా వ్యక్తులకు సహజముగానే రాజ లక్షణములు గోచరించ గలవు. విశాలములైన నేత్రములు, చూపులయందొక శక్తి, చతురస్రాకారము గల్గిన ముఖము గల్గి చూచువారలకు ఆకర్షణీయులుగా నుండెదరు. వీరు దృఢ సంకల్పముతో చేయు అన్ని పనులు అనుకూలించ గలవు. తాము చేయు కృషియందు ప్రధానమైన అధికారమును వహించి సమర్థ వంతముగా తమ వృత్తి వ్యవహారములను నిర్వహింపగలరు. పనులయందు తగు దక్షత, కల్పనా సామర్థ్యము ఉన్నతమైన వ్యక్తిత్వము వీరికి సహజ లక్షణములు. ఆదర్శప్రాయమైన పనులు చేయగలరు. అవి శాశ్వతములైనవిగా నుండగలవు.

తమయొక్క కీర్తి, గొప్పతనము, హోదా చూచి ఉప్పొంగి పోవుచుందురు. వీరి మాటయందు ఇతరుల నమ్మకముంచుటేగాక వీరిని దేవునివలె చూచుచుందురు.

వీరికి ధనభావము అనుకూలప్రదమై వుండగలదు. కుటుంబ సౌఖ్యము, బంధువర్గముల యొక్క మన్నన, ప్రజల ఆదరాభిమానవులు కలుగును. పిత్రార్జితమైన ధనము లభించిననూ, స్వయంకృషి వలన బాగా సంపాదించగలరు. శౌర్యము, విక్రమము, అవసర సమయములందు అక్కర కొచ్చును. సోదర వర్గమువారు వీరియందు అసూయతో నుండగలరు. విద్యావిషయములందు చురుకుతనము కలిగి వ్యవహారించెదరు. డిగ్రీ పొందే విద్య లభించును. ప్రధానంగా ఆంగ్లభాష, సంస్కృతము, మాతృభాషలలో ప్రావీణ్యతను పొందెదరు. శాస్త్ర సంబంధమైన విద్యం యందభిలాష హెచ్చు. వీరిలో కొందరు న్యాయశాస్త్రము సభ్యసింపగలరు. భూగృహ వాహన యోగము లుండగలవు. మంచి యోచనా శక్తి, బుద్ధికుశలత కలిగి యుండెదరు. సంతానాభివృద్ధి కలదు. మత సంబంధ కార్యక్రమములు నిర్వహించుట. దైవారాధన సల్పుటం దాన ధర్మము లొనర్చుట వీరికి ఇష్టము. అంతర్గతమైన శత్రు బాధలుండగలవు. అయినా వివేకంతో మెలగి విజయం సాధించగలరు. వీరికి రూప, గుణ సౌశీల్యవతియైన భార్య లభించును. స్త్రీలయందనురాగము మెండు కళత్ర సౌఖ్యము, దాంపత్య జీవితానందమును పొందగలరు.

ఈ సంఖ్యా జాతకులకు సుమారుగా 65 సంవత్సరములకు మించిన ఆయుర్భాగ్యము లభించగలదు. వీరి వయసు 28–33 మధ్యలో తిరిగి 40లో 56లో గండములు కలుగగలవు. శ్లేష్మపైత్యం తత్త్వము గల వారగుట వలన తరచుగా ఏదో రకమైన శరీర అస్వస్థతకు గురికాగలరు. అధికమైన వేడివలన బాధలుండగలవు. పితృ సంబంధమైన స్థిరాస్థి కల్గును. స్వార్జిత భోగభాగ్యము లుండగలవు. స్వతంత్ర వృత్తులు అనుకూలించగలవు. ప్రభుత్వ పరమైన ఉద్యోగము గాని, లేక న్యాయశాస్త్ర సంబంధములు, ముద్రణా యంత్రము నిర్విహించుట, రాజకీయసంస్థలు మొదలగు వాటియందు వృత్తులు కల్గివుందురు. వీరికి అన్ని విషయము లందు లాభనష్టములలో లాభశాత మధికముగా వుంటుంది. వీరిలో కొందరు సంగీత ప్రియులు కాగలరు. కళారంగంలో పేరు ప్రతిష్ఠలు సంపాదింపగలరు. ముందు వెనుకలాలోచింప కుండా అధికవ్యయం చేస్తుంటారు. ఎక్కువగా పలుకుబడి, హోదా, కీర్తి, కుటుంబము, ఆశయసిద్ధి కోసం ఖర్చు జరుగగలదు.

సూర్య సంఖ్య జాతకులకు సగటున పై ఫలితములు కల్గుచున్ననూ విశేషించి 10,19, 28 తేదీల వారికి కొన్ని ప్రత్యేక ఫలితములు చెప్పవలసి యున్నది. 10వ తేదీన పుట్టిన వారికి కొంతకాలము అనుకూలము, మరికొంత కాలము ప్రతికూలము తటస్థించుచూ, పుణ్యాపాప ఫలితములు సమానముగా వుండగలవు. అన్ని విషయములందు పరిచయ ముండును. 23వ సంవత్సరము వరకు భోగలాలసత్వము. వీరికి 28 సం॥ దాటినగాని యోగ ప్రారంభము కానేరదు. 33 సం॥ లోపల చాలా మార్పులు తటస్థింప గలవు. వీరి మాటలు కఠినముగానూ, ఆశ్లీలార్థముగాను నుండగలవు. వీరి ఎవ్వరినీ లక్ష్యపెట్టక నిరంకుశంగా వ్యవహరిస్తుంటారు. వీరికి శత్రువు లెక్కువగ వుంటారు. ఆస్థి నష్టములు, కుటుంబ చిక్కులు, సంతాన కళత్ర నష్టములు సంభవించే అవకాశము లున్నవి. కొందరు రాజకీయ రంగంలో రాణించగలరు. ధాన్య వర్తకం, వడ్డీ వ్యాపారం, ఇంజనీరింగ్ లాంటి వృత్తులలో ధనార్జన ముండగలదు.

19వ తేదీన గల సూర్య సంఖ్య జాతకములు ఎక్కువగా గౌరవము, కీర్తిగలవారై వేదాంత విషయములందు గానీ, రాజకీయములందు గానీ పేరు ప్రఖ్యాతులు సంపాదించగలరు. జాతికి, దేశమునకు ఉపయోగకరమైన పనులు సాధించి ఖ్యాతి నందగలరు. వీరి కీర్తి మరణానంతరమున గూడా వ్యాపించ గలదు. స్త్రీలయందు మితమైన ప్రేమ కలిగి స్త్రీజాతి అభివృద్ధికై పాటుపడెదరు. వీరిలో కొందరు అధికారము వహించి ప్రభుత్వ సంస్థలను నిర్వహించువారై యుందురు. మరికొందరు విదేశ వస్తు వ్యాపారము యింకా మంత్రి పదవులు, దివాన్ పదవులు కలిగియుందురు. వీరికి దీర్ఘాయువు వుండగలదు. ఏ వృత్తి వ్యాపారములందున్న వారైననూ సుమారు 50 సం॥ దాటిన తర్వాత వైరాగ్యభావము కలిగి వేదాంతులగుట జరుగును.

28వ తేదీన పుట్టిన జాతకులు గొప్ప విద్యావంతులేగానీ వీరికి అదృష్టము చాలా దూరముగా వుంటుంది. అనుకోని ప్రమాదమువల్ల నమ్మదగని స్నేహితులు వలన బాధలు తటస్థింపగలవు. డబ్బు వున్నంత కాలం ఆప్తులు స్నేహితులు గౌరవించి ఆ తర్వాత వీరికి అనేక బాధలు కలుగ జేస్తుంటారు. వీరికి కోర్టు వ్యవహారాలు, రాజకీయ బాధలు కలగగలవు. బంధువుల వలన, మిత్రవర్గము వలన ఆస్థిని, ధనాన్ని పోగొట్టుకోగలరు. వీరి ఉద్దేశ్యములు గ్రహించటం చాలా కష్టం. దాయాదులవలన కలహములు, కష్టనష్టములు సంభవించగలవు. మాట చాలా కఠినముగా నుండగలదు. కారణము

లేకుండగానే ఇతరులు వీరిని ద్వేషించుట జరుగును. నుండగలదు. కారణము లేకుండగానే ఇతరులు వీరిని ద్వేషించుట జరుగును. గృహ సౌఖ్యము తక్కువగుటవలన యితరుల మీద ఆధారపడి యుండవలసి వచ్చును. గుణవతియగు భార్యను బాధించువారు కూడా కొందరుండగలరు. వీరిలో కొందరు గ్రంథ రచయితలు కాగలరు. కానీ వీరి వ్రాతలు బహిర్గతము కావటం చాలా కష్టం. రాజకీయవేత్తలై స్వలాభాపేక్షతో శుష్కవచనాలు పలికేవారు, ఉద్యోగాలలో వుండి అవినీతి పనులు చేసేవారు, వ్యాపారంలో దగా విధానాల నవలంభించేవారు, ప్రైవేటు పనులు, అబద్ధాలు, దొంగ సాక్ష్యాలు చెప్పేవారు. దుర్మార్గులు గూడా ఈ తేదీలో జన్మించే అవకాశ మున్నది. ఈ సంఖ్యావ్యక్తులకు 25 సం॥ తర్వాత గానీ జీవితంలో మార్పు కలుగదు. 37 సం॥ వరకు సామాన్యం. 28-30 సం॥ మధ్యలో అనేక నష్టాలు, చిక్కులు, 41 సం॥ నుండి బాగా యోగించును. జీవితంలో ఉత్తరార్థం బాగుంటుంది. పలుకుబడి, భోగ భాగ్యములు, వాహనయోగము కలిగి వుండగలరు.

మార్చి 10వ తేదీన పుట్టినవారు ప్లీడర్లుగాను లేక ఆఫీసర్లుగాను, ఏప్రియల్ నెలలో 10వ తేదీన పుట్టినవారు సాధారణముగా భీమా కంపెనీ లోనూ, పోలీస్ శాఖలలోనూ పనిచేయువారై యుందురు. గొప్ప భూస్వాములుగా (జమీందార్) కూడా కొందరుండగలరు. ఇట్టివారికి ఆశ చాలా ఎక్కువ. వ్యభిచారము, మద్యపానము మొదలగు దురలవాట్లు వలన తమ ఆస్థినంతయు పోగొట్టుకొని తిరిగి ఆకస్మిక లాభము వలన ధన వంతులు కాగలరు. మే నెల 10వ తేదీన పుట్టినవారు, అన్య మతాభిమానము కల్గి వాద ప్రతివాదములు నల్పుచూ సౌమ్యులరీతిగా నటించుచుందురు. సైన్సు పరీక్షలలో ఉత్తీర్ణులై గొప్పవారు కాగలరు. సహకార శాఖలు, బ్యాంకులలో ఉద్యోగము కల్గి గౌరవనీయులుగా మెలగువారు కొందరు, దొంగస్వాములు, యోగులుగా కొందరు వుండగలరు. జూన్ 10వ తేదీన జన్మించినవారు రెవిన్యూశాఖలో పనిచేసేవారై సరసత కల్గి వుంటారు.

ఇక మార్చి నెల 19వ తేదీన జన్మించిన వ్యక్తులు మృదువుగా మాటలాడువారై విలాసవంతులు కాగలరు. వీరిలో పురాణాలు చెప్పేవారు. హరికథకులు, కవులు, గాయకులు, సంగీత పండితులుగా నుండి విశేష పేరు ప్రఖ్యాతులు సంపాదించగలరు. ఏప్రియల్ 19వ తేదీవారు భూకా మందులు, లక్షాధికార్లు అయివుండగలరు. పోలీస్‌శాఖ వీరికి బాగా యోగిస్తుంది. జూన్ 19వ తేదీగలవారు ఉపాధ్యాయ వృత్తికలవారై యుందురు. సెప్టెంబర్ 19వ

తేదీగలవారు అపారమైన తెలివితేటలు కలిగి రాజకీయ వేత్తలుగానూ, పార్టీ నాయకులుగానూ వుండి, జైళ్ళపాలై గొప్ప కష్టములను పొంది దేశోద్ధారకులుగా పేరు సంపాదించెదరు. మార్చి 23వ తేదీ వ్యక్తులు అందిరినీ విమర్శించు స్వభావము కలిగివుంటారు. వీరు ఇతరుల గొప్పతనమును సహింపలేరు. వీరికి అంగవైకల్యము తటస్థింపగలదు. నవంబర్ 28వ తేదీన జన్మించిన వ్యక్తులు, అదృష్టవంతులై గొప్పవారు కాగలరు. కానీ విరోధివర్గమువలన చికాకుల కల్గి, ఆవేశాలకు లోనై కారాగృహప్రాప్తి పొందే ప్రమాదమున్నది.

సాధారణంగా రవి సంఖ్యా జాతకులకు 15, 24 సం॥ విద్యలో విఘ్నములు కాగలవు. 14, 19, 22, 23, 31 సం॥ విద్యాజయం. 16, 21, 26, 34 సం॥ ఉద్యోగం స్థిరత్వం. 46, 55, 64 సం॥ యోగదాయకం. 1, 4, 10, 13, 19, 22, 28, 31 తేదీలు అన్ని పనులకు అనుకూలమైనవి. 6, 8, 15, 17, 24, 26 తేదీలు వ్యతిరేకమైనవి. 3, 4, 7 తేదీలు సామాన్య ఫలితాన్నిస్తవి. బంగారు వన్నెగల రంగు, తెలుపు వీరికి అనుకూలమైన రంగులు.

వీరు రక్తము, గుండె, ముఖము, కళ్ళు, శిరస్సులకు సంబంధించిన వ్యాధులయందు జాగ్రత్తగా వుండాలి.

## స్త్రీల జాతకము లక్షణము

1, 10, 19, 18 తేదీలలో జన్మించిన స్త్రీలు ఆకర్ణాంత విశాల నేత్రములు కల్గివుంటారు. నిడువయిన ముక్కు, లేత గులాబిరంగు గల పెదువుల, చెక్కిళ్ళు, తళతళలాడే క్రమమైన పలువరుస, అందమైన ఆకర్షణీయమైన ముఖవర్చస్సు, సమమైన ఎత్తు, బలము కల్గి వుంటారు. వీరు పేరు ప్రఖ్యాతుల కొరకు ప్రాకులాడుట, ప్రయాణములు చేయుటకు చాలా ఉత్సాహము, విలాసంగా తిరగాలనే కుతూహలం వుంటవి. వీరిలో కొందరు నిరంకుశ ధోరణీ కలవారై పురుషులతో సమానంగా అన్నీ రంగాలలో పాల్గొనగలరు. వీరి శరీరం చాలా సున్నితమైనది. ఎండ వేడిమిని భరించలేరు. లాటరీలు, గుర్రపు పందెములు లాంటి వాటిలో పాల్గొనటం కొందరిలో వుంటుంది. కొందరికి అనుకూలమైన భర్త లభింపక దాంపత్య జీవితంలోనూ, గృహజీవితంలోనూ చింతలు కలుగుతవి. సుఖ శాంతులు లేక మానసిక వ్యాధులకు గురికావలసి వస్తుంది. మరికొందరు సదాచారపరులై ఉత్తమ గృహస్థధర్మాన్ని పాటిస్తూ పతివ్రతలు కాగలరు.

# 2 వ సంఖ్య
# చంద్రుడు



జీవులు గర్భధారణ మొదలు జననము వరకు ఆధిపత్యము వహించి ప్రాణులకు మనఃకారకుడై జీవకాలమును పాలించువాడు చంద్రుడు. ఈ గ్రహము 2వ నెంబరు గలవారికి అదృష్టగ్రహము. 2వ సంఖ్యగలవారి జాతకములందు చంద్రుడు ఉచ్ఛ, మిత్ర, శుభగ్రహ క్షేత్రములను పొంది యుండగలడు. వీరి హస్తములందు చంద్రస్థానములో శుభలక్షణములు కలిగివుంటుంది. వెన్నెల గల అర్ధరాత్రి కాలంలో జన్మించినవారికి చంద్రబలం విశేషంగా వుండగలదు. 2, 11, 20, 29 తేదీలలో పుట్టిన చంద్రసంఖ్యా వ్యక్తులు సాధారణంగా చంచల స్వభావం కలిగివుంటారు. అధికమైన మనోబలముతో గొప్ప విజ్ఞాన శక్తి వీరికి వుండగలదు. ఔదార్యము, ప్రేమ, దయ, శాంతస్వభావము వీరికి సహజ గుణములు, భోగములందు దాసక్తి అధికము. విలాస జీవనము కొఱకు తహ తహ లాడెదరు. ధార్మికులు. వీరు ప్రశాంతమైన చక్కని జీవనమును కోరుచుందురు. దేశభక్తి వుండగలదు. దైవశక్తి వెన్నంటి కాపాడుచుండును. ఎప్పటికప్పుడు నూతనమైన ప్లానులు వెదుకుట, క్రొత్త విషయములను సిద్ధాంతరీకరించుట, వీరి సూక్ష్మబుద్ధికి, ఆలోచనా శక్తికి నిదర్శనములు. శ్రమ తక్కువతో ఎక్కువ ఫలితాన్ని పొందాలని ప్రయత్ని స్తుంటారు. కానీ తరచుగా తమ అభిప్రాయములను మార్చుకొనెడి మనస్తత్వము వలన ఏ పని కూడా ఆసాంతము పూర్తి చేయజాలరు. ఉద్రేక పూరితమైన ప్రవర్తన వలన కొన్ని నష్టములు గూడా సంభవింపగలవు. అభిమానపాత్రులై యుందురు. వీరితో మాట్లాడుటకు చాలా మంది అభిలషించటం వుంటుంది. దేశసేవ, సంఘసంస్కరణల పట్ల వీరికి మోజు. కొన్ని సమయము లందుగొప్ప

ఉన్నత స్థానం పొంది ఆ వెంటనే అధోగతి పాలవడం జరుగు తుంటుంది. దూరప్రయణములు, ఖండాంతర ప్రయాణ ములు సంభవిస్తవి.

ఈ సంఖ్యా జాతకులు మానధనులు, అభిమానము హెచ్చు, రాజసతామస మిశ్రమ లక్షణములు కలిగివుంటారు. తమకు లేకపోయినా ఎవ్వరినీ చేయిజాపి అడగజాలరు. స్వల్ప విషయములకు కూడా అమితమైన భీతినందెదరు. పైకి మాత్రము చాలా గంభీరంగా కనిపిస్తుంటారు. మనోనిగ్రహంతో ధైర్యంగా కష్టాల నెదుర్కోగలరు. ఇతరుల సహాయ సంపత్తి కలిగి సుమారు 40 సం॥ తర్వాత గొప్ప యోగదశ పొందగలరు. వీరు కార్యసాధకులు, బుద్ధిబలము హెచ్చు. సంసార తాపత్రయ మధికము. వీరికి ద్వికళత్రయోగము తటస్థింపగలదు. కుటుంబ అశాంతి వీరికి తీరని సమస్య. ఎల్లప్పుడు దేనినో ఒకదానిని గురించి ఆలోచించు చుందురు. ఉల్లాసప్రియులై పరిశుభ్రముగా నుండి మంచి వస్త్రములు ధరించు చుందురు. స్నేహవర్గము తోడను, పండితుల తోడనూ ఇష్టాగోష్టి జరుపగలరు. మనసులో ఏ విషయమును దాచలేరు. నిర్మొహమాటముగా మాట్లాడెదరు. సున్నితమైన మనస్తత్వము, చిన్న విషయమునకు గూడా చాలా నొచ్చుకొనెదరు.

వీరికి ధన సంబంధమైన చిక్కులు తరచూ తటస్థింపగలవు. ధన విషయంలో వృద్ధి క్షయాలుంటవి. కానీ ధనము లేక ఇబ్బంది పడటం జరుగదు. సమయానికి ఏదో ఒక రకంగా ధనలబ్ధిని పొందుతారు. స్త్రీల మూలముగా ధనము లభింపగలదు. వీరికి ధన సంపాదన ఇతరులకు తెలియని విధముగా నుండగలదు. ప్రయాణములు చేయుటవలన తోటలు, భూములు మొదలగు వాటివలన ధనలాభము లుండగలవు. సోదరులు, సోదరీమణులు వుండగలరు. కొన్ని సమయములందు వారితో వైషమ్యములు వుండగలవు. వీరి భ్రాతృవర్గము ధనవంతులుగా నుండి వీరికి సహాయపడగలరు. ప్రాపంచిక విషయాలలో వీరు చాలా పిరికివారు. పూర్తి మాతృ సౌఖ్యము లభించగలదు. తల్లిని పూజించెదరు. భూగృహ క్షేత్రములు కలవారగుదురు. వీరి విద్యకు అనేక అంతరాయములు కలుగతవి. మాతృ భాషయే గాక యితర భాషాపరిజ్ఞానము కూడా యుండును. న్యాయశాస్త్రము, వైద్యశాస్త్రము, ఛందోవ్యాకరణాలంకార శాస్త్రములు, భూగోళ శాస్త్రములకు సంబంధించిన విద్యలలో బాగా రాణించగలరు. వీరు ఎక్కువగా చదువునవసరముండదు. బుద్ధి కుదిరిన కొద్ది సమయంలోనే అన్నీ అర్థం చేసుకోగలరు. మంత్ర తంత్రాలు, ఇంద్రజాలం

మొదలగు విద్యల యందభిలాష యుండును. బుద్ధికి బృహస్పతి లాంటివారు. దేవతా భక్తి అధికము. శక్తి పూజలన్న వీరికి ప్రీతి. తీర్థయాత్రలు చేయగలరు. వీరికి బంధు ద్వేషము, బంధువులకు వీరిపై అసూయ వుండగలవు. వీరిలో కొందరు మత సంస్థలను స్థాపింపగలరు. శత్రువులధికము. అంతఃశత్రువుల మూలంగా వీరు చాలా కష్టనష్టా నెదుర్కోవలసి వుంటుంది. ఋణబాధలున్నా అంతగా బాధింపవు. తరచూ స్వల్ప అనారోగ్యాలు సంభవింపగలవు.

ఈ రెండవ సంఖ్యా జాతకులకు తగిన యోగ్యమైన భార్య లభించటం చాలా కష్టం. ఈ జాతకులలో ఎక్కువ భాగం కుజదోషం కలిగి వుంటారు. దాని కారణంగా అనుకూలవతియైన భార్య దొరకదు. దాంపత్యంలో తరచు అపార్థాలు, కలహాలు సంభవించి దపంతులు విపోయే ప్రమాదం వున్నది. పునర్వివామ యోగం కూడా కలదు. కొందరు జాతకులకు మాత్రం దాంపత్య సౌఖ్యం బాగా వుంటుంది. వీరు స్త్రీల విషయంలో చాలా జాగ్రత్తగా వుంటారు. వీరికి మానసిక వ్యభిచారం ఎక్కువగా వుంటుంది. స్వల్ప సంతానం; ఈ జాతకులకు సుమారగా 70 సం॥పైబడిన ఆయుర్దాయం కలిగి వుంటారు. వాతతత్త్వ శరీరం కావటం వలన ఆరోగ్యం సరిగా వుండదు. మనస్సు, కడుపు, కోశములు, జఠరములకు సంబంధించిన వ్యాధులు బాధింపగలవు. భాగ్యము సామాన్యము, కీర్తి పేరు ప్రతిష్ఠలు పొందగలరు. ధర్మాకార్యములు సలుపుట, చందాలిచ్చుట వుండును. పిత్రార్జితము లభించిననూ నిలువదు. మాత్రు సంబంధమైన భాగ్యము లభించగలదు. సుమారు 20–30 సం॥ మధ్యకాలంలో తండ్రికి అరిష్టం. తల్లికి దీర్ఘాయువు. తీర్థయాత్రలు చేసి అనేక విషయాములు తెలుసుకోగలరు. వీరికి ప్రధానమైన వృత్తి యిది అని నిర్ణయించటం చాలా కష్టం. అయితే గ్రామ మునసబు, కరణం, ఉపాధ్యాయుడు, పురోహితుడు, సమితి ఆఫీసర్ (బి.డి.ఓ) లాంటి గ్రామములకు సంబంధించిన వృత్తులు వుండగలవు. చంద్రబలం విశేషంగా గలవారిలో జడ్జీలు, ప్లీడర్లు, మంత్రులు, భూగోళ శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు, డాక్టర్లు, నర్సులు, కంపౌండర్లు, నటులు, డైరెక్టర్లు, ఎడిటర్లు, రచయితలు, సంస్థలు నడుపువారు కూడా నుండగలరు.

2వ సంఖ్యగల వ్యక్తులు మంచి ఆశయములు కలిగి వుందురు. వీరికి కోరికలధికము. శ్రమకు తట్టుకోలేరు. దుర్వ్యసనము లుండగలవు. అన్నగార్లతో పేచీలు అన్ని పనులలోనూ లాభనష్టములు, వృద్ధి క్షయములు కల్గి వుంటవి. వీరి స్వార్జితంలో చివరకు మిగిలేది తక్కువ. ఇతరుల సలహాలు వినని

స్వభావము; వ్యక్తిత్వము మంచిది; కొందరు గలిగి వుంటారు. కష్ట నష్టాలు తరచూ కలుగు తుంటవి. రహస్య శత్రువుల వలన బాధలు, దుబారా ఖర్చు అధికము. తమకు తోచిన విధంగా ఖర్చు చేస్తుంటారు. శరీరావయవములందు ఎడమ ప్రక్క బాధలు కలుగుతవి. గండములు తప్పి పోగలవు. వీటి విషయంలో జాగ్రత్త అవుసరం. క్షుద్రశక్తుల వలన బాధలు, వేదాంత ధోరణి కలిగి వుంటారు.

చంద్ర సంఖ్యా జాతకులకు సగటున పై ఫలితములు కలుగుచున్ననూ 10, 20 29 తేదీల యందు పుట్టినవారికి కొన్ని ప్రత్యేక ఫలితములు కూడా కలుగగలవు. 11వ తేదీన జన్మించిన జాతకులు కొందరు భయంకరమైన స్వభావము కలిగి రాక్షస ప్రవృతిచే జీవించు వారగుదురు. కొందరికి మాత్రు సంబంధమైన కష్టము, ఊపిరితిత్తులకు సంబంధించిన దీర్ఘావ్యాధులు కలవారగుదురు. మరికొందరు ఇతరులను వంచించుట, ఇతరులచే వంచింప బడుట కలవారగుదురు. ఈ సంఖ్యా జాతకులకు సముద్ర ప్రయాణములు, నీటి గండములు గలుగుతుంటవి. వ్యవహారజ్ఞాన మెక్కువ. కుటుంబ కష్టములు, భార్య ద్వారా కష్టములు, రాజకీయ బాధలు కలుగును. కొందరికి అనుకోని విధములుగా ఆస్థి కలసివచ్చి ధనవంతులు కాగలరు. రాజకీయ ఉద్యోగము, గూఢచారి శాఖలు, స్మగ్లింగ్ వ్యాపారము మొదలగునవి కలిగి వుందురు.

20వ తేదీన పుట్టిన జాతకులకు ఊహాసౌధములు నిర్మించుకొని ఊహాజగత్తులో తేలియాడగలరు. వీరు నూతనమైన ఉద్దేశ్యములు, అభిలాషలు కల్గిన నవీన మార్గములను వెదకుచుండెదరు. కానీ వీరికి ఆయా పనులందు జయము తక్కువ. విద్యార్థి దశ బాగా వుండగలదు. ఇతరుల సహాయ సహకారముల వలన చదువుకొని గొప్పవారు కాగలరు. బాల్యదశ యందే మాతాపితురులలో ఒకరు గతించెదరు. భార్యాయం దనురాగము, సోదర ప్రేమ వీరికుండును. వీరి హృదయము చాలా గంభీరము, మానసిక విచారములు, పట్టుదలలు నుండగలవు. కొందరికి మాతృవర్గము నుండి ఆస్థి సంక్రమించి భాగ్యశాలురు కాగలరు. కొందరు ప్రకృతి వైద్యము, హోమియో వైద్యములాంటివి చేయు వారగుదురు. ప్లీడర్లు, వ్యవసాయ శాఖ, భాషావిషయిక సంస్థలు, సేవా పరిశ్రమలు, పుస్తకముల షాపులు, పబ్లిషర్లు మొ॥ వాటియందు జీవన వృత్తులు కలవారగుదురు.

29వ తేదీ పుట్టిన జాతకులు విద్యార్జనకొరకు కనేక కష్టములు పడి యితరుల సహాయము పొంది చదివి పండితులు కాగలరు. గ్రంథ రచనలలో

బహు కీర్తి గడించగలరు. తన కుటుంబమునందు చాలా ప్రేమేకలవారగుదురు. మాట సరిగా నుండదు. వీరు విమర్శనలు చేయుటయందు నేర్పరులు. వీరికి పూర్ణాయు వుండును. జూదము ఆడుట కలవాటుపడుదురు. కొందరు జాతకులు ధనసంపాదన కోసం వక్రమార్గముల నవలంభింపగలరు. అసత్యమును నీళ్ళ ప్రాయముగా పలుకుదురు. కొందరిలో ఋజువర్తన, కష్టించి సంపాదించుచూ వుందురు. స్నేహితులకు, పండితులకు ఉపకారము చేయు స్వభావములు వుండును. వీరికి వ్యాపార, వ్యవసాయములు, వస్తుమారకములు లాభించును. ఇతరులకు సలహాలు చెప్పుట, ప్లీడర్లు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, ప్రెస్ యజమానులు, ఎడిటర్లు, విమర్శకులు, పరీక్షాధికార్లు, విశ్వవిద్యాలయ నిర్వహణాధికారులు, రచయితలు, కవులు, మొదలగువారీ తేదీన జన్మించినవారై యుందురు.

చంద్ర సంఖ్యా జాతకులు బహు మొండి వారని చెప్పవలెను. వీరిలో అతి సున్నితమైన మనస్తత్వము గోచరించగలదు. కొన్ని పరిమితులను విధించుకొని జీవించువారై యుందురు. వీరికి కష్టముగాని పనులే వీరు చేయవలసిన అవుసరము లేర్పడుచుండును. అన్ని విషయములందు చొరవ తక్కువ. జాతకంలో రవిబలం గల వ్యక్తులు మాత్రం అన్ని రంగాలలో విజయం సాధించి వన్నె కెక్కి, సుఖ భోగాలనుభవించగలరు. మిగిలినవారు కుటుంబచింతన, ధనచింతనలతో సతమతమయిన జీవితం గడుపవలసి వుంటుంది. ఏ రకం వ్యక్తులకైనా శత్రు బాధలు, ఆర్థిక చిక్కులు తప్పవు. చంద్రుడు శుభప్రదుడైన యెడల ఈ సంఖ్యా ఫలితాలు పూర్తిగా కలుగగలవు. చంద్రుడు బలహీనుడైతే చాలా దుష్ఫలితా లుంటవి. అందుకే ఈ చంద్ర జాతకులకు కష్టాల నెదుర్కొనే మనఃస్థితి వుంటుంది. ఆహార విహారాదులయందు జాగ్రత్త వహించితే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చును. మానసిక ఏకాగ్రతను సాధన చేస్తే శ్రీరామకృష్ణపరమహంసలాంటి ఉత్తమ యోగస్థితిని కూడా పొందవచ్చును. సూర్యచంద్రులు అన్ని సంఖ్యా జాతకులమీద కూడా తమ ప్రభావాన్ని చూపటానికి సమర్థులు. అందుకే ఋషులు తమ గ్రంథాలలో రవిచంద్రులు శుభులుగా వుంటే ఆ జాతకం మంచిదని వ్రాయటం జరిగింది. సూర్యుడు దేహము, చంద్రుడు ఆత్మ, ఈ దేహాత్మలు సక్రమమైన వరుసలో కేంద్రీకృతమైతేనే (అనగా శుభప్రదులుగా వుంటే) పరమాత్మ దత్తమైన కర్మఫలితాలు మానవులకు సంప్రాప్తించి వాటి యొక్క శుభాశుభ ఫలితాన్ని సంపూర్తిగా పొందటానికి వీలు కలగుతుంది.

**విద్యారంగం** : వీరికి 12, 14, 24 సం॥లలో విద్యావిఘ్నాలుంటవి. 11, 19, 20, 22, 23, 25, 27 సం॥లలో విద్యా విజయము, 27 సం॥లోగా విద్య పూర్తి కాగలదు.

**ఆరోగ్యము** : 2, 11, 16, 20, 25, 29, 38, 43, 47, 52, 65 సం॥లో శరీర పీడ అనారోగ్యము. 20 నుండి 37 సం॥ వలోపు కళత్రారిష్టము, నరములు, స్థనములు, మనస్సు, పక్షవాతము, అజీర్ణము, బ్రాంకైటిస్ మొదలగు వ్యాధుల వలన బాధించే ప్రమాదమున్నది.

**ఉద్యోగము** : 18, 22, 27, 36, 40, 45, 54 సం॥ యోగప్రదమైనవి. 23 సం॥ నుండి సంపాదన ప్రారంభము. 26 సం॥ బాగా యోగము.

**ధనము** : 8, 18, 26, 35, 44, 53, 62 సం॥ నష్టములు, అధిక వ్యయము. 1, 5, 10, 14, 19, 23, 28, 32, 37, 46, 55, 63 సం॥ యోగప్రదములు బాగా ధనసమృద్ధి కలిగి లాభించును.

## స్త్రీ జాతక లక్షణము

2, 11, 20, 29 తేదీలలో జన్మించిన స్త్రీలు ఏ పనిని చేయలేని వారై వుంటారు. వీరికి గుండ్రని చిన్న ముఖము, వెడల్పయిన కన్నులు కంటి క్రింది భాగము, బుగ్గలు, యెత్తుగా నుండి; చేతులు, పాదములు, పిక్కలు పెద్దవిగా నుంటవి. చెవులు చిన్నవిగా వుండి చూచువారలకు చిత్రంగా కనుపిస్తారు. వీరికి గుప్తమైన నూతన ఆలోచనలు తరచూ కల్గుతుంటవి. చాలా ఆలోచించిగానీ యితరులతో స్నేహము చేయరు. వీరికి వైవాహిక జీవితము సంతృప్తి వుండదు. కొందరు భర్తలకు వదిలివేసి వక్రమార్గము పట్టగలరు. కొందరు సంసారాన్ని సర్దుపోయే స్వభావము కలిగి వుంటారు. మరికొందరు తమకన్నా బాగా వయసుకు మించిన వారిని వివాహమాడి పెత్తనం చెలాయించగలరు. వీరిలో చాలా మందికి మనో నిగ్రహం తక్కువ, ఊహాప్రపంచాలలో విహరిస్తుంటారు. భర్తవైపు వారితో తగవులుండగలవు. విద్య సామాన్యం, తెలివితేటలు అధికము.

# 3 వ సంఖ్య

## గురుడు



ఆధ్యాత్మిక జీవనదాత, ధన కుటుంబాది శుభభావ కారకుడునైన బృహస్పతి (గురు) గ్రహము 3వ నెంబరు గలవారికి అదృష్టగ్రహము, ఈ నెంబరు గలవారి జాతకములందు గురుడు ఉచ్ఛ, మిత్ర స్వక్షేత్రము లందుగానీ, కేంద్ర త్రికోణము లందుగానీ, కేంద్ర త్రికోణములందుగానీ బలయుక్తుడై వుంటాడు. వీరి హస్తరేఖలందు గురుస్థానము, అందలి చిహ్నాములు శుభప్రద మైనవిగా వుంటవి. ముఖ్యముగా దినమధ్యమందు అనగా పగలు రెండు జాములు దాటిన తర్వాత జన్మించిన వారికి ఈ గురువు బలప్రదుడై వుంటాడు. 3, 12, 21, 30 తేదీలలో జన్మించిన గురువ్యక్తులు అపార మేధాసంపన్నులై పరమార్థచింతన గలవారగుదురు. గాలిలో మేడలు కట్టు స్వభావం స్వతంత్రముగానూ, స్వేచ్ఛాయుతంగానూ జీవించెదరు. వీరికి ఆశ ఎక్కువ వీరి ప్రవర్తన, అధికారం చెలాయించే విధంగా వుంటుంది. ఆత్మగౌరవం కాపాడుకొంటూ, ఉన్నత స్థితిలోనున్నవారితోడి స్నేహ లాభములు పొందగలరు.

వీరు చాలా గంభీర హృదయములు, వేదాంత విషయపరిజ్ఞానము తాత్త్విక చింతన అలవడగలవు. పలుకుబడి, మర్యాద, గౌరవము కలిగి యుందురు. కోప స్వభావము వీరిలో కొంచె మధికముగా వుంటుంది. అన్ని విషయములందు కడు నేర్పరులు. విషయ విధేయతలున్నవి. అసమర్థ లక్షణములుగా భావిస్తుంటారు. అన్యాయమును, అక్రమమును వీరు సహింప లేరు. వీరు తమ కుటుంబమునకు గౌరవము కలిగించువారై యుందురు. వీరు నీతి నిజాయితీ కలిగి ఉన్నత భావాలతో సంచరిస్తుంటారు. వీరు

క్రమశిక్షణగా ప్రవర్తిస్తూ న్యాయము, ధర్మము కొరకు, ఎంతటి త్యాగమునకైనా వెనుదీయక పోరాడుతారు. బాల్యంలో శ్రమాధికమైనా, వయసు దాటిన పిదప చాలా సుఖం కలుగుతుంది. శ్రమతో కూడిన పనులు ప్రయాణాలు వీరుచేయలేరు. చిన్న వయసులోనే కుటుంబ బాధ్యతలు పైబడతవి.

సహజంగా వీరు సత్త్వగుణ ప్రధానం కలిగినవారు. వాత ప్రకృతి, కండ పట్టినశరీరం, సమాన్యమైన ఎత్తు కల్గి లావుగా వుంటారు. అమాయకత్తము వీరి ముఖమందు ప్రతిబింబిస్తుంటుంది. కనుబొమ్మలు విల్లువలె వంపు తిరిగి వుండగలవు. పెదవులలో పై పెదవి కొంచెము పెద్దదిగా వుంటుంది. కండపట్టిన శరీరం ఉన్నతంగా అగుపిస్తారు. ఆత్మవిశ్వాసంపై నమ్మకమంచి బరువు బాధ్యతలు పైనవేసికొని శ్రమలు పడుతూ ఓపికగా జీవితాన్ని నడుపుతుంటారు. వీరికి ధనభావంలో రాణింపు తక్కువ ధన సంపాదన దైవాయత్తంగా వుంటుంది. కుటుంబ అశాంతి, కుటుంబమును గురించి శ్రమలు, చికాకులు కలుగుతవి. సోదర వృద్ధి కలదు. కానీ అన్న దమ్ములు వీరికి ఇతరులవలె జూతురు. వదినగారికి వీరన్న అభిమానము. శాంత స్వభావులు అయిననూ పరిస్థితులు ప్రతికూలంగా వున్న సమయము లందు అకస్మాత్‌గా తీవ్రమైన ఆవేశమును పొందగలరు. అటువంటి పరిస్థితులలో తమను తాము మరచిపోయి ఏమి చేస్తున్నారో తెలియని విధంగా ప్రవర్తిస్తుంటారు.

మాతృసౌఖ్యం లభిస్తుంది. మాతృసేవ చేయగలరు. గృహనిర్మాణ ప్రయత్నములుంటవి. దానరూపంలో కొంత భూమి లభింపగలదు. విద్యా విషయములందు కుశాగ్రబుద్ధి కలవారగుదురు. వీరికి బహుభాషా పాండిత్య ముండును. ముఖ్యంగా వేదము, జ్యోతిషము, చిత్రకళ, కవిత్వ, సాహిత్యములు, భరతశాస్త్రము, ధనుర్విద్య, సాంప్రదాయయుతమైన ఇతర విద్యయు వీరికి లభించగలవు. గణితము, న్యాయశాస్త్రములందు ప్రావీణ్యత కూడా వుండగలదు. వీరికి స్వల్పసంతానము మధ్య వయసులో సంతాన నష్టము కలుగ గలదు. ఈషణత్రయములను దాటలేరు. కానీ ఎక్కువకాలం భగవత్సేవలలో గడపగలరు. వేదాంత మార్గంలో జీవైక్యస్థితిని సమాధిని పొందే అకాశాలు గూడా వుంటవి. శతృసముదాయం అధికం. అందునా వీరికి గుప్తశత్రబాధలు కలుగతవి. ఋణములు కూడా చేయవలసి వంటుంది. అజీర్తి సంబంధంగా తరచూ శరీర అనారోగ్యం సంభవిస్తుంటుంది.

వీరికి పూర్వాచారపరాయణియైన భార్యగానీ లేక నాగరికతగల అనాకారియైన కళత్రముగానీ సంప్రాప్తించగలదు. భార్యవల్ల సుఖశాంతులు తక్కువనే చెప్పాలి. కొందరికి గయ్యాలి భార్యకూడా ప్రాప్తించవచ్చు. ఉన్నత స్థానంలో వున్న ఇతర స్త్రీల సహాయం వీరికుంటుంది. వ్యసనములు పాపకృత్యములకు దూరంగా వుంటారు. సుమారు వీరికి 70 సం॥మించిన ఆయుర్ధాయం వుంటుంది. కొందరు శతాధిక జీవనులవుతారు. తండ్రి యొక్క అనురాగం, ఆదరణ, ప్రేమ వీరు పొందగలుగుతారు. తండ్రి గుణాలు వంశానుగతమైన ఆచారాలు వీరిలో కనుపించును. కీర్తిని పొందగలరు. అనేక దానధర్మాలు లొనర్చుట, మతపరమైన కార్యక్రమములు నిర్వహించుటవలన అందరి మన్ననలు పొందగలరు. తీర్ధయాత్రలు, దైవక్షేత్రదర్శనములు వీరికి వుండగలవు. కొందరు యజ్ఞయాగాది సత్కర్మానుష్ఠాన పరులయ్యెదరు. ఆలోచనాపటిమ, కార్యదక్షత కలిగివుంటారు. వీరికి దేవస్థానములకు, ధార్మిక సంస్థలకు సంబంధించిన వృత్తి ఏర్పడగలదు. ఇంకా మేస్టర్లు, లెక్చరర్లు, ఎండోమెంట్సు, సెక్రటరీలు, బ్యాంకు మేనేజర్లు, పురపాలక సంఘములు, అసెంబ్లీ లేక పార్లమెంటు మొదలగు ప్రభుత్వ ప్రైవేటు శాఖలయందు అధిపత్యము వహింపగల వృత్తులు గలవారై యుండగలరు. కొందరు మతప్రచారకులుగానూ, పీఠాధిపతులుగానూ వుంచవచ్చును. లాభనష్టములు, పుణ్యాపాపములు, సుఖ దుఃఖములు వీరికి సమముగా వుంటవి. జ్యేష్ఠభ్రాత వలన కష్టములు, వ్యవహారములు, సామాన్యంగా ఖర్చు చేయుట కిష్టపడరు. ధనమును కూడబెట్టి దాచవలెనని ప్రయత్నిస్తుంటారు. అయినా కొన్ని సమయములందు అధిక వ్యయము తటస్థించి దాచినదాంతా ఖర్చు కాగలదు. తృప్తిగల భోజన పదార్ధాలు తీపి పదార్థాలు భుజిస్తుంటారు. అందువలన అజీర్తి బాధలు, గ్యాస్టిక్ ట్రబుల్స్ సంభవిస్తవి. బాల్యంలో బాలారిష్టాలు కలుగతవి. కొన్ని గండములున్నా తొలగిపోతవి. నరములు, రక్తము (బి.పి.) నేత్రములు, మర్మావయవములకు సంబంధించిన రోగములు తటస్థించే ప్రమాదము లున్నవి. ఆపరేషన్లు ఔషధ సేవలు తప్పవు.

సాధారణముగ 3వ సంఖ్య గల వ్యక్తులకు పై ఫలితములు కలుగుచున్ననూ, విశేషంగా 12, 21, 30 తేదీలలో పుట్టినవారు కొన్ని ప్రత్యేక ఫలితములు చెప్పవలసి యున్నది. 12వ తేదీన పుట్టినవారు మానసిక కష్టముల నెదుర్కోవలసి వుంటుంది. ఇతరుల కొరకు తమ సర్వస్వమును ధారపోసి

కష్టముల పాలయ్యేదరు. ఇతరుల కొరకు తమ సర్వస్వమును ధారపోసి కష్టముల పాలయ్యేదరు. ఇతరుల యోగ్యతలు గ్రహించకుండా గౌరవించి అట్టివారి వలన అనేక బాధలను పొందెదరు. వీరి హృదయము చాల గంభీరమైనది బాగా విద్యావంతులయ్యేదరు. వీరికి జీవిత మధ్యకాలంలో పుత్ర వియోగ దుఃఖము తటస్థించును. సుమారు 70 సం॥ ఆయుర్ధాయ ముండగలదు. 3వ సం॥ రుగ్మత, 21వ సం॥ గండము, 62వ సం॥ అపయోగము. ఈ జాతకులలో గుమస్తా ఉద్యోగము చేయుచూ బాగా అభివృద్ధిలోనికి వెళ్ళువారుందురు. కొందరు సముద్ర ప్రయాణములు, విదేశ యాత్రలు చేయగలరు. కొందరు ప్రభుత్వ యంత్రాంగము నందుండి పేరు సంపాదించగలరు. కొందరికి ఆస్థి సంక్రమించి భాగ్యశాలురు కాగలరు. రసాయన శాస్త్రమందు, పదార్థ విజ్ఞాన శాస్త్రమునందు, ఉపాధ్యాయ వృత్తులందు కొందరు రాణించగలరు.

21వ తేదీన జన్మించినవారు ప్రతి విషయమునందు ప్రత్యేకత కల్గి మంచి వ్యక్తిత్వము, పలుకుబడి, అధికారము కలవారగుదురు. వాద–ప్రతివాదములు చేసి ఇతరులను లొంగదీసుకొందరు. పిడివాదము చేయుట యందు సామర్థ్య ముండును. ధనవంతుల ఇండ్లయందు జన్మించుట, స్త్రీలకు లొంగియుండుట, అధిక ధనవ్యయ మొనర్చుట కలుగును. ఆంగ్ల భాష, సంస్కృత, వ్యాకరణములందు నిపుణత్వముండును కరుణా హృదయము, ఇతరుల కష్టములు చూచి సహింపలేరు. 37 సం॥ దాటిన తర్వాత లాటరీల వలన ధనలాభ ముండగలదు. 43 సం॥ దీర్ఘావ్యాధులకు గురికావచ్చును. వీరిలో కొందరు ముద్రాధికారము కల్గిన అధికారు లయ్యేదరు. కొందరు గాయకులు, కావులు కావచ్చును. కొందరు పోలీస్‌శాఖ మొ॥ ముఖ్యమైన ప్రభుత్వ శాఖలలో ప్రధానోద్యోగము చేయగలరు. క్రీడాకారులుగా కొంత మంది పేరు ప్రఖ్యాతులు గడించగలరు. ఇతర దేవశముల కేగి విద్య నార్జించు వారు కూడా కొందరుందురు. ఆస్థి విషయములందు, ఆరోగ్య విషయము నందు వీరు జాగ్రత్తగా వుండుటం చాలా మంచిది.

30వ తేదీన జన్మించినవారు విద్యా వినయ, ధనములు కలవారగుదురు. ధనికులు ఇండ్లలో జన్మించి భోగములను భవింపగలరు. చిన్న తనము నుంచి ఆరోగ్యము సరిగా వుండదు. వీరి మాటలకెంతటివారైననూ లొంగిపోగలరు. పాశ్చాత్య సంప్రదాయములు కలిగిన వారగుదురు. శారీరక మానసిక నైతిక

బలములు వీరికుండగలవు. యోగ్యమైన భార్య సంతానము కలవారైననూ 39వ సం॥ సంతాన విచారము లుండును. చిన్నతనమునందే వివాహము కాగలదు. 24 సం॥ కుటుంబ చిక్కులు తటస్థింపగలవు. వీరిలో చాలామంది శాస్త్రవేత్తలయ్యేదరు. (ప్రొఫెసర్స్), యంత్రములు నిర్మించుట, పుస్తకములు వ్రాయుట, ఉపన్యాసము లిచ్చుట ద్వారా కొందరు కీర్తి గడించెదరు. వీరిలో ఇంకా ప్లీడర్లు, జడ్జీలు, రెవిన్యూ అధికారులు, వైద్య శాస్త్రాధికారులు నుండగలరు. కొందరికి దత్తత, ఇల్లరికం ప్రాప్తించి అదృష్టవంతులయ్యేదరు. కొద్ది మంది మాత్రం వేదాంతులుగా మారిపోగలరు. ఇట్టివారు 17వ సం॥ నందు మార్పు కలిగి సంపారమును విడనాడి పోగలరు. 27వ సం॥ము వరకు వీరి జాడ తెలియజాలదు. అటు తర్వాత మహర్షులుగా గానీ, పీఠాధిపతులు, గొప్ప సన్యాసులుగా గానీ, వారి తాత్విక బ్రహ్మజ్ఞాన విషయములను ప్రపంచమునందు బోధించి గొప్ప పేరు ప్రఖ్యాతులు సంపాదించగలరు. వీరి కీర్తి దిగంతవ్యాప్తము కాగలదు.

3, 12, 21, 30 తేదీలలో జన్మించిన గురువ్యక్తులు సత్వగుణ ప్రధానులైనప్పటికీ కోపిష్టులయ్యేదరు. వీరి అంతర్యము గ్రహింపవీలుండదు. కలహసమయాలలో వడలుమరచి యెంతటి ఘోరకృత్యాలనైనా చేయగలరు. వీరెప్పుడు చూచినా ఏదో ఒక తొందర పనిలో నున్నట్లగుపింతురు. ఆస్తి నష్టములు సంప్రాప్తించినవారు, తమ సంతానము ద్వారా తరిగిపోయిన ఆస్తి సంపాదించ గలుగుతారు. గొప్పవారి పరిచయము, స్నేహములు నుండగలవు. అట్టివారి వలన లాభకరమైన ఉపయోగములను పొందెదరు. జీవితంలో ఉత్తరార్థము బాగుంటుంది. గురువు జాతకంలో మంచిస్థితిలో నుండి, రవి చంద్రులుకూడా శుభస్థానాలలో వుంటే అట్టి వారికి దుష్ఫలితాలు నామమాత్రంగా మిగిలి అత్యధిక శుభఫలితాలు పొందగలరు.

## స్త్రీ జాతక లక్షణము :

3, 12, 21, 30 తేదీలలో జన్మించిన స్త్రీలు పెద్దముఖము, విశాలములైన నేత్రాలు కలిగి విల్లువలె పంపు తిరిగి కనుబొమ్మలతో చూడ ముచ్చటగా వుంటారు. చిన్న, నాళిక, లేత గులాబి రంగుగల పెదవులు, గుండ్రని బుగ్గలు, విశాల భుజములు, పలువరుసలో మునిపండ్లు రెండూ మిగిలిన వాటికంటే పెద్దవిగా వుండి చూచేవారలకు అందంగా కనిపిస్తారు.

వీరు గంభీరంగా వుంటారు. చుట్టూ వున్న వారినందరినీ ఆకర్షించాలనే కోరిక. అందరి దృష్టిలోని ఘనంగా రావాలనే ప్రయత్నాలు వుంటవి. మతాచారులకు సంబంధిచిన పుస్తకాలు చదువుట, అట్టి ఉపన్యాసములు వినుట చేస్తుంటారు. ఏదైన ఉద్యమాలలో పాల్గొనాలని స్వచ్ఛంద సంస్థలకు అధిపతులు కావాలని అనుకుంటుంటారు. వీరి భావములకు ఆశయము లకు అనుకూలమైన భర్త లభించటం కష్టం. వీరిలో చాలామంది బద్ధకస్తులు, పుస్తక పఠనము, వినోద కార్యక్రమములు మొదలగు వాటితో ఎక్కువ కాలక్షేపం చేస్తుంటారు. వీరికి గర్వము, స్వతంత్రము, ప్రేమ, దయ స్వభావసిద్ధములు, రక్తము, నరముల మూలముగా బాధలుంటవి.

**విద్యారంగం :** వీరికి 6, 8, 14, 20, 23, 24 సం॥లలో విద్యా విఘ్నములు. 26వ సం॥ సామాన్యం. 10, 13, 22, 25, 35, 37 సం॥లలో విద్యాజయం.

**ఆరోగ్యము :** 43, 51 దీర్ఘవ్యాధి భయం, 12, 21, 29, 31, 34, 37, 40 సం॥ అనుకూలమైనవి. 26, 35 సం॥ సామాన్యం కొందరికీ 21 సం॥ నుంచి కొందరికి 37 సం॥ నుండి సంపాదన ప్రారంభం అవుతుంది. 51వ సం॥లో సంతానరీత్యా లాభించగలదు.

**ఉద్యోగము :** 21, 30, 39, 48, 57 సం॥ విశేషంగా యోగించగలదు. 22, 28, 29, 31, 34, 37, 39, 40 సం॥ అనుకూలమైనవి. 26, 35 సం॥ సామాన్యం కొందరికీ 21 సం॥ నుంచి కొందరికి 37 సం॥ నుండి సంపాదన ప్రారంభము అవుతుంది. 51వ సం॥లో సంతానరీత్యా లాభించగలదు.

**ధనము :** 20, 22, 27, 29, 31, 36, 40, 45, 54 సం॥లలో ధనలాభములు 37, 40, 43 సం॥లలో ఆకస్మిక ధనలాభము లుండగలవు. 36, 45 సం॥లలో భూగృహాది స్థిరాస్థి లాభములు కల్గును. వీరికి 23, 38, 41, 42, 51 సం॥లలో అధిక వ్యయం, ధననష్టం కలుగుతవి.

# 4 వ సంఖ్య

# రాహువు



ఛాయగ్రహమైననూ అనేక విషయాలలో చాలా ప్రాధాన్యత గల ఈ రాహు గ్రహము నాల్గవ నెంబరు గల జాతకములందు ఉచ్ఛ, స్వక్షేత్రములందు, త్రిషడాయ స్థానములందునున్న రాహువు బలవంతుడు. ఇట్టి వారికి వాస్తములందు అంకుశ, పాశ రేఖలు, గొలుసుకట్లు, కత్తెరలు యెక్కువగా కలిపించగలవు. నాల్గవ సంఖ్యగల రాహు వ్యక్తులు స్వభావ సిద్ధంగా తమోగుణ ప్రధానులు. ఇతరులను విమర్శించుటలో వీరికి వీరే సాటి. వీరు తమ శక్తికి మించిన పనులకు సాధించుట కొరకు ప్రయత్నిస్తుంటారు. మొండిపట్టుదల గల్గి యెంత తోచిన అంతే అని వ్యవహరించే స్వభావమే కానీ, పరిస్థితులను పర్యాలోచించలేరు. ప్రతి విషయమునకు గూడా బాగా ఉద్రేకమును జెందగలరు. ప్రతి విషయములో గూడా అను మానములు కల్గుచుండును. బాల్యదశ అంతా అల్లరిచిల్లరగా తిరగటం తోనే సరిపోతుంది. స్త్రీ వ్యామోహ మధికంగా వుంటుంది.

ఈ సంఖ్యా వ్యక్తులకు అహంకారము, క్రోధమూ అధికము. కానీ పైకి యంత్రం చాలా సజ్జనులు లాగా కపిస్తుంటారు. వీరు సామాన్యమైన లావు,ఎత్తు కల్గి ధృఢంగా వుంటారు. విశాలమైన నుదురు, వుంపు తిరిగిన కనుబొమ్మలు, పలచని చెక్కిళ్ళు, చిన్న ముక్కు, గుండ్రని వంగి వున్న పెదవులు కలిగి చూచు వారకులకు ఆకర్షణీయంగా కనిపిస్తుంటారు. ఈ రకం వ్యక్తులు వందలమందిలో వున్ననూ ప్రత్యేకంగా కనిపించగలరు. వీరికి ధారాళంగా మాట్లాడే శక్తి

వుంటుంది. వీరి మనోగత భావాలుకన్నా చేతల రూపంలోనే కనుపిస్తుంటవి. అన్ని విషయాలలో ఎక్కువ తొందరపాటు తనం ప్రదర్శి స్తుంటారు. ప్రారంభంలో వున్న స్థితి అన్ని విషయాలనూ మధ్యలో మార్చుకో గలరు. ప్రతి విషయంలోనూ తప్పుడు వాదనలు గావించటం, ఇతరులు అవునన్న దానిని వీరు కాదనటం, నలుగురితోపాటు గాక వ్యతిరేకంగా నడుస్తుండటం వీరు చేస్తుంటారు. దానివలన వీరికి బలమైన శత్రువర్గం ఏర్పడగలదు. వీరిని ప్రేమించేవారు మెచ్చుకొనేవారు తక్కువగా వుంటారు.

వీరికి కుటుంబ భావం అవకతవకలు కలిగి వుంటుంది. ధన లాభములు, స్త్రీ మూలక ధనప్రాప్తి; ఆకస్మిక ధనలాభాలు వుంటవి. ధనసంబంధమైన ఇబ్బందులు గూడ వుండగలవు. సోదర వర్గముండును. కానీ అంటీ అంటినట్లుండ గలరు. కొందరికి సోదరుల వలన అవమానము, ఆస్థి నష్టము సంభవింపగలదు. వీరిది మొండి ధైర్యము. చేసే పనికి పర్యవసానం ఏమిటో ఆలోచించకుండానే అన్ని పనులు చేస్తుంటారు. దీనివలన ఒక్కొక్కప్పుడు మేలు కలిగిననూ కొన్ని సమయాలలో తీరని దుఃఖము, నష్టము, కష్టము సంప్రాప్తించగలవు. మాతృభావం దోషం కలిగి వుంటుంది. తల్లి యొక్క ఆదరాభిమానములు అంతగా వుండవు. అన్ని సందర్భాలలో కొందరికి మాతృ విరోదం సంభవింపగలదు. వీరికి హూణవిద్య బాగా అలవడుతుంది. కొందురు విదేశాలలో విద్యార్జన గావించగలరు. వీరు రసాయన, వైద్య విద్యలుగానీ లేక జనరల్ ఎడ్యుకేషన్ గానీ వుండగలదు. భూ, గృహ, వాహన యోగాలు ప్రాప్తించుతవి. సుఖం తక్కువ ఆలోచన మెండు, ఏ పనికైనా ఆలోచించి తమకు తామే ప్లానులు వేసుకోగలరు. ఇతరుల విషయంలో యదార్థదృష్టి వీరికుండదు. అందరినీ తేలికగా అంచనా వేస్తుంటారు. శతృనాశనం కొరకు స్వార్థ ప్రయోజనాలు కొరకు వీరు దైవారాధనలు, మంత్రతంత్రాలు చేస్తుంటారు. వీరికి సంతాన దోషములున్నవి. వీరి సంతానం ప్రయోజకులైనప్పటికీ కొందరిక విషయంలో కుమారులు, కుమార్తెలు, వీరు చెప్పినట్లు నడవక వీరి నెదరించ గలరు. బంధువర్గం చాలా అధికం. తన వర్గీయులైన బంధువులకన్నా భార్యకు సంబంధించిన బంధువర్గాని కెక్కువ ప్రాధాన్యత నిస్తారు. శత్రురోగ ఋణబాధ లుంటవి. ఈసంఖ్యా జాతకులకు కుజగ్రహం చెడుగా వుంటే చాలా అపకారాలు జరుగుతవి. రహస్య శత్రవులు వీరిని జీవితాంతం పీడిస్తుంటారు.

ఈ సంఖ్యా జాతకులలో ఎక్కువమందికి వివాహం పెద్దలు చేయటం జరుగదు. ప్రేమ పెళ్ళిళ్ళు, రిజిష్టరు వివాహాలు జరుగుతుంటవి. ఇట్టివారి

వివాహజీవితం సుఖాంతంగా వుండక విరోధాలతో యెడబాట్లు సంభవించటం గానీ లేక విడాకులు పుచ్చుకోవడం గానీ జరుగుతుంది. కొందరికి అనుకూలవతి అయిన భార్య లభించినా ఆరోగ్యవంతులు గాకపోవటం వలన నిత్యచింతన తప్పదు. పునర్వివాహ జాతకులు కూడా ఈ సంఖ్యలో జన్మిస్తూంటారు. గుప్తమార్గంలో వ్యభిచారం చేస్తుంటారు. విధవ స్త్రీ సంపర్కం కలగవచ్చు. నీచజాతి స్త్రీలతోటి తాత్కాలిక సంబంధాలు కలిగివుంటారు. వీరికి సుమారు 50 సం॥ నుంచి 60 సం॥ వరకు ఆయుర్ధాయం వుంటుంది. బాలారిష్టాలు సంభవించి కొందరు 12 సం॥లకు గాఢ దోషముల వలన కొందరు మధ్య వయసులోనే గతించటం జరుగుతుంది. ఆరోగ్యము కూడా జాగ్రత్తగా చూచుకోవాలి. భోగభాగ్యముల విషయంలో సమానంగా వుంటవి. వీరి ముఖస్తుతికోసం కీర్తిస్తారు తప్పితే సదభిప్రాయమైన కీర్తి కలుగదు. కొన్ని సమయాలలో అపకీర్తి పాలగుదురు. ధార్మిక చింతన తక్కువ. దానధర్మాలు చెయ్యనివారు, విపరీతంగా చేసేవారు గూడా ఈ జాతకులలో వుంటారు. ఏ పనిచేసినా ఎదురు తిరిగే ప్రమాదమున్నది. ఇట్టి వారికి స్నేహవర్గంలో మంచి స్నేహితులు వున్నా కొద్దికాలనికే వినోధం కలుగుతుంది. హుందాగా, హోదాగా కనుపించాలని ప్రయత్నిస్తుంటారు. 1వ నెంబరు వ్యక్తుల లక్షణాలు కొన్ని వీరిలో కనుపిస్తుంటవి. కొందరికి ద్విమాత్రుయోగం కలుగుతుంది. తీర్థయాత్ర యోగము లుండగలవు. అతివినయం వీరి లక్షణం. స్వలాభములేనిదే ఏ పనిచేయరు. పరిస్థితులకు అనుకూలంగా ప్రవర్తిస్తుంటారు. అధికమైన ఆశతో కూడిన జీవితము, ప్రభుత్వాధికారము, ఉపాధ్యాయ, ఇన్స్యూరెన్సు, గ్రంథ ప్రచురణ, వైద్య, రసాయన, మత్తు పదార్థముల వ్యాపారం, మందుల వ్యాపారం మొదలగు వాటియందు వృత్తులు కలిగి వుంటారు. గణితము, జ్యోతిషము పరిచయ ముండగలదు. అధికారము, బాధ్యత చురుకు దనము గలిగిన వృత్తులు వీరికి సంభవిస్తవి. కొందరు వక్రమార్గములందు కూడా సంపాదించటానికి అలవాటు పడతారు. ప్రారంభంలో లాభకరంగా వున్నా నష్టములే ఎక్కువ. జ్యేష్ఠ సోదరులుండరు. బరువుబాధ్యతలు ఎక్కువ. కపట మతాధిపతులు, కుచ్చిత పురుహితులుగానూ, దైవారాధకులు గానూ కొందరు జీవిస్తుంటారు. వీరికి వ్యయమధికము. కొన్ని సమయాలలో ఆర్థిక ఇబ్బందులకు లోనగుట కూడా కలదు. తమను నమ్మినవారికి ద్రోహం చేసే బుద్ధి వీరికుంటుంది. పగ కలిగినప్పుడు చంపుటకు కూడ వెనుకాడరు దయాశూన్యులు. జీవితంలో తటస్థించే గండాలు ఉధృతంగా వుంటవి. ప్రమాదాలకు లోనై నరములు

దెబ్బతినే ప్రమాదమున్నది. రాహువు సంఖ్యా జాతకులకు సగటున పై ఫలితములు వర్తింపు చున్ననూ 13, 22, 31 తేదీల వారికి కొన్ని ప్రత్యేక ఫలితములు కలగుతవి. 13వ తేదీన జన్మించినవారికి అధికార గర్వము, దర్పము, అధికముగా కల్గి వుంటారు. డాంబికులు, వేదికలపై ప్రసంగించుట, ఉపన్యాసములిచ్చుట యుండును. వీరు సంఘ సంస్కర్తలమని, కాక ఏదో ఒక గొప్పపనిచేసి లోకాన్ని ఉద్ధరించటానికే పుట్టామని చెప్పుకుంటూ యితరుల నుపయోగించుకుంటారు. పై మాటలకు మనోగతభావాలకు పూర్తి విరుద్ధంగా వుంటుంది. వీరి అదృష్టము కొంత వక్రంగా వంటుంది. తమకన్నా తక్కువజాతి స్త్రీతో సంబంధము లేర్పరచు కుంటారు. అట్టి వారివలన తక్కువజాతి స్త్రీతో సంబంధము లేర్పరచుకుంటారు. అట్టి వారివలన కొంత లాభాన్ని కూడా పొందుతారు. తమకు తోచినదే వేదమనే తత్త్వం. ఇట్టివారు పగలు జన్మించి వుంటారు. వీరిలో రాత్రి జన్మించినవారు గంభీర హృదయులు, ధైర్య సాహసాలు గలవారు. వీరికి పూర్తి పితృసుఖం కలుగుతుంది. మహమ్మదీయులతో సంబంధము లెక్కువగా వుంటవి. కామర్సు పరీక్షలలో కృతార్థులై పెద్ద ఉద్యోగములు చేయుచుందురు. వీరిలో తెల్లవారు ఝామున జన్మించిన వారు పరోపకార పరాయణులై గొప్ప పేరు ప్రఖ్యాతులు పొందుతారు. శాంతచిత్తులు వీరిలో కొందరు కావులు, గాయకులు అయ్యేదరు. కొందరు మేస్టరీ ఉద్యోగం మరియు పుస్తక వ్యాపారం లేక అందు ఉద్యోగం కలిగి వుంటారు. కొందరికి ఏ ఉద్యోగము వుండక అన్ని రంగాలలోనూ వుంటూ వుంటారు. మరి కొందరు ఉన్మాదము కలిగి మనశ్చాంచల్యముతో తిరుగు తుంటారు. బుధ రాహువులు బలంగా వున్న 13వ తేదీ వ్యక్తులు సినిమా నటులుగానూ, జ్యోతిష, హస్తసాముద్రికులుగానూ వుంటారు.

22వ తేదీ జన్మించినవారు విషాదభరితమైన జననము, జీవితము కలవారగుదురు. ప్రతి విషయంలోనూ అనుమానము, అవిశ్వాసము కలిగి వుంటారు. స్నేహదోషాదులవలన పేకాట మొదలగు చెడు అలవాట్లు కలుగతవి. ప్రతి విసయమును సాధించుటకు ప్రయత్నిస్తుంటారు. కానీ అవి విఫలమై నిస్పృహ జెంది, వదిలి వేస్తుంటారు. వీరికి శతృరోగ ఋణబాధలధికము. వీరి విరోధులు ఎల్లవేళలా వీరిని సాధిచుటకొరకు ప్రయత్నిస్తుంటారు. సామాన్యమైన దైవభక్తి, ఆచారమును పాటించక తిరిగెదరు. వీరు వాని వరుసలు గమనింపక వ్యభిచార మొనర్తురు. సుమారు 16 సం॥ వయసుకే చెడు అలవాట్లు కలుగును. వీరికి యెవ్వరి భయమూ వుండదు. వీరిలో ప్రభుత్వోద్యోగములు

చేయు వారుందురు కానీ, అధికారుల ఆగ్రహమునకు గురియై, వృద్ధికి వచ్చు అవకాశములను పోగొట్టుకొందురు. కొందరు దేశద్రోహ కార్యకలాపాలలో పాల్గొనుట, విప్లవములు లేవదీయుట యొనర్చి కారాగారావాసము పొందెదరు. కొందరికి వ్యవసాయము, వ్యాపారము, స్థానిక సంస్థలలో ఉద్యోగము వుంటుంది. కొందరికి ఆడిటింగ్ శాఖలో పెద్ద ఉద్యోగములు కలిగి గొప్పవారై సుఖించగలరు. మరికొందరు భాగ్యవంతుల ఇండ్లయందు పుట్టి సోమరులు కాగలరు. భార్యా మూలముగా గానీ లేక ఇతర స్త్రీల వలనగానీ ఆస్థి సంక్రమింప కొందరు గొప్పవారగుదురు. వీరిది ఉష్టవాత శరీరమగుట వలన సుమారు 20వ సంత్సరమునందు అనారోగ్యం ప్రాప్తించి 30వ సం॥ వరకు బాధింపగలదు.

31వ తేదిన జన్మించినవారు సహజముగా భాగ్యవంతుల ఇండ్లలో జన్మిస్తారు. ఒకవేళ బీదవారి ఇండ్లలో పుట్టినప్పటికీ 31 సం॥ దాటిన తర్వాత భాగ్యవంతులయ్యేదరు. వీరికి అధికమైన తెలివితేటలు వుండగలవు. తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు భయపడక చిన్నతనంలో అల్లరిగా తిరిగి విద్యను అశ్రద్ధ చేయగలరు. శత్రు బాధలు, ఋణ బాధలు వుండగలవు. వీరు వృథాగా ఖర్చు చేయరు. వీరి అదృష్టములను గానీ, వృత్తిని గానీ నిర్ణయించటం చాలా కష్టం. అన్ని శాఖలలోనూ, అన్ని రంగాలలోనూ అన్ని తరహాల వృత్తులు కలిగిన వారు ఈ సంఖ్యాజాతకులలో నుండగలరు. ముఖ్యంగా ప్రారంభంలో చిన్న పనులలో ప్రవేశించి క్రమేపి అభివృద్ధిలోకి రాగలరు. కొందరికి ఇతరుల ఆస్థిపై ఆధిపత్యము కలిగివుందురు. స్త్రీ ధనము వలన అదృష్టవంతులైనవారు కూడా వుందురు. కాంట్రాక్టు పనులు, వైద్యము, విదేశవస్తు వ్యాపారములు బాగా కలిసి వచ్చును. వీరిలో కొందరికి అధిక సంతానం వుంటుంది. కొందరికి సంతానమే వుండదు. కొందరు ఎవరినైనా తెచ్చి పెంచుకొనటం జరుగుతుంది.

4, 13, 22, 31 తేదీలలో జన్మించిన రాహు వ్యక్తులు తమోగుణ ప్రధానం గలవారు. ఇట్టివారితో అంటీ అంటనట్లు వుండాలి. అట్లు గాక పోతే అనేక చిక్కులు తటస్థింపగలవు.

## స్త్రీల జాతక లక్షణము :

చాలా భిన్నంగా నుండగలరు. ప్రతి పనిలోనూ చాలా చొరవగా ప్రవర్తిస్తుంటారు. సాహసం ఎక్కువ. కోపం వస్తే పైకి కనిపించనీయరు. తేనెపూసిన కత్తివంటి మనస్తత్వం వీరిది. చాలా అందంగా కనుపించి అందరినీ ఆకర్షిస్తారు. ఎవరినైనా సరే తమ ప్రయోజనం తీరగానే వదలి వేస్తారు. వీరిలో

అనేక తరహాల వారుండగలరు. సద్గుణములుగానీ, దుర్గుణములుగానీ చాలా అధికంగా వుంటవి. వీరి ప్రవర్తన, గుణము నిర్ణయించటం చాలా కష్టం. కొందరు స్త్రీలు రాజ్యములను, వంశములను నాశనం చేయగలవారై వుంటారు. కొందరు ప్రభుత్వమునకు చిక్కకుండా దేశంలో విపరీతమైన అలజడి సృష్టిస్తుంటారు. కొందరు మహోన్నతమైన పనిని కల్గి భోగభాగ్యములు గలవారై కీర్తి పొందుతారు. మరి కొందరు నీచమైన పనులు గావింపుచూ అందరిచేత అసహ్యింపబడతారు.

**విద్యారంగము:** వీరికి 18, 19, 22, 28, 31 సం॥ విద్యాజయం కలుగుతుంది. 6, 8, 15, 17, 24, 26 సం॥లలో విద్యా విఘ్నము లుండును. విదేశములలో విద్యాయోగములు - పరిశోధనలు వుండగలవు.

**ఆరోగ్యము** : చిన్నతనంలోనే స్ఫోటకం, చిన్నబిడ్డ నొప్పి మొదలగు తీవ్ర వ్యాధులుసంక్రమించే ప్రమాదమున్నది. నేత్రములు, హృదయము, నరములు మొ॥ వాటివలన వ్యాధులు కలుగవచ్చును. "క్యాన్సర్" లాంటి భయంకర వ్యాధులు గూడా కొందరికి కలిగే ప్రమాదమున్నది.

16, 22, 31, 40, 49, 58, 67 సం॥ లలో అనారోగ్య లక్షణాలుంటవి. 26 సం॥గానీ, 39 సం॥లలో గానీ దీర్ఘవ్యాధులు సంభవం.

**ఉద్యోగం** : 13, 19, 32, 31, 49, 58, 67, 76 సం॥లు యోగప్రదమైనవి. సుమారుగా 22 సం॥ గానీ, 31వ సం॥న గానీ ఉద్యోగ వ్యాపారాదులు కలుగగలవు. కొందరికి 19వ సంవత్సరముననే ఉద్యోగం దొరుకుతుంది. 27, 30, 34, 37, 45, 50, 55 సం॥లలో ఉద్యోగంలో అభివృద్ధి.

**ధనము** : బాల్యంలో పితృ మూలకంగా ధనవ్యయ మున్నది. 22, 23, 28, 31, 32, 39, 40, 49, 56, 58, 64 సం॥లలో ధనప్రాప్తి వుంటుంది. 15, 17, 24, 26, 33, 42, 44, 53,60, 62 సం॥లలో ధనవ్యయం కలుగుతుంది.

# 5 వ సంఖ్య
## బుధుడు



భారతీయ జ్యోతీష సాంప్రదాయములందు స్వభావ సిద్ధముగా వ్యక్తిత్వము లేనివాడు. ఇతర గ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధముల వలన విశేష ఫలితముల నిచ్చువాడు. సంఖ్యా శాస్త్రరీత్యా ఒక ప్రత్యేక స్థానమును పొందినవాడు నగు ఈ బుధగ్రహము ఐదు నెంబరు గల వ్యక్తులకు అదృష్ట గ్రహము. ఈ జాతకులకు జన్మ సమయములందు బుధుడు స్వోచ్ఛస్థానములందు శుభగ్రహయుతి కల్గియున్న యెడల బలవంతుడై వుంటాడు. వీరి హస్తములందు బుధస్థానము శుభప్రదమై, శుభరేఖలు కలిగి వుండగలరు. ఉత్తరాయణము అనగా జనవరి 10 నుంచి జూలై 13 తేదీ వరకు కాలమునందు రాత్రిగానీ, పగలుగానీ జన్మించిన వారికి బుధబలం బాగుండి యోగప్రదము కాగలదు. 5, 14, 23 తేదీలలో జన్మించిన బుధ వ్యక్తులు ఏ విషయమునైన సులువుగా గ్రహింపగలిగి యుందురు. మంచి ఆలోచనాపరులు తమ బుద్ధి సామర్థ్యమువలన ఇతరులను వశము గావించుకోగలరు. ఈ సంఖ్య గలవారి యందు వైశ్యులకుండు లక్షణములు మూర్తీభవించి యుండును. హాస్యముగను, ఛలోక్తిగను, అందరికీ నవ్వు కలిగించు విధముగను మాట్లాడగలరు. కొందరు నత్తిమాట గలవారగుదురు.

సహజంగా యిట్టివారు పొట్టిగా వుంటారు. గుండ్రని ముఖము, విశాలమైన నుదురు, చురుకైన కన్నులు, కనులలో పచ్చని జీరలు, సూటీ ఐన ముక్కు, పలుచని శరీరము కలిగివుంటారు. వీరి మనోగత భావాలు వీరి ముఖమందు స్పష్టంగా కనుపిస్తుంది. కాలమును వృధాపుచ్చక క్రమ శిక్షణ

కలిగి వ్యవహరిస్తుండగలరు. వీరిలో జ్ఞాపశక్తి అధికంగా వుంటుంది. వయసు మళ్ళిన తర్వాత గూడా యౌవనవంతులుగా కనుపించాలని అట్టి వేషధారణలు చేస్తుంటారు. వీరి స్వభావము ప్రేమయుతముగానూ, న్యాయ బద్ధముగానూ వుంటుంది. తొందరపడి ఆవేశానికి గురిఅయి ఆ వెంటనే పశ్చాత్తాపము పడుతుంటారు. కుటుంబములో కన్నా ఇతరత్రా గౌరవ ప్రతిష్ఠలుండగలవు. వీరికి సంభవించు ఆపదలనుండి త్వరగా కోలుకొను శక్తి వీరి కుంటుంది. ఎవరినైనా నమ్మినచో అట్టివారిని యెల్లప్పుడూ నమ్ముతూనే వుంటారు. మోసములకు, దగాలకు తేలికగా లొంగిపోవు స్వభావము కలిగి యుండుటవలన కొన్ని కష్టముల నెదుర్కొనవలసి వుంటుంది.

సహజంగా యిట్టివారు రజోగుణ ప్రభావం కలిగి వుంటారు. యుక్తిగా వ్యవహరింపగలరు. ధనార్జనమునందు మంచి నేర్పు, చాకచక్యము వీరికుంటవి. మాటలతోనే స్నేహితులను, ఇతరులను ఆకట్టుకోగలరు. బంధు వర్గములందు సమిష్టి, సంఘీభావములుండవు. వర్తక వ్యాపారాదులయందు ప్రతిభ కల్గి వుందురు. వీరి ధనభావము సామాన్యమైనది. రెండు మూడు విధములుగా ధనార్జన వుండగలదు. అవసర సమయములలో తప్ప అబద్ధము లాడరు. బంధువులతో విరోధము లుండగలవు. కమ్మని వస్తువులు, తీపి, పులుపు, పప్పు పదార్థములు యెక్కువగా భుజించుచుందురు. భ్రాతృవర్గ ముండును. కానీ వైషమ్యములు కలిగియుందురు. వీరిలో సాహసం కంటే ఆవేశం, ఉద్రేకం ఎక్కువ, ధైర్యవంతులు. తమకు నచ్చునిదే ఏ పనియు చేయరు. తమకు నచ్చినవారిని చాలా అభిమానపాత్రముగా చూచుచుందురు. మాతృ సౌఖ్యము లభింపగలదు. తల్లిదండ్రుల ద్వారా భూగృహ భూషణాదులు కలిగి వుండెదరు. వీరిలో కొందరికి దత్తత వెళ్ళే యోగము లుండగలవు. స్వకీయ వాహనయోగములు తక్కువ. భూగర్భ సంపద (నిధులు) వల్ల ధనవంతులయ్యెడివారు కూడా వుందురు. హూణవిద్య సామాన్యము. కానీ కొందరికి అపారమైన ఆంగ్లవిద్యాయోగము లుంటవి. మాతృభాష సంస్కృతము, (అధర్వణ) వేదము, వ్యాకరణము, శిల్పశాస్త్రము, గణిత శాస్త్రము, చిత్రలేఖనము మొదలగు విద్యలయందు పరిచయము లుండగలవు. టైపు, షార్టుహాండు, లిపి, పరిజ్ఞానము కొందరి కుండగలదు. ఏ విద్యయు అసాంతము పూర్తి చేయలేరు. బహుభాషా పరిచయముండగలదు. సంతాన విషయంలో చాలా లోపాలు కనుపిస్తవి. కొందరికి సంతాన ప్రాప్తి ఉండదు. సంతానం కలిగినా స్వల్ప సంతానం కలుగుతుంది. ఇతరుల పిల్లలను దగ్గరకు తీసి

పెంచుకొనుచుందురు కానీ అట్టివారి వలన కొన్ని సమయాలలో తీరని మనోవేదన కలుగుతుంది. వీరికి అపారమైన దైవభక్తీ వుంటుంది. ఆచారము నిత్యపూజాదికములు, మంత్రజపములు చేస్తుంటారు. వేదాంత పరిజ్ఞానము కలిగి జీవితము కర్మబద్ధము అనే సిద్ధాంతాలతో కాలం గడుపుతుంటారు. కానీ కాలానుగుణ్యంగా తమ ప్రవర్తనను మార్చుకొనుట కిష్టపడరు. వీరికి ఇంటా బైటా గూడా శత్రువులుంటారు. బంధువులు, మిత్రులు వీరిని ద్వేషించటం జరుగుతుంది. శత్రు రోగ ఋణ బాధలుండగలవు. వీరి జీవితము సుఖదుఃఖములమయమై వుంటుంది.

వీరికి కళత్ర ప్రభావము అంత అనుకూలంగా వుండదు. యోగ్యమైన భార్య లభించినా అనుకూలత తక్కువగా వుంటుంది. దంపతులు పరస్పర విరుద్ధ మనస్తత్వం గలవారుగా వుండి, అభిప్రాయభేదాలతో జీవితాన్ని సుఖమయంగా చేసుకోలేరు. వీరిలో కొందరికి రెండు మూడు వివాహాలు గూడా జరుగవచ్చును. భార్య అనారోగ్యవంతురాలుగా గానీ, అపకీర్తి కలదిగా గానీ కాగలదు. మొత్తం మీద వీరికి అనేక కారణాలవలన కళత్ర సుఖం తక్కువ. వీరికి సుమారు 75-80 సంవత్సరాల ఆయుర్ధాయం వుంటుంది. బాల్యంలో బాలారిష్ట దోషములవలన అనారోగ్యాలు ఎక్కువ. మధ్య వయసులో స్వల్పమైన గండములు సంభవిస్తవి. 41-50 సం॥లలో దీర్ఘ వ్యాధులకు గురికాగలరు. తండ్రి గుణములు, వంశాచారములు వీరికుంటవి. మాతామహుల (తల్లి, తండ్రి) వర్గము వారి నుంచి సహాయము పొందగలరు. పిత్రార్జిత భోగభాగ్యములు లభించగలవు. దైవారాధనలు, తీర్థయాత్రలు, మంత్రజపము, తపోశక్తి, ధ్యానము, సమాధి మొదలగు లక్షణాలు కలిగి వుండగలరు. స్వార్జిత భాగ్యము తక్కువ. కొందరు జాతకులు సంపాదనము నందు శ్రద్ధ వహింపరు. వీరికి తృప్తి తక్కువ, ఆశ ఎక్కువ, మంచి కీర్తి ప్రతిష్టలు కలుగును. కానీ కొన్ని సమయములందు వీరుచేయు మొండి పనుల వలన అపకీర్తి పాలగుటయూ జరుగును.

రాజ్యభావము మిశ్రమ ఫలమైనది. గౌరవము, వ్యక్తిత్వము, పూజ్యత పలుకుబడి, సన్మార్గ సంచారములు కలిగి వుంటారు. ఇతరులను హేళన చేయు స్వభావముండును. అన్ని విషయములందు తమకొక ప్రత్యేక స్థానమును కలుగజేసుకొనెదరు. వీరి వృత్తులు అనేక తరహాలకు చెందినవై వుంటుంది. వ్యాపారము, వ్యవసాయము బాగా రాణింపు కలుగుతవి. ఇంకా ప్రభుత్వశాఖ,

కమర్షియల్, జ్యోతిష్కులు, రచయితలు, గణిత శాస్త్రజ్ఞులు (ఆడిటర్స్), ఇంజనీర్లు, భీమా సంస్థలలో పని, డాక్టర్ వృత్తులు, ఉపన్యాసకులు, న్యాయవాద వృత్తి, వ్యాపారము మొదలగు వృత్తులు వీరికి వుండగలవు. కొందరు హాస్య నటులుగానూ, హాస్య సంభాషణము, మిమిక్రీ చేయువారుగానూ ఉందురు. కొందరు విదేశ ప్రయాణముల ద్వారా సంపాదించగలరు. జీవితంలో లాభనష్టములు సమానముగా వుంటవి. సోదరుల ద్వారా బాధలు, కోర్టు వ్యవహారములు, మోసగింపబడుట జరుగును. కుటుంబ పోషణము కొరకు అనేక ప్రదేశములు సంచరించువారు. చిలుకలను, కుక్కలను, కోతులను, సరీసృపములను పెంచువారు గూడా ఈ సంఖ్యా జాతకులలో నుండగలరు. వీరికి వ్యయ మధికము. తమతో పాటుగా తమచుట్టూ నున్న వారందరికీ వీరే ధన వ్యయ మొనర్చి అవసరములు తీర్చు చుందురు. వీరికి వయసు పెద్దదైన కొద్ది లోభిగుణములు అలవవడగలవు. వై రాగ్యభావములు కలిగి సన్యసింపవలెననే తలంపులు వీరికుంటవి. కానీ సంసార బంధములు వదలలేరు. రహస్య పాపముల నొనర్చెదరు. పుణ్య పాపములు సమానములు.

సాధారణంగా 5వ సంఖ్యా వ్యక్తులకు పై ఫలితములు సగటున కల్గుచున్ననూ, 14, 28 తేదీల కొన్ని ప్రత్యేక ఫలితములు గలవు. అందు 14వ తేదీన జన్మించిన వారు వర్తక వ్యాపారములందు అమితోత్సాహము కలిగి వుంటారు. వీరికి వశీకరణ శక్తి ఎక్కువ. వీరికి చూచినా అందరికీ గౌరవము, ప్రేమ కలుగును. బంధువిరోధము కలవారగుదురు. స్వతంత్ర జీవనము నఖిలషింతురు. సంగీత ప్రియులు, కొందరు కోపస్వభావులు. వీరి జీవితము ఏ లోటూ లేకుండా సాగుతుంది. సంతానము కలుగక పోవచ్చును. అప్పుడప్పుడు ప్రమాదములు కలుగగలవు. వీరు సామాన్యంగా కాంట్రాక్టులు చేయుట, భీమా కంపెనీలలో పని చేయుట యందు వ్యాపారము నందు ఎక్కువగా రాణింపు కలిగి వుంటారు. కొందరు ఉపాధ్యాయులుగా నుండి గౌరవము నందగలరు. పెద్ద అదికారములో నుండి తర్వాత అధికార భ్రష్టులైన వారు కూడా వుండగలరు. భూగోళ ఖగోళ శాస్త్రాధ్యాయమును గావించి పరిశోధకులైన వారు కొందరు గలరు. వీరిలో కొందరు తంతీ – తపాలా శాఖ, ఆదాయపు పన్నుల శాఖలలో పెద్ద ఉద్యోగులుగా నుండగలరు. భార్య ద్వారాగానీ, పెంపకము వెళ్ళుట వలన గానీ, ఆస్తి సంక్రమించి కొందరు భాగ్యవంతులయ్యెదరు. హరికథకులు, సంగీత విద్వాంసులు, చిత్రకారులు పురోహితులు క్రతు నిర్వాహకులు వేదాధ్యయన సంపన్నులు కూడా వీరిలో

నుండగలరు. కొందరికి లాటరీల ద్వారా లభించగలదు. వీరి ఆరోగ్యము మంచిదికాదు. 14 సం॥ లేక 23 సం॥లో విద్యాపూర్తి, 32 సం॥లో ఉద్యోగము, ఆస్థి పోగలదు. 36 సం॥న అధికారముకు భంగము, 38వ సం॥లో తిరిగి ఉద్యోగము. 41వ సం॥వలో గౌరవ ప్రాబల్యం, 58 సం॥ అంత మంచిదికాదు. గండ దోషములున్నవి. డబ్బుకీ వీరికి లంకె, స్వార్థపరులు, ఇతరుల సహాయ ముండగలదు.

23వ తేదీన జన్మించినవారు వ్యాపార వ్యవసాయము లందభిలాష కలిగి వుంటారు. వీరిది కరుణగల మనసు. ఇతరులవలన మాటపడకుండా చూచుకుంటారు. వీరికి కుక్కలు, పాములు మొదలగు విషజంతువు లనిన చాలా భయం. మొదట బీదకుంటుంబములందు జన్మించిననూ జీవితం మధ్య భాగంలో స్వార్జితం వలన బాగా ధనవంతులగుదురు. ప్రతి పనిని చేసి చూపించుతురేగాని, మాటలు చెప్పి మాయ చేయలేరు. పరుల యొక్క పనులు చూచుదురు. కొంచెము కోపమెక్కువ. వీరి మనసుకు బాధ కలిగే సంఘటనలు జరిగినప్పుడు అట్టివారిపై పెద్దగా కేకలు వేయుట, మాట్లాడుట చేయుదురు. పండితులను ఆదరించువారై యుందురు. ప్రతి పనినీ ప్రారంభించి మధ్యలో వదలివేయు స్వభావము కలిగియుందురు. వీరిలో కొందరు వంచకులు కాగలరు. ఇట్టివారు అతి వినయవంతులుగా కనిపింతురు. కొందరు ధాన్యవ్యాపారము, ఇనుప వస్తువుల వ్యాపారము చేయుదురు. కొందరు భీమా కంపెనీలు, పుస్తకముల షాపులలో ఉద్యోగులై యుండెదరు. ప్రెస్‌లు, భారీ పరిశ్రమలు స్థాపించి తద్వారా కొందరు భాగ్యశాలులు అయ్యెదరు. ఇట్టివారికి 20వ తేదీవారికి, 23వ తేదీవారికి బద్ధ వైరములు తటస్థించుచుంటవి. అందువలన, 20–23 తేదీలవారికి ఏ రకమైన సంబంధ బాంధవ్యములు పనికిరావు. వీరికి తీర్థయాత్రలు, పుణ్యక్షేత్రములు సందర్శించుట కలదు. సంతాన భాగ్యమున్ననూ, పుత్ర విచారములు గూడా నుండగలవు.

## స్త్రీ జాతక లక్షణము :

వీరికి పొడుగాటి ముఖము, మెరిసే కళ్ళు, తిన్నని ముక్కు, కొనదేరిన గడ్డము, యెత్తుగల బుగ్గలు, పలచని పెదవులు, చక్కని పలువరస కలిగి వుంటారు. వీరు హాస్యముగానూ, వింతగానూ, విడ్డూరముగాను మాట్లాడుతూ అందరినీ తమ వైపున ఆకర్షించుకొనే శక్తి కలిగి వుంటారు. కుక్కలు, పిట్టలు,

మొదలగు పెంపుడు జంతువులను పెంచుట వీరి సరదాగా వుంటుంది. త్వరగా వివాహం జరుగుతుంది. వీరు తెలివిగా ప్రవర్తిస్తూ గౌరవంగా జీవితం గడుపుతారు. తమ కుటుంబ సభ్యులను సైతం క్రమశిక్షణలో పెట్టగల నేర్పరులు. వీరిలో కొందరు డాక్టర్లుగాను, నర్సుల, మంత్రసానులుగాను వుంటారు. నమ్మినవారికి ప్రాణమిచ్చే స్వభావం, కొందరు ఎప్పుడూ చిరునవ్వుల చిందిస్తూ చలాకీగా వుంటారు. మరికొందరు గంభీరంగాను, విచార గ్రస్తంగాను వుంటుంటారు.

**విద్యారంగము:** ఏ విద్యలోనూ పరిపూర్ణిత సాధింపలేరు. కానీ అన్నింటిలో పరిచయ ముంటుంది. 16,20,26 సం॥లలో విద్యా విఘ్నము లుంటవి. 10,13, 14, 15, 19, 22, 23, 32 సం॥లలో విద్యాజయం కలుగుతుంది.

**ఆరోగ్యము** : శరీర దౌర్బల్యము, నీరసము, మూర్ఛలు, ఉబ్బసము, మూగ తనము, చెవుడు, తలనొప్పి, హిస్టీరియా లాటి వ్యాధులు సంభవించ వచ్చును. 14, 18, 41, 50, 59, 68 సం॥ అంత మంచివికావు. 11, 20, 29, 38, 47, 36, 65 సం॥ లలో దీర్ఘవ్యాధులు గండములు వుండగలవు.

**ఉద్యోగము** : 28 సం॥ నుంచి యోగప్రారంభం. కొందరికి 19 సం॥ నుంచి ప్రారంభం. 41వ సం॥ నుంచి స్థిరచర ఆస్తులు వృద్ధి కాగలవు. వృత్తిలో అనుకూలం. 50వ సం॥మున జీవితంలో గొప్ప మార్పు కలుగుతుంది. 58వ సం॥లో కుటుంబంలో కలతలు పడిపోవుట జరగును. 32,36, సం॥లలో వృత్తిలో ఆటంకాలుంటవి. 14, 28, 41, 50, 59, 68 సం॥లు మంచివికావు.

**ధనము** : వీరివద్ద ధనము నిలువవుండదు. ఆస్తి రూపంగానో లేక వ్యాపార రూపంగానో ఉంటుంది. 23,32,41,50 సం॥లలో అత్యధిక ధనాభివృద్ధి. 19, 22, 24, 28, 31 ,33, 37, 40, 42, 49, 51 సం॥లు ఆర్థికంగా అనుకూలంగా వుంటవి.

# 6 వ సంఖ్య

## శుక్రుడు



కామ భోగములు, కళత్రాది స్త్రీ సౌఖ్యములు, శృంగారము, భోగములాదిగా గల మానవుల యొక్క సౌఖ్యోపతికి ప్రధాన కారకుడైన ఈ శుక్ర గ్రహము ఆరవ నెంబరుగల వ్యక్తులకు అదృష్ట గ్రహము. వీరికి జాతకములందు శుక్రుడు స్వకీయమూల త్రికోణోచ్చ మిత్ర క్షేత్రములందు గానీ, లేక కోణస్థానములందు ఇతరుల కలయిక లేకుండాగానీ వుండగలడు. అలాంటి సమయములందు పుట్టినవారు మహత్తర రాజయోగప్రదులై యుండగలరు. ఇతరత్రా సామాన్య శుభఫలితాలు కలుగుతవి. శుక్ర సంఖ్య గలవారికి హస్తములందు వారు శుక్రస్థానము శుభలక్షణాలు కలిగినవై వుండాలి. దానికితోడు చంద్రస్థానం ఉచ్చగా వుంటే జీవితంలో తొందర పాటుతనం, ఉద్రేకం అధికంగా వుంటవి. మూడు కుజ స్థానాలలోనూ, మొదటి కుజ స్థానం ఉచ్చగా వుంటే, ఉద్యోగ వ్యాపారాదులలో అతిచొరవ, అధికారం, విదేశాగమనం కానీ మానసికంగా మంచిదికాదు. మధ్య కుజస్థానం ఉచ్చలో ఉంటే వారి చేతిలో సొమ్ము నిలువదు. విపరీతమైన ఖర్చులు దుర్వ్యసనములు, నరములకు సంబంధించిన బాధలు కలుగతవి. మూడవ కుజస్థానం ఉచ్ఛలో ఉంటే, దాంపత్య సౌఖ్యం కలుగదు. భార్యాభర్తలకు యెడబాటు, అకారణ విరోధం కలుగుతవి, ముఖ్యంగా శుక్రవ్యక్తులపై ఈ కుజగ్రహ ప్రభావం బాగా వుంటుంది. అపరాహ్ణము అనగా పగలు సుమారు 12 గంటలు దాటిన తర్వాత 3 గంటల లోపున జన్మించిన వారికి ఈ శుక్రబలంగా వుంటుంది.

5, 15, 25 తేదీలలో పుట్టిన శుక్ర సంఖ్యా వ్యక్తులు ముఖ్యంగా శృంగార వేషధారణ కలిగి పరిశుభ్రంగా చూచువారలకు అందముగానూ, ముచ్చటగానూ కనిపిస్తూంటారు. హుందాతనము, దర్పము గంభీరమైన మనస్సు, నిర్మలమైన స్వచ్ఛమైన స్వభావము కలిగి అందిరియొక్క అభిమానము పొందగలరు. వీరు సామాన్యమైన ఎత్తు కలిగి వుంటారు. చక్కని ముఖము, గుండ్రని చెక్కిళ్ళు, సమానమైన నుదురు, నుదుటిపై సన్నని రేఖలు, సన్నని కనుబొమ్మలు, మెరిసే కళ్ళు తిన్నని ముక్కు, వెడల్పుగల ఛాతీ, క్రింది పెదవి కొంచెం పెద్దదిగా వుండి, నునుపైన పలుచని శరీర సౌష్ఠవంతో చూచు వారలకు అందంగానూ, ఆకర్షణీయంగానూ కనిపిస్తుంటారు. వీరు ఖరీదైన బట్టలు వస్తువులు వాడటానికి అలవాటు కలిగివుంటారు. విలువైన ఆహార పానీయాలు తాము తీసుకొనుటేగాక ఇతరులచేత గూడా తినిపిస్తుంటారు. తామున్న గృహములు, ప్రదేశములు, తమతో వున్న ఇతర వ్యక్తులు చాలా పరిశుభ్రంగానూ, నీటుగానూ ఉండాలని ఆక్షాంక్షిస్తూంటారు. అలంకార సామాగ్రి, సుగంధ ద్రవ్యాలు ఉపయోగించటం వీరికి బహు సరదా. ఆత్మశక్తి యోగసాధన, కామిక తాంత్రిక సాధన లిట్టివారికి కరతలామలకంగా వుంటవి. తమయొక్క శక్తివిశేషం చేత ఇతరుల బాధలు తీర్చగలిగి వుంటారు. కావ్యనాటకాలంకార, నాట్యసంగీతాది లలిత కళల యందు వీరికి చాలా ఇష్టము. అట్టివాటిలో కొందరికి ప్రవేశము గూడా నుండగలదు. తమకు కలిగిన అభిప్రాయములను తిరిగి మార్చుకొనే స్వభావం వీరి కుండదు.

అందరినీ నమ్ముట ఏదో ఒక పక్షమున జేరి మాట్లాడుట తమను ఆశ్రయించిన వారికి యధోచిత సహాయ మొనర్చుట వీరి స్వభావము. వీరు తమను ప్రేమించినవారికి లొంగుటయేగాక వారికొరకు తమ సర్వస్వమును ధారపోయగలరు. ఎవరేమి చెప్పిననూ వినెదరు. కానీ నమ్మరు. వీరికి ధనభావము బాగుంటుంది. పిత్రార్జిత ధనము, స్వార్జిత ధనము గూడా వుండగలదు. మధ్య జీవితంలో స్త్రీలు లేక కళత్ర మూలకముగా లాభము లుంటవి. వీరికి కుటుంబ భావంలో కొలది దోషము లుంటవి. వీరి పిల్లలు మంచి మార్గములలో ప్రవర్తించక కొన్ని బాధలు తటస్థింపవచ్చును. వీరి మాటలు యధోచితముగా నుంటవి. పాలు, పెరుగు, వెన్న, కోవా, పళ్ళు మొ॥ స్వాతికాహార ప్రియులు. వీరికి సోదర సోదరీ వృద్ధి వుంటుంది. వారితో

అన్యోన్యత, సంబంధ బాంధవ్యములు కలిగి వుంటారు. ధైర్య సాహసాలు సామాన్యం కలహాలకు వెనుకాడే స్వభావం. సంగీత ప్రియులు. కొందరు విద్వాంసులయ్యెదరు. వీరికి మాతృభావం సాధారణంగా వుంటుంది. తల్లి పోలికలు అలవాట్లు అలవడగలవు. పగలు పుట్టినవారికి చిన్నతనంలో మాతృ యోగం సంభవింనపవచ్చును. మాతృ వర్గీయులతో అన్యోన్యత, సామాన్యం వుంటవి. వీరికి మధ్య మధ్య విద్యకు ఆటంకముల లేర్పడగలవు. దేశీయ విద్యలలో పట్టభద్రులగుదురు. పండితులను, శాస్త్రవేత్తలను అభిమానించి ఆదరించగలరు. సంఘ సంస్కరణ లందు ప్రీతి, హాస్య సంభాషణలు చేయు చతురులు. అనుమానములు కలిగి చికాకులకు కారణమగును. వీరు చాలా విశాలహృదయము గలవారు. బుద్ధి బలము విశేషము. అన్ని విషయములందు తుది నిర్ణయములు వీరే నిర్ణయించు కొందురు. కొలది సంతాన నష్టములున్నప్పటికీ స్త్రీ పురుష సంతానము లుండగలవు. వీరికి సంతాన వర్గరీత్యా చింతలధికము. ఎల్లప్పుడు ప్రాపంచిక విషయాసక్తులగుటవలన పారమార్థిక చింతన స్వల్పము. శైవశక్తి సంబంధమైన దైవరాధన యందభిలాష మెండు. వీరిలో కొందరు దివ్యజ్ఞాన యోగము వలన దైవ సాక్షాత్కారమునంది తరించగలరు. (ఉదా॥ అరవిందయోగి) వీరి ఆలోచనలు నూతన మార్గముల నన్వేషింపుచుండును. శతృభావం గూడా సామాన్యమైనదే. బాహ్య శతృవులంటూ ఎవ్వరూ వుండరు. వీరి మనస్సులో కలిగే ఆలోచనలే వీరికి శతృభీతికి కలుగజేస్తుంటవి. ఋణములు చెయ్యవలసి వచ్చినా దానికి సంబంధించిన బాధలు మాత్రం ఉండవు. ఆరోగ్యం సామాన్యం! నీరసం, శరీర ఆయాసం వుంటుంది.

వీరి కళత్రభావము దోషయుతమైనది. వీరు ఊహించిన రీతిగా వీరికి భార్య లభించుట దుర్లభం. వీరి కళత్రం చాలా అందమైనది. చురుకైనది వీరికి అనుకూలంగా వుండాలని సదా ప్రయత్నిస్తుంది. కానీ వీరామెను అర్థం చేసికోలేక వ్యర్థార్థము లూహించుకొని చికాకు పడతారు. వీరికి రెండు మూడు వివాహములు జరుగగల అవకాశములున్నవి. అన్య స్త్రీ సంపర్కాదు లుంటవి. వినోద పర్యటనలు అధికము. ప్రకృతి సౌందర్యముతో బాటుగా స్త్రీ యొక్క అవయువ సౌష్టవములను కొనియాడుచుండెదరు. శయ్యాసుఖము భోగలాలసం వీరి కధికము. అందమైన స్త్రీల విషయాలలో మోహితులై పరవశించెదరు.

వీరకి 70 సం॥ పైబడిన ఆయుర్ధాయము కలదు. మధ్యలో చెప్పుకోదగిన ప్రమాదములేమీ వుండవు. వీరి జాతకంలో గురుశుక్రులు బలంగా వుంటే ఆయుర్భాగ్యం పూర్తిగా వుంటుంది. మాతృ భాగ్యము స్త్రీ, కళత్ర భాగ్యములు లభించి భాగ్యవంతులు కాగలరు. భోగలాలసులు, సుగంధ ద్రవ్యములు నూనెలు వాడుచుందురు. కీర్తి, ప్రతిష్ఠలు, గౌరవము వీరికి అకస్మాత్‌గా కలుగుతవి. తీర్థయాత్రలు చేయుదురు. కానీ పారమార్థిక దృష్టితో చేయరు. వీరు దానధర్మాములు, ప్రజాహిత కార్యక్రమములకు, కళాభివృద్ధిని గావింపుచుందురు. పితృవర్గీయులైన బంధుబలము తక్కువ. తండ్రికి. సంబంధిచిన వ్యవహారములు అంటీ అంటనట్లుండును. కొందరికి చిన్న తనంలోనే దేశాంతరగతుడు కాగల అవకాశాలున్నవి. వీరి మనుమలు, మనుమరాండ్రు బాగా అభిమృద్ధిలోకి వచ్చి పేరు ప్రఖ్యాతులు సంపాదించ గలరు. వీరికి తరచుగా స్వప్నములు వచ్చుచుండును. ఆ స్వప్నలోకంలో వీరు తేలిపోవుచుందురు. పెద్దల యెడల గౌరవము కలియుండగలరు.

రాజ్యభావము అస్థిరమైనదిగా వుంటుంది. వీరికి న్యాయ విచక్షణ ఎక్కువ. కవిత, శిల్పము, చిత్రలేఖనము, సంగీతము, గానము, క్రీడలు, మొ॥ వాటిలో వృత్తులు కలిగివుందురు. వీరిలో కొందరు జడ్డీలు, మేజిస్ట్రేట్‌లు, మునసబులు, ఇంజనీర్లు, భారీకంపెనీల మేనేజర్లు, నటులు, డైరెక్టర్లు, నిర్మాతలు, సంగీతోపాధ్యాయులు, నాట్యాచార్యులు, ఆస్థాన పండితులుగా కూడా నుండగలరు. ఎలక్ట్రిసిటీ న్యాయవాద వృత్తులలో కొద్దిమంది వుంటారు. వీరికి వివాహానంతరమునందు గానీ యోగదశ ఆరంభం కాదు. 10 లేక 24 సం॥లలో వివాహయోగము కలుగుతుంది. వృత్తిలో శక్తిసామర్థ్యములు కలిగి, బహుముఖ ప్రజ్ఞావంతు లయ్యెదరు. అపజయమును, ఓటమిని సహింపలేని స్వభావము. వీరికి పిత్రార్జిత లాభములు స్వల్పము. కళత్ర, స్త్రీ సంబంధిత లాభములుండగలవు. ఆడువారితో స్నేహపరిచయములుంటవి. స్నేహితులు యోగ్యత గలవాడు, వీరి ఆశయములు ప్రశంసనీయమై యుంటవి. భూ, గృహ, క్షేత్ర వాహన లాభము లుండగలవు. గొప్ప గొప్ప ఇండస్ట్రీలు స్థాపించుట వలన గుర్రపు పందెములు, జూదములు, ఎమ్యూజ్‌మెంటు పార్కులు, ఎగ్జిబిషన్లు మొదలగు వాటివలన గూడా విశేషలాభము లుండగలవు. ప్రత్తి సంబంధించిన వ్యాపారములు బాగా లాభించగలవు. పిచ్చుకలు, పావురములను పెంచుట

యందాసక్తి కలగి వుండును. మిత్ర లాభము, ఆభరణలాభము, అధికార లాభము వుండగలవు. శుక్ర దశలో యోగం, రహస్య, శతృవుల మూలకముగా ధనవ్యయం వుంటుంది. సుఖరోగాదుల వలన, క్రీడల వలస, అలంకారము వలన స్త్రీల అవసరముల కొరకు డబ్బు బాగా ఖర్చు కాగలదు. ధన విషయంలో నిర్లక్షభావం ఎక్కువ. అందువలన కొన్ని కొన్ని సమయాలలో ఆర్థికపరమైన వత్తిడి లెదుర్కోవలసి వుంటుంది. రాజకీయ బాధలు స్వల్పమాత్రంగా నుండగలవు. జూదముల ద్వారా లభించిన ద్రవ్యము దుబారాగా ఖర్చు కాగలదు. పాపబాహుళ్య మైనప్పటికి చివరిలో సద్గతి నందగలరు.

సహజంగా రజోగుణప్రభావం కలిగిన ఈ శుక్ర సంఖ్యా వ్యక్తుల జీవితంలో అనేక కష్టసుఖాల నెదుర్కొని అనుభవం గడిస్తారు. చివరికి తాత్త్వికులుగా మారే అవకాశములు గూడా నున్నవి. దశాప్రభావం బాగా వున్నవారు మహారాజ పదవి నలంకరించి ప్రజాపాలన గూడా చేయగలరు. అయితే వీరి జన్మ సమయానికి ముఖ్యంగా రవి, కుజ, గురుగ్రహాలు శుభ యోగము కలిగి వుండాలి. ఈ 6వ సంఖ్యా జాతకులకు సగటున పై ఫలితములు కలుగుచున్ననూ 15, 24 తేదీల వారికి కొన్ని ప్రత్యేక ఫలితములు కూడా కలగగలవు. 15వ తేదీన జన్మించిన వ్యక్తులు శృంగారము మూర్తీ భవించి యుందురు. వీరు నగ్న స్త్రీ సౌందర్యోపాసకులు, నిరంతర భోగలాలసులు, కరుణాహృదయులు గలవారు. వీరికి ధనవంతులు మనే అహంభావముండగలదు. ఆత్మాభిమానము హెచ్చు. స్త్రీల యందు అధికమైన ప్రేమ, వ్యామోహము కలిగి వుండుట వలన కొన్ని సందర్భములో కష్టనష్టములు కలుగుచుండును. వీరికి వాదన చేయగల నైపుణ్యముండును కానీ, సందర్భోచితముగా నుండును. ఇతర మతాభిలాషగల వారుగా గానీ లేక నాస్తికులుగా గానీ నుండగలరు. కంటికి కనుపించినదే సత్యమని తలంతురు. భౌతికవాదులు, వైద్యశాస్త్రము కరతలామలకము యింకనూ వీరిలో న్యాయశాస్త్రవేత్తలు, రసాయనికి శాస్త్రవేత్తలు, విద్యుత్ మరియు అణుశాస్త్ర వేత్తలు కొందరుండగలరు. కవులు, గాయకులు, నటులు, చిత్రకారులు, ఉపాధ్యాయులు, హరికథలు, పౌరాణికులు గూడా నుండగలరు. ఏ వృత్తిలో నున్నవారైననూ అదృష్టవంతులై ప్రఖ్యాతినందెదరు. 8 లేక 17వ సం॥లందు మార్పు కల్గి అభివృద్ధిలోనికి రాగలరు. ఈ తేదీన పుట్టిన స్త్రీలు మచి అందగత్తెలు.

వీరికి ఈ తేదీ శుభప్రదమైనది. ఇట్టివారు సినీరంగమందు వృత్తి కలిగి విశేష ధనమును, అఖండ కీర్తిని సంపాదించగలరు. కొందరు 42 సం॥ తర్వాత ఆధ్యాత్మికచింతన గల వారై ప్రాపంచిక విషయములకు దూరముగా నుందురు.

24వ తేదీన జన్మించినవారు అన్ని విషయములందును సమర్థత గలవారై యుందురు. వీరు అదృష్టవంతులు సామాన్యంగా ధనవంతుల ఇండ్ల యందు పుట్టుదురు. ఒకవేళ వీరి తల్లిదండ్రులు బీద కుటుంబమునకు చెందినవారైనప్పటికీ వీరు జన్మించిన తదుపరి భాగ్యశాలులు కాగలరు. వీరన్ని రకముల సౌఖ్యములనుభవించువారై సౌందర్యారాధన చేయగలరు. 6వ సం॥ నుండి 15 సం॥ వరకు విద్యా విషయములందు అనుకూలిత కల్గును. వీరికి గాన కవితా జ్యోతిష శిల్పములం దభిరుచి యుండగలదు. వీరు ఉన్నది లేనటుల లేనిది ఉన్నటుల మాట్లాడగల నేర్పరులు. వీరు తమ వాక్సామర్థ్యమువలన గొప్ప గొప్ప పండితులను గూడా పరాభవింపు చుందురు. వీరికి శృత పాండిత్యమే గాని కృషివల్ల వచ్చిన పాండిత్యము వుండదు. వీరు చాలా అందము తెలివితేటలు గలవారు. కొందరు ఈ తేదీ జాతకులకు భార్యపై అనురాగము తక్కువ. ఇతర స్త్రీలయం దపార వ్యామోహము కలిగి వారి అనుగ్రహమునకై అనేక ప్రయత్నము లొనర్చు చుందురు. స్త్రీలకుపకారమగు పనులు చేయుచూ సంచరించెదరు. వీరిలో కొందరికి వితంతు వివాహము లుండగలవు. ఇంకను వీరిలో సాముద్రిక శాస్త్రవేత్తలు, జ్యోతిష్కులు, మెస్మరిజం, గారడీ చేయువారు గూడా నుండగలరు. విద్యుచ్ఛక్తి ఇంజనీర్లు, ప్లీడర్లు గూడా వుందురు. మొదట న్యాయవాద వృత్తిలోనుండి పిమ్మట జడ్జీలుగానూ, మేజిస్ట్రేట్‌గానూ మారి ధనకీర్తి ప్రతిష్ఠలు సంపాదించెడివారు కూడా వీరిలో నుండగలరు. హరికథకులు, ఎడిటర్లు జర్నలిస్టు, హోమియో డాక్టర్లు, **R.M.P.** లు గూడా ఈ 24వ తేదిన పుట్టిన వారిలో నుందురు. తత్త్వ స్వరూపమైన ఈ సంఖ్యాజాతకులు కొందరు. స్త్రీ దేవతోపాసనాపరులై ప్రావీణ్యత నొందగలరు. శ్రీ విక్టోరియా మహారాణిలాంటి రాజయోగ జాతకులు కూడా ఈ 24వ తేదీన పుట్టియున్నారు.

సృష్టిలో ఈ 6వ సంఖ్య యోగశక్తి సమన్వితమైనది. రజోగుణ ప్రధానమైననూ, సత్త్వ, తమోగుణములకు మధ్యస్థమై ఆజ్ఞాచక్రాంతం వర్తినియైన యోగమాయారూపమైన ఈ సంఖ్య చాలా ఉత్తమమైనది. 15వ సంఖ్య ధర్మార్థ

కామమోక్షములకు కారణమైన పంచదశీమంత్ర సంజ్ఞితమైన చిచ్ఛక్తి స్వరూపమై విలసిల్లుచున్నది. 24వ సంఖ్య సర్వార్థ సాధన సంపత్తికి హేతువైన గాయత్రీ బ్రహ్మవిద్యామంత్రాక్షరసంజ్ఞ కలిగి భాసించుచున్నది. ఇట్టి పరదేవతాతత్త్వము నిబిడీకృతమైన శుక్ర సంఖ్యా వ్యక్తులు ప్రపంచము నందలి సర్వ విషయములను గ్రహింపగలవారై సకల భోగభాగ్య సుఖసాధన సంపత్తులు కలిగి వుంటారనటం సందేహమేమీ యుండదు. కానీ కర్మయొక్క సుఖదుఃఖ రూపమైన ఫలమును భావింపక యెవ్వరికినీ తప్పదుగాదా? అందువలన తమోగుణ ప్రధాన గ్రహ సంబంధము జన్మకాలమందు శుక్రునికి కల్గినచో అశుభఫలాధిక్యతను, సత్యగుణ ప్రధాన గ్రహ సంబంధిత శుక్రునిచే శుభాధిక ఫలానుభవమును జీవులు పొందుచున్నారు. ఈ శుక్ర సంఖ్యా జాతకుల విషయంలో ముఖ్యంగా రవి, చంద్ర, గురు, కుజ, గ్రహములు శుభత్వం కలిగి వుండాలి. అలా వున్నప్పుడు మేష, వృషభ, మిథున, కర్కాటక లగ్నములు కలిగిన 6వ సంఖ్యా వ్యక్తులు జీవితం మొదటి భాగంలోనూ సింహ, కన్యా, తుల, వృశ్చిక లగ్నములు గలవారు, మధ్య వయసునందు, ధను, మకర, కుంభ మీనలగ్న జాతకులు జీవితం ఉత్తరార్థంలోనూ అనగా చివరి వయసునందును ఈ చెప్పబడిన సకల ఫలితాలనూ నిస్సంశయంగా పొందుగలుగుతారు. పై గ్రహములు బలహీను లైనప్పుడు కూడా పైన ఉదహరించిన విధముగానే ఆయా కాలము లందు శుభాధిక ఫలితాలు కలుగుతవి.

## స్త్రీ జాతక లక్షణము :

6, 15, 24 తేదీలలో జన్మించిన స్త్రీలు సమమైన ఎత్తు కలిగి కోలగా గానీ, గుండ్రంగా గానీ అందమైన ముఖము కలిగి వుంటారు. విశాలమైన నుదురు, గుండ్రంగా వుండి మెరిసే కళ్ళు, నునుపుగల చెక్కిళ్ళు, ఎర్రని పెదవులు, అందు క్రింది పెదవి కొంచెం పెద్దదిగానూ వుండి చూపరుల కాకర్షణీయంగా కనిపిస్తుంటారు. భుజములు, మెడ, గుండ్రముగా నుంటవి. వీరి చూపులలో ఏ భావము గోచరించదు. ఛాతీ విశాలమై ఎత్తుగా వుంటుంది. వీరికి యెక్కవమంది స్నేహితులుంటారు. లలిత కళలందు ప్రీతి. వీరి భర్త గూడా చాలా సౌందర్యవంతుడు కావాలనే కోరిక కలిగి వుంటారు. ఈ సంఖ్య

వారికి మానసిక శ్రమ అధికంగా వుంటుంది. ముఖావంగా మాట్లాడుతారు. యోచనశక్తి విశేషం. 24వ తేదీన పుట్టిన వారు గొప్ప రాణింపు నందగలరు.

**విద్యారంగము:** లలితకళ లన్నింటియందు అభిమానము, రాణింపు వుంటుంది. అన్ని తరహా విద్యలు వీరికి సులభసాధ్యంగానే వుంటవి. ముఖ్యంగా భౌతిక, రసాయనిక శాస్త్రాలు; వైద్య, సంగీత, ఇంజనీరింగ్ విద్యలలో ప్రావీణ్యత సంపాదిస్తారు. వీరికి 7,16, 25 సం॥ విద్యా విఘ్నము లుంటవి. 10, 13, 14, 15, 19, 22, 23, 32 సం॥లలో విద్యాభివృద్ధి; 15, 24 సం॥ విద్యా విజయం కలుగుతుంది.

**ఆరోగ్యము** : ఊపిరితిత్తులు, హృదయము, ముక్కు, తలవీటికి సంబంధించిన వ్యాధులు కలిగే ప్రమాదమున్నది. శారీరక శ్రమను సహించలేరు. వీటిరి సంబంధించిన వ్యాధు లండగలవు. 15, 24, 33, 42, 51, 60, 69 సం॥ ఆరోగ్యం బాగుండదు.

**ఉద్యోగము** : 24 లేక 33 సం॥ నుండి యోగదశ ప్రారంభిస్తుంది. కొందరికి పుట్టిన 6వ మాసము నుండే యోగం పడుతుంది. 7, 16, 23, 32, 38, 39, 43, 51 సం॥ వృత్తిరీత్యా మంచివికావు. 15, 17, 24, 33, 42, 51, 61, 69 సం॥ అనుకూలమైనవి. యోగింపగలవు. వీరికి అన్ని లలితకళలను సంబంధించిన వృత్తులు ముఖ్యమైనవి రాణింపగలవు.

**ధనము** : వివాహానంతరమే ధన సంపాదన బాగుండును. స్వార్జితము, పిత్రార్జితము, స్త్రీ మూలక ఆస్థి వీరి కుండును. 19, 20, 28, 34, 37, 40, 43, 52, 61 సం॥లలో అధిక వ్యయం జరుగుతుంది. 15, 24, 33, 35, 44, 50, 51, 53, 62 సం॥లలో విశేష ధనలాభము లుంటవి.

# 7 వ సంఖ్య

# కేతువు



ఛాయా గ్రహముగా ప్రసిద్ధిజెంది జ్యోతిశ్శాస్త్రమునందు రవాదులతో పాటు ప్రత్యేక గ్రహ స్థానమును కలిగిన కేతువు 7వ నెంబరు గల వ్యక్తులకు ఫలప్రధాత. అదృష్టమొనగు గ్రహము. జన్మ సమయములందీ కేతువు శుభ గ్రహ దృగ్యోగాది సంబంధములు పొందిన యెడల విశేష శుభ ఫలితముల నివ్వగలడు. నిశిరాత్రియందు ఉత్పాత కాలములందు జన్మించి వారికి కేతు బలంగా బాగా వుంటుంది. 7, 16, 25 తేదీలలో జన్మించి కేతు సంఖ్యా వ్యక్తులు స్వేచ్ఛాజీవితమును గోరుచూ అన్ని విసక్ష్మీములందునూ తమంతట తాము స్వేచ్ఛగా ప్రవర్తించువారై అన్ని విషయములందునూ తమంతట తాము స్వేచ్ఛగా ప్రవర్తించువారై యుందురు. శాంత స్వభావము గంభీర మైనవారు. వీరు తమ జీవన విధానములందు మార్పును గోరుచుందురు. సహజమైన తెలివితేటలు కల్గి ప్రపంచానుభవము మిక్కుటముగా కలిగి వుండెదరు. వీరికి మానసిక బలము తక్కువ. అందువలన ఇతరుల మీద ఆధారపడి వుండగలరు. బహుదేశ సంచారము అనేక గ్రంథ పఠనము గావించి విశేషమైన లోకజ్ఞానము గలవారై యుందురు.

ఈ కేతుసంఖ్య గలవారు సమమైన ఎత్తు లావు కలిగి గానీ లేక ఊబ శరీరం గాని కలిగి వుంటారు. ఎత్తైన గుండ్రని చెక్కిళ్ళు, విశాలమైన నుదురు, పెద్ద లేక చిన్న కళ్ళు, తిన్నని ముక్కు, అందమైన పలువరుస, సమానమైన చెవులు కలిగి వుంటారు. వీరి ఆకార విశేషాదులలో ఒక ప్రత్యేకత బాగా కనిపిస్తుంది. కొందరు మరుగుజ్జులై వికృతాకారంగా జన్మించెదరు. వీరికి

అమావాస్య పౌర్ణమిలకు ముందు రోజులలో మంచిమంచి ఆలోచనలు కలుగుతుంటవి. వీరి తరుల కొరకు శ్రమపడతారు. ప్రతి విసయమునందు విమర్శనాదృష్టి కలిగి వుంటారు. ఆకస్మిక ప్రయాణములు చేయుట వీరికి తటస్థింపు చుండును. శాస్త్ర సంబంధితమైన విషయము లందాసక్తి మెండు. జ్ఞాపకశక్తి, సూక్ష్మమైన ఇంద్రియ పరిజ్ఞానము, వైరాగ్య చింతన వీరి కుండగలవు. విద్యా విషయము లందు ఆసక్తి తక్కువగా వుంటుంది. ఆస్థిరమైన తలంపులు కలుగుచుండును. వీరివద్ద గొప్ప ఆకర్షణ శక్తి వుండి ఎటువంటివారినైనా ఆకర్షిపంగలరు. మంత్రతంత్రములందు ప్రవేశముండగలదు. పాండిత్య ప్రకర్ష లేకపోయిన భవిష్యత్ విషయములు వీరికి గోచరమగుచుండగలవు.

7వ సంఖ్య కాగలిగిన జాతకులు తమోగుణప్రధానం గలవారై ప్రతి చిన్న విషయమునకు చిరచిరలాడు స్వభావం కలిగి వుంటారు. వీరి తోటి మెలగటం చాలా కష్టమైన పని. వీరి స్నేహం కత్తిమీద సాము లాంటిది. వీరికి సముద్ర తీరప్రాంతీఆలు, జలాశయాలు, కాలువలు, నదీ తీరాలు ఎక్కువ అనుకూలంగా వుంటవి. చర్మ సంబంధమైన బాధలు కలవారగుదురు. వీరికి ధనభావం అస్తవ్యస్థంగా వుండి ఆర్థిక ఇబ్బందులకు లోనగుచుందురు. కొందరికి పితామహుల తాలూకు ఆస్థి సంక్రమించి ధనవంతులయ్యేదరు. ధనసంపాదనయందు తగు శ్రద్ధ చూపక నిర్లిప్తతతో నుండెదరు. వీరు ఆలోచించి తూచి మాట్లాడెదరు. వీరి మాటలు కొంచెం కటువుగానూ, యితరులకు బాధ కలిగించే విధంగానూ వుంటవి. వీరికి మిశ్రమాహారము నందిష్టత, భోజనమైన పిదప ఏ పనియు చేయజాలరు. ఆహారము స్వల్పమైననూ పుష్టిగల పదార్థములను భుజించెదరు. మత్తు పదార్థ సేవనములుండును. సోదర వృద్ధి కల్గి యుందురు. అన్నదమ్ములు వీరి మాటలు మన్నించువారై యుండగలరు. వీరి సహాయములు వారి కుండగలవు. వీరోచిత భావములు, సాహస కృత్యాచరణము తలవని తలంపుగా తటస్థి పుచుండును. మాతృభావ ఫలితములను చాలవరకు పొందగలరు. తల్లిదండ్రుల ప్రేమ అప్యాయతలను జూరగొందురు. వీరికి విద్యలలో తరచూ విఘ్నములు తటస్థించుచుండగలవు. జ్యోతిషము, వేదాంతము, శాస్త్రములు సనాతన విద్యలు చురుకుగా రాగలవు. కొందరు ఇంగ్లీషు విద్యయం దనమాన ప్రతిభావంతు లయ్యేదరు. గృహయోగమున్న భూయోగము, భూయోగమున్న వారికి గృహయోగము వుండదు. స్థలములు కొనుట, లాభమునకు అమ్ముట చేయుచుందురు. (లఘు) వాహన యోగము గలదు. వినయ విధేయతలకు వీరికి పెట్టిన పేరు కానీ

తమకు గిట్టని వారియందు గూడా విధేయతగా నుండి సమయం కుదిరినప్పుడు పాములాగా కాటువేయు స్వభావం కలిగి వుంటారు. బుద్ధిబలం ఎక్కువగా వుంటుంది. అయినా స్థిరత్వం లేకపోవటం వలన రాణింపునకు రాదు. వీరి మనో గత భావాలు ఆశ్చర్యంగానూ, అనూహ్యంగానూ వుంటవి. ముందు స్వార్థ దృష్టి పెట్టుకొని ప్రస్తుతంలో త్యాగం చేస్తుంటారు. సంతాన దోషములుంటవి. స్వల్ప సంతానము, దైవభక్తి హెచ్చు. వీరిలో కొందరు కామ్యము కొరకు మంత్రతంత్ర సాధనలు చేయుట, ఇంద్రజాల సమ్మోహనాది శక్తులను సాధించుట జరుగును. మరికొందరు పరసాధన కొరకు యోగాభ్యాస మొనర్చి వేదాంతులుగను, సన్యాసులుగానూ మారుట జరుగును. వీరికి శతృసముదాయము అధికంగా వుంటుంది. వీరిని చూచి ఓర్వలేనివారు ఈర్ష్యా ద్వేషాలతో అకారణ విరోధాలు కల్పించుకుంటారు. వృత్తిరీత్యా కొందరు శత్రవులు కాగలరు. ఋణరోగ బాధలు తప్పవు. అంతః శత్రువుల విషయంలో జాగ్రత్తగా మసలుకోవాలి.

వీరి కళత్రభావం దోషపూరితమైనది. ఎక్కువగా యిట్టి జాతకులకు ఇష్టము లేని బలవంతపు వివాహాలు జరుగుతుంటవి. అందువలన దాంపత్య జీవితంలో సుఖశాంతులుండవు. కొందరి విషయంలో భార్యా భర్తలకు నిత్య కలహము లుంటవి. కొందరికి వ్యభిచార యోగములు కలుగవచ్చును. భార్యను వదలివేసి విడాకులు పుచ్చుకొనుట, భార్య వుండగానే మరొక స్త్రీని వివాహమాడుట భార్యతో కాపురము చేయుచూనే సంసార సుఖమునకు దూరముగా నుండుట కొందరికి సంభవింపగలదు. కేతుబలం దోషప్రాబల్యము నందినప్పుడు కొందరు తమ భార్యలను సంతృప్తిపరచ లేని కారణంగా వారి కళత్రమును అన్య పురుషులతో లేచిపోవుట గూడా జరుగగలదు. కొందరు శీలవతియైన భార్యను అనుమానించి, హింసిస్తూ వారిని ఎచ్చటికీ కదలనీయరు. వీరికి సుమారు 55-60 సం॥ల ఆయుర్దాయము వుంటుంది. కానీ ముఖ్యంగా 17 సం॥ 35 సం॥ లోనూ ప్రాణ గండములున్నవి. జాతకంలో శని, చంద్రులు బలంగా వుంటే తప్పిపోతవి. వాత ప్రకోపము, హృద్రోగమే, చర్మమునకు, సంబంధించిన వ్యాధులు బాధింపగలవు. ముఖ్యంగా ఈ జాతకులకు చంద్ర, శని, బుధులు, శుభ బలాధిశులై వున్న యెడల అన్ని దోషములు పరిహారమై ఆరోగ్య ఐశ్వర్య సంపత్తి చేకూరుతుంది. వీరికి పిత్రార్జితమైన భాగ్యము స్వల్పము. తండ్రి యందు భయభక్తులు కలిగి వుండెదరు. పితృవాత్సల్యమునకు పాత్రులయ్యెదరు. ప్రారంభ జీవితం పోరాట కరంగా ఉంటుంది. దయాపరత్వం

కొన్ని సమయాలలో వారిచేత విపరీత దానధర్మాలు చేయిస్తుంది. ఇట్టి వారిలో కొందరికి ధార్మిక చింతన, దైవారాదన, యజ్ఞయాగాదులను చేయుట తద్వారా కీర్తిగాంచుట జరుగును. గౌరవా గౌరవములను, కలిమిలేములను గణింపక తాత్త్విక జీవన విధానానికి కలవాటు పడెదరు. కొందరు జాతకులు ప్రాపంచిక విషయములను రోసి సాధువులుగును. సన్యాసులుగగను దేశ సంచార మొనర్తురు. కొందరు బాల్యదశ యందే ఇల్లు విడచి దేశదిమ్మరులు కాగలరు.

వీరికి రాజ్యభావము మిక్కిలి సందేహాస్పదమైనది. వీరి వృత్తి ప్రవృత్తులు ఇవి అని నిర్ణయించుటకు వీరికి 34 సం॥ లేక 26 సం॥ నుండి యోదదశ ప్రారంభింపగలదు. తలవని తలంపుగా వృత్తుల యందు ప్రవేశించుట కల్గును. ముఖ్యంగా యిట్టివారు నావిక, వైద్య, దేవాలయ మత సంబంధీయ శాఖలలో వృత్తులు గలవారై యుంటారు. కొందరు సంస్థాన విద్వాంసులగానూ, శాస్త్రవేత్తలు, పండితులగానూ రాణిస్తారు. మరి కొందరు కవులు, గాయకులుగా నుండగలరు. సముద్ర గర్భ పరిశోధకులు విమాన చోదకులు, అంతరిక్ష, ఖగోళ పరిశోధనకులు గూడా నుండగలరు. మంత్రౌషధ మూలికా ప్రక్రియల ద్వారా జీవించువారు. పాముల నాడించువారు, గారడీ, మెస్మరిజం, ఇంద్రజాలం విద్య లభ్యసించు మొదలగు జీవించు వారు గూడా ఈ సంఖ్యాజాతకులందు వుండగలరు. సర్వసంగ పరిత్యాగు లుగా చెలామణి అవుతూ ప్రజలను పంచించి ధనార్జన చేయువారు కొందరుందురు. ధనివిద్యలు తెలిసినవారు మఠాధిపతులుగా గూడా కొందరుండ గలరు. వీరికి స్నేహ బృందము పరిమితంగా వుంటుంది. కీర్తి, గౌవర మర్యాదలు పొందెదరు. తమ తమ చేతలవలన ధన, మాన, ప్రాణములకు హాని తెచ్చుకొనే వారు గూడా ఇట్టివారిలో నుండగలరు. వీరికి లాభములు సమానంగా వుంటవి. పుణ్యాధికత్యను పొందినా సంచిత ప్రారబ్ధగామి కర్మాధికత్యముల వలన మరుజన్మ వీరికి తప్పదు. పూర్వజన్మలో గోమహిష్యాదులకు బాధలు కలిగించుట వలన ఈ జన్మలో వీరి కనేక కష్టనష్టములు సంప్రాప్తించగలవు. జీవితంలో రెండవ భాగం కొంత అనుకూలత యుండును. ఆర్థికపరమైన ఖర్చు లధికము. ఎంత సంపాదించిననూ డబ్బు కొరత కలిగివుంటారు. స్థిరాస్తులు, సొమ్ములు విక్రయించుట జరుగును. అంతిమ జీవితం బాధాకరంగా మారే అవకాశాలు కొందరికుండును.

సాధారణంగా వీరికి పై ఫలితములు సగటున కల్గుచున్ననూ, 16, 25 తేదీల వారికి ప్రత్యేక ఫలితములు కొన్ని కలుగుచుండును. 16వ తేదీన

జన్మించిన వారు సౌమ్య స్వభావం కలిగి వుంటారు. స్వతంత్రాభిలాష లుండగలవు. కమాధిక ప్రకృతి గలవారు, కామ వ్యాపారములందు విచక్షణా రహితంగా ప్రవర్తిస్తుంటారు. కలసి మెలసి వుండుట వలన ఆకర్షణాశక్తి ఎక్కువ. వీరు పేద కుటుంబములలో జన్మించిననూ ఇతరుల సంపత్తులు పొంది విద్యా వికాసములు సంపాదింతురు. వీరు వేదాంత తత్త్వము గలవారు. ఇతరుల కష్టములను జూచి సహింపలేరు. బంధువుల వలన కష్టనష్టములు సంభవించును. స్నేహితుల వలన గానీ, ఇతరుల వలన గాని జీవించు వారగుదురు. శత్రు రోగ ఋణబాధ లుండగలవు. తరచుగా తలనొప్పివలన బాధపడుతుంటారు. చిన్న కష్టము కలిగినా కూడా కలత జెందెదరు. వీరికి ప్రాణభయ మధికము. వీరికి 11వ సం॥ విద్యా నష్టం కలిగి తిరిగి 17 సం॥ తర్వాత గానీ విద్యకు రాణింపు కలుగదు. వీరికి భార్యపై అమితమైన అనురాగము, కొందరు రాజకీయముగా ప్రసిద్ధి జెందదరు. కొందరు దొంగలు, హంతకులు మొదలగు నేరగాళ్ళగా కారాగారముల కేగి అనేక బాధలు పొందెదరు. ఈ 16వ తేదీ వ్యక్తుల జన్మకాలమున మకర లగ్నం తటస్థించిన యెడల భార్య బహు రూపవంతురాలై నప్పటికీ ఆమె యందు ప్రేమ వుండదు. కర్కాటక లగ్నమైనటో రూపవతి కాకున్ననూ, ప్రేమ కలిగి వుందురు. సాధారణంగా వీరు సంస్థానములందు , దివాణములందు, ప్రచ్ఛన్న సేవా సంస్థలందు పని కలిగి వుందురు. ఇంకా వీరిలో కొంద రపారమైన లోకజ్ఞానము కలిగి ప్రజలను వశపరచుకొని ధనార్జన చేయగలరు. నీటి గండము తప్పదు. ప్రతి శాఖ యందు చిన్న ఉద్యోగములు చేయువారు నుండగలరు. గంభీరమైన ఉపన్యాసముల నిత్తురు. 25వ తేదీన పుట్టినవారు ఉష్ణతత్వము కలిగినవారు. మంచి తెలివితేటలు కలిగి వుందురు. ఒంటరి జీవినము నభిలషింపుచుందురు. ధర్మగుణము ఎక్కువ. ధర్మ కార్యములు నెరవేర్చుల వలన తాము నష్టపడెదరు. వేదాంతమునందు, మతపరమైన కర్మ కాండల యందు పరలోక సౌఖ్యము కొరకై యజ్ఞ యాగాదులు సల్పుట యందు అభిలాష గలవారై యుందురు. యోగ్యవతి అయిన భార్య, మంచి సంతానము కలిగియుందురు. వీరికి ఆంగ్లభాషతో బాటుగా ఇతర భాషా పాండిత్య ముండగలదు. కవిత్వము తెలిసి యుండును. కొన్ని సమయములలో పట్టరాని ఆవేశము వలన తెలివి తప్పి ప్రవర్తించగలరు. ఆరోగ్యం బాగుండదు. మేహ సంబంధమైన జాడ్యము లుండగలవు. ఇట్టివారు ఏ కొంచెము మానసిక శారీరక బాధ సంబంధించి నప్పటికీ ఆత్మహత్య చేసుకొనెదనని బెదిరస్తూంటారు. కొందరు విజ్ఞానవంతులు గానూ, కొందరు వ్యభిచారులుగానూ నుండెదరు. వీరికి 25 సం॥ దాటిన

గానీ యోగం ప్రారంభము కాదు. 51వ సం॥ ఆకస్మాద్ధన లాభము కలుగును. కొందరు దేవి పూజలు గావించి ఉపాసనా బలము సంపాదింతురు. దానివలన ధనార్జన చేయుదురు. చాలా కాలము కృషి సల్పుట వలన కానీ "పజిలు" మొదలగు వాటియందు లాభము కలుగదు. వీరికి లాటరీలలో కొంతవరకు అనుకూలత వుండగలదు.

## స్త్రీ జాతక లక్షణము :

ఈ 7వ సంఖ్య గల స్త్రీ జాతకులకు పురుషులకు వలెనే అన్ని ఫలితములు నుండగలవు. సన్నగా నుండెదరు. కచ్చిత మనస్తత్వం, దొంగబుద్ధి కొందరి కుండగలదు. వీరిలో గర్భదరిద్రులుగా గానీ లేక అఖండ ఐశ్వరములు గలవారుగా గానీ నుందురు.

**విద్యారంగము:** వీరి కనేక రకాల విద్యలోనూ ప్రవేశము వుండవచ్చును. 12, 21, 30 సం॥లలో విద్యావిఘ్నములు లుంటవి. 11, 16, 20, 26, 34 సం॥లలో విద్యాజయము కలుగగలదు.

**ఆరోగ్యము** : ఉష్ణాధిక్యత, మేహము కలిగి వుంటారు. ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్త అవసరం. 7, 21 సం॥లలో గండ దోషములు; 26, 35, 44 సం॥లలో అనారోగ్య లక్షణములు వుంటవి.

**ఉద్యోగము** : అన్ని రంగములందు వీరు వృత్తులు కలిగి యుందురు. 25 లేక 34 సం॥లలో యోగము ప్రారంభం కాగలదు. 16, 15, 34, 43, 52, 70వ సంవత్సరము మరుయు 5, 10, 14, 19, 23, 28, 32, 36, 37, 43, 63, 64, 73 సం॥ శుభప్రదమైనవి. అన్ని రంగాలలోను వృద్ధి జయం కలుగగలవు.

**ధనము** : వీరికి తలవని తలంపుగా ధనలాభము లుండగలవు. స్వార్జిత ధనార్జన ఆస్థులు అమ్ముట వలన వంట చెఱకు, తోటలు మొదలగు వాటివలన ధన రాబడి యుండగలదు. 16, 20, 25, 29, 38, 43, 52, 61, 70ం సం॥ ధన ఆదాయం బాగుంటుంది. 17, 26, 38, 44, 53, 62 సం॥లలో ధన నష్టం, చిక్కులు కలిగి వుంటారు.

# 8 వ సంఖ్య

## శని



మానవాళికి ధన భాగ్యములు సూచించువాడు. ఆయువున కధిపతి. కష్టనష్టములకు కారణభూతడైన శనిగ్రహము 8వ నెంబరు గల వారికి అదృష్టము. జన్మసమయమునందు ఈ శనిగ్రహము స్వక్షేత్ర ఉచ్ఛ, మిత్ర క్షేత్రములందు, లగ్నాధిగా త్రికోణ స్థానములందు ఉన్న యెడల విశేష యోగప్రదుడు కాగలడు. హస్తములందు ఈ సంఖ్యా జాతకులకు శని స్థానము శుభ లక్షణములతో నుండగలదు. ఏ నెలయందైనను పౌర్ణమికి అమవాస్యకు మధ్యకాలమున పుట్టిన వారికి శని బలము బాగా ఉంటుంది. ఇంకా దక్షిణాయనము గ్రహయుద్ధ సమయములందు వక్రసిద్ధి కలిగినప్పుడు గూడా శిన విశేష బలప్రదుడు. ఈ 8 సంఖ్య కలిగిన శని వ్యక్తులు పైకి కోప స్వభావులుగా కనుపించిననూ వీరి హృదయము చాలా మంచిది. వీరు స్వశక్తిమీద ఆధారపడి యుండుటేగాక అన్ని విషయము లందును పట్టుదల గలిగి యుందురు. ప్రతి పనియందు, వ్యక్తులయందు లోపముల నెంచు స్వభావముండును. తమ స్వంత విషయముల కంటె ఇతరుల విషయములందు వీరికి శ్రద్ధ ఎక్కువ. వీరు కుటుంబ వ్యవహారము లందు ఎక్కువగా కలుగజేసికొనరు యుక్తి యుక్తముగా మాట్లాడుట, అందిరికీ ఆకారణముగా ద్వేషించుట వీరికి స్వభావమై యుండగలదు. వీరికి విజయములు, విఘ్నములు గూడా అన్నిటియందూ తటస్థింపగలవు. ప్రారంభము నుండి అనేక ఈతిబాధలు,

కష్టముల నెదుర్కొనవలసి యుండును. న్యాయమైన విషయముల కొరకే ఎక్కువగా పాటుపడెదరు. కానీ వీరికి స్వార్థ మెక్కువ. ఒకరి కుపకారము చేయవలెనన్న తమ స్వార్థమును చూచుకొనియే చేసెదరు. ఆటలలో నేర్పరితన ముండగలదు. వీలును బట్టి నిర్భయముగా బొంకుటకు జంకరు. మధ్య మధ్య నమ్మినవారి వలన మోసగింపబడెదరు.

8వ సంఖ్య గలవారికి తేలికగా మారిపోని బలమైన శరీరము వీరి భుజములు చతురస్రాకారముగా వుండి ముందుకు వంగి వుంటవి. చూచు వారలకు కొంచెం గూని వున్నట్లుగా కనుపిస్తారు. పలువరుస ముందుకు వచ్చి వుంటుంది. కండలేని పెద్ద చెక్కిళ్ళు, చిన్నవైన కళ్ళు, పెద్ద చెవులు క్రిందకు వంగి ముక్కుకు అంటి పెట్టుకొని వున్నట్లుండె కనుబొమ్మలు, లోతుకు పోయిన కడుపు, వ్యత్యస్తమైన నడక వీరి కుంటవి. వీరి మనసులో కోరికలు గుఱ్ఱాలవలె పరుగులు తీస్తుంటవి. ఇతరులకు బాధ కలిగేటట్లు మాట్లాడుట, చిలిపిచేష్టలు చేయుట, ప్రతీకారము తీర్చుకొనుట వీరికి సహజ లక్షణములు. తడవ తడవకూ మారని స్థిరమైన భావాలు కలవారు.

వీరికి ధనాభావము బాగానే వుంటుంది. స్వయంకృషితో ధనాన్ని సంపాదించగలరు. కొందరు స్వభావ సిద్ధంగా ధనవంతుల యొక్క కుటుంబము లలో జన్మించువారైతే మరికొందరు ధనవంతుల ఇండ్లకు పెంపకమునకు గానీ, ఇల్లరికమునకు గానీ వెళ్ళి ధనవంతులయ్యేదరు. కొందరికి మధ్య జీవితములో భూగర్భ సంపద లభించగలదు. కొందరికి జూదము, లాటరీలు, గుఱ్ఱపు పందెములు మొ॥ వాటివలన ధనలబ్ధి చేకూరగలదు. కుటుంబ వ్యవహారము లందు అంటీ అంటనట్లు ప్రవర్తిస్తుంటారు. వీరికి కుటుంబ సౌఖ్యము సామాన్యంగా ఉంటుంది. వీరి మాటలు చాలా పెళుసుగాను, నొప్పి కలిగించేవిగాను వుంటవి. వీరికి మత్తు పదార్థము లుపయోగించు అలవాటు వుంటుంది. ఎప్పటికేది లభ్యమైతే దాన్ని తింటుంటారు. వేళకు ఆహారం తినే అలవాటు తక్కువ. భాతృభావము గూడా మంచిదే. కానీ వీరు మొరటుతనము వలన సోదర, సోదరీలు వీరికి దూరంగా వుంటుంటారు. వీరు బలవంతులు, ధైర్యశాలులురు పట్టుదల వస్తే సడలదు. స్నేహితులెక్కువగా వుండగలరు.

మాతృభావము నందు కొలది దోషము లున్నవి. వీరికి పూర్తి మాతృ సౌఖ్యము లభించదు. కొందరికి చిన్నతనమందే మాతృవియోగము

తటస్థించును. బాల్యములో విద్యా విఘ్నములు కలిగిననూ హూణవిద్యతో నిష్ణాతులయ్యెదరు. వ్యాకరణ రసాయన శాస్త్రములు, ఇంజనీరింగ్, సాంకేతిక విద్యలు బాగా రాగలవు. వాహనములను నడుపుటయందు నేర్పరులు, ఎల్లప్పుడు వాహనములపై తిరుగగలరు. మధ్య జీవితంలో గృహక్షేత్రాభివృద్ధి కలుగుతుంది. ప్రారంభ జీవితం కష్టాలతో కూడి వున్నా మధ్య వయసు నుంచి అభివృద్ధి కలిగి సుఖశాంతులు లభించగలవు. వీరికి సంతాన విషయంలో దోష ప్రాబల్యం బాగా వుంది. సంతాన నష్టములు గానీ లేక అంగవైకల్యాది లోపభూయిష్టమైన సంతతి కలుగుటగానీ వుంటుంది. వీరి సంతానం అందరిలో ఏ ఒక్కరికైనా ఏదో ఒక లోపం కనుపిస్తుంది. వీరికి దైవంపై విశ్వాసం. కానీ పైకి మాత్రం మిధ్యావాదం చేస్తుంటారు. వేదాంత విషయాల యందాసక్తి మెండు బుద్ధిబలం, కండబలం కలిగి వుందురు. వీరి మానసిక పరిస్థితి కొన్ని సమయములందు కోమలముగను, మరికొన్ని వేళలందు క్రౌర్యము, కఠినముగానూ మారుచుండును. మంత్ర శాస్త్రము, ఓషధీ శాస్త్రమునందు విశ్వాస మెక్కువ. పరిశోధనల యందాసక్తి ఎక్కువ. వీరిలో కొందరికి దైవంపైని, మోక్షమార్గముల పైని దృష్టి మరలి ఆ వ్యాసాంగమునందే కాలము గడుపుచుందురు. శత్రుభావంతో వీరికి శత్రు వర్గము అధికంగానే వుంటుంది. తగవులలోనూ, తీర్పులలోనూ బలంగల అధిక సంఖ్యాకులను తిరస్కరించి, బలహీనులైన స్వల్ప సంఖ్యాకులవైపు మాట్లాడుతారు. దానివలన అందరికీ విరోధులవుతారు. రహస్య శత్రు సముదాయ ముండగలదు. ఎవరు శత్రువులో ఎవరు మిత్రులో నిర్ణయించుకోలేరు. అందరినీ ఒకే విధంగా చూడటం వలన మిత్రులు గూడా వీరిని వదలివేయటం సంభవిస్తుంది. ఋణములు చేయుట; వాటికి సంబంధించిన బాధలు, కలుగుతవి. ఊపిరితిత్తులు, గొంతు గుండె, మూత్రకోశము, కీళ్ళ వాతము, పక్షవాతము, విరేచనములు వీటికి సంబంధించిన రోగముల వలన బాధలు కలుగుతవి. మాటలతో విరోధాన్ని, మనసుతో మంచినీ పొందుతారు.

కళత్రభావము మధ్యస్థంగా వుంటుంది. వీరికి వివాహం బాగా ఆలస్యంగా కాగలదు. చిన్నతనంలో జరిగే వివాహాలు అంత మంచివికావు. భార్యభర్తలకు అన్యోన్యత బాగున్నా మధ్య మధ్యలో తత్త్వలు భేదించి అభిప్రాయములు కలువక తగాదా పడుతుంటారు. వీరు వీరి భార్యలను వదలి వెళ్ళిపోగలమని బెదిరిస్తూంటారు. వీరి దాంపత్య జీవితం కొన్నాళ్ళు

శుక్లపక్షంగానూ, కొన్నాళ్ళు కృష్ణపక్షంగానూ వుంటుంది. వీరి భార్యకు సర్దుకుని సరిపెట్టుకుపోయే స్వభావముండదు. పిల్లలు పైకి వచ్చిన తర్వాత భర్తను నిరాదరిస్తుంది. ఆమె పద్ధతుల కనుగుణ్యంగా వీరు ప్రవర్తించరు. వీరి ప్రవర్తన లోక సహజమే అయినా ఆమెకు విడ్డూరంగానూ, అయిష్టంగానూ వుంటుంది. ఏది ఏమైనప్పటికీ దాంపత్య జీవితంలో ఎడబాటు వుండదు. సుమారు 26 లేక 35 సం॥ ప్రాంతంలో వివాహము కాగలదు. ప్రారంభంలో దంపతులు చాలా అన్యోన్యంగా వుంటారు. భర్తయొక్క యిబ్బందులను గుర్తించకుండా మీ భార్య దుబారా ఖర్చులు చేస్తుంటారు. ఈ నెంబరు గల స్త్రీలు భర్తయొక్క కష్టసుఖాలలో పాలుపంచుకొని భర్తమాట ప్రకారం నడుచుకొంటూ తమ సర్వస్వం కొరకు భర్త త్యాగం చేస్తాడు.

వీరికి సుమారు 71 సం॥ పైన ఆయుర్ధాయ ముంటుంది. బాల్యంలో అరిష్టములు కొన్ని కలవు. 17, 26, 35, 44 సం॥లలో గండము లుంటవి. వీరిలో కొందరు చిన్నతనంలోనే 8వ సం॥ ప్రాంతంలో తప్పిపోయి నీచవృత్తుల నవలంభింపగలరు. కొందరు పెంపకమునకు వెళ్ళి భోగ భాగ్యములు పొందగలరు. వీరికి పిత్రార్జితమైన ఆస్థినష్టము గలదు. వీరి తండ్రి దీర్ఘాయుర్ధాయము గలవాడు గానీ, వీరికి బాల్యమందే గతించువాడు గానీ అయియుండును. ధర్మములు ధర్మకార్యచరణాసక్తి స్వల్పంగా వుంటవి. కొందరు అఖండ కీర్తి గౌరవాలు గలవారైతే మరికొందరు అప్రతిష్ఠపాలై గౌరహీనులు కాగలరు. సముద్ర ప్రయాణములం దభిలాష యుండును. దైవచింతన, యోగభ్యాసమునకు సంబంచిన విషయములే వచ్చుచుండును. మందులు, మంత్రౌషధముల మూలకముగా కొందరికి మతిస్థిమిత ముండదు. జీవితంలో ఏదో పోగొట్టుకున్న వారివలె కనుపింతురా జన్మస్థితి గ్రహస్థితిబట్టి కొందరు అధికారము, దర్పమూ కలిగి సంఘంలో గొప్పవారుగా పేరు ప్రఖ్యాతుల నంది. కీర్తిని గౌరవాన్ని కలిగి భోగభాగ్యముల ననుభవింపగలరు. వీరికి 36 సం॥ నుండి యోగదశ ప్రారంభిస్తుంది. 44వ సం॥ నుండి వృత్తి వ్యాపారాదులలో అభివృద్ధి కలుగుతుంది. సామాన్యంగా ఈ సంఖ్య గలవారికి అన్ని రకముల ఇంజనులు నడపుట, భారీ కర్మగారములను నిర్వహించుట; బొగ్గగనులు, నూనె నిక్షేపములు, వస్త్రపరిశ్రమలు, ఖాద్యతైలములు, రసవస్తువుల తయారీలాంటి వాటిలో వృత్తులు కలిగి వుంటారు. కొందరు జడ్జీలు, పోలీసుశాఖ, మిలటరీ, వస్తాదులు, వ్యవసాయశాఖ, పురావస్తుశాఖ, అటవీశాఖ

మొ॥ వాటిలో ఉద్యోగం కలవారగుదురు. ఇంకా ఈ సంఖ్య గలవారు నటులు, వ్యాపరము, లోహవస్తువులు, ప్రభుత్వోద్యోగము, గనులు మొదలగు వాటికి సంబంధించిన వివిధ వృత్తులు గలవారై వుందురు. వీరికి జయాపజయములు సమానంగా తారసిల్లు తుంటవి. ప్రభుత్వ వ్యవహారములందు వీరు కార్య సాధకులు. కార్మిక వర్గ నాయకులై పై అధికారుల కోపమునకు గురికాగలరు. వీరికి నిర్జన ప్రదేశములందు సంచారము లుండును. వీరి జీవితంలో లాభాలాభములు సమానంగా వుంటవి. అన్నదమ్ములవలన అపకారం జరుగగలదు. కొందరికి సవతితల్లి ప్రాప్తించును. ఋణబాధల విముక్తి కొరకు స్థిరాస్థుల విక్రయించెదరు. సంఘంలో పరపతి వుంటుంది. తీర్థయాత్రలకన్నా పరిశోధనల కోసం దేశారణ్య పర్వత సంచారం వుంటుంది. ఏదో స్నేహ పరిచయాలు సంభవిస్తవి. ధనవ్యయం చాలా దూబారాగా వుంటుంది. ఏదో వస్తుందని ముందు తమవద్ద నున్న ద్రవ్యం ఖర్చుచేస్తాడు. చివరికి ఆశించిన ధనం సమయానికి లభించక ఆర్థిక ఇబ్బందులకు లోనవుతారు. చివరికి వయసులో తనదంటూ ఏమీ మిగలదు. సంతానంపై ఆధారపడవలసి వుంటుంది. ఆశయములకొరకు, రోగముల కొరకు, కుటుంబ ఖర్చులకొరకు, బలహీనతల కొరకు, అధికవడ్డీల కొరకు వీరి ధనభాగ్యములు తరిగిపోతవి. ప్రభుత్వ ద్రవ్యం వీరికి లభించినా సక్రమంగా వినియోగించుకోలేరు. బాధలను, కష్టాలను కావాలని తెచ్చి పెట్టుకుంటారు.

వీరు సహజంగా తమోగుణ ప్రధానులై వుంటారు. జీవితం పోరాటకంగా సాగినా అభివృద్ధి వచ్చే అవకాశముంది. సగటున పై ఫలితమూ లీ సంఖ్య గలవారికి కల్గుచున్ననూ, 17, 26 తేదీల వారికి కొన్ని ప్రత్యేక ఫలితములు కల్గుచుండును. 17వ తేదీన జన్మించినవాదిరి గంభీర స్వభావులు. వీరి మనః ప్రవృత్తి ఎవ్వరికీ అర్థము కాదు. వీరి హృదయము పుష్పమువలె సున్నితమగును. రాయివలె కఠినముగను నుండును. శరీర బలము కలిగి వీరోచిత కృత్యములు చేయుట వీరికి సరదా. క్రీడలయం దారితేరుదురు తమకన్నా గొప్పవారు లేరని డాంబికములు పలుకుచూ అపహాస్యములకు లొనగుదురు. సామాన్యముగా నిట్టివారు ఆస్థి గల వారగుదురు. ఇతర పండితులను ద్వేషించుచుందురు. కొందరికి  చిన్న తనమందే మాతృ నష్టము జరుగును. ఆంగ్ల భాషాద్యయనము గావించి దానివలన జీవించుచుందురు. 14వ తేదీన పుట్టిన వారితో వీరికి విరోధము లుండగలవు. ఇతరుల కార్యములపై తిరుగుతూ

తమ పనులు గూడా పూర్తి చేసికొనుచుందురు. 24వ సం॥ నుండి వృత్తులు అనుకూలించును. వీరిలో చాలా మందికి సంతాన నష్టము లుండగలవు. సుమారు 62 సం॥ ఆయుర్దాయ ముండగలదు. వీరిలో పోలీస్, రిజిస్ట్రేషన్, పోస్టల్ శాఖలలో నుద్యోగము చేయువా రెక్కువమంది యుందురు. వీరికి విద్య వలననే జీవన వృత్తి సంభంచును. కొందరు ఎడిటర్లుగాను, ముద్రాపకులు, మోటార్లు ఇంజనీర్లు చేయువారు, ఇనుము వర్తకులుగా నుండగలరు. కొందరు సాంప్రదాయ సిద్ధమైన పూర్వాచార పరాయణుల ఇండ్లయందు జన్మించి మత సంబంధమైన విద్యలు నేర్తురు. వేదాధ్యయనము, సంస్కృతము, వ్యాకరణము, జ్యోతషము, కవిత్వము మొ॥ విద్యలలో రాణించెదరు. కొందరు శుద్ధశోత్రియలై యజ్ఞయాగాదికములను జేసి పేరు గడించెదరు. వీరిలో సాయంకాలమున జన్మించిననారు డాక్టర్లు కాగలరు. వీరన్య మతములను స్వీకరింతురు. సౌమ్యత్వము, బహు సంతానము కల్గును. పరుల గొప్ప తనమును జూచి సహింపలేని స్వభావము. ఉదయమున జన్మించిన వారు అందము కల్గి వుందురు. సంగీత, సాహిత్యము లందభిమానము కల్గి అన్ని విషయములందును కీర్తి సంపాదించెదరు.

26వ తేదీన పుట్టినవారు ధృడకాయులై ధైర్యము కలవారగుదురు. బాల్యమున విద్య నభ్యసింపక కొంత వయసు కలిగిన తర్వాత విద్య నార్జించెదరు. సాధారణముగా చిన్నతనమందే చెడు అలవాట్లకు లోనగుదురు. కొందరు వ్యభిచారులై నీచస్త్రీల సంపర్కము కలిగి, గుణవతియగు భార్యను విడనాడెదరు. లోహవస్తు నిర్మాణము, రిపేరు చేయుట అన్న వీరికి మక్కువ. 17వ సం॥నందు జీవితంలో మార్పులు కలుగుతవి. 26వ సం॥ నుండి యోగదశ ప్రారంభ మగును. ఈ యోగ ప్రారంభమునకు ముందు ఆస్థి అంతయూ నష్టపడెదరు. శరీరము అనారోగ్యముతో పాడు కాగలదు. వీరిలో అనేకులు ముద్రాధికారము కలిగి ఉచ్ఛస్థితి నందగల మహాపురుష లుండగలరు. కొందరు వైద్యులు, ఇంజినీయర్లు, రిపేరియర్లు, సినిమా వ్యాపారస్తులు, నటులు, డైరెక్టర్ లుండగలరు. కొందరు హారి కథలు, పురాణము, ఉపన్యాసములు, చెప్పగల పండితులై స్వాతిశయముతో నుందురు. సంస్కృత, తెలుగు భాషా పండితులు రైల్వేశాఖలలో నుద్యోగస్థులు గూడా వీరిలో నుండగలరు. వాహన సౌఖ్యము లుండును. అట్టివాని వలన కష్ట నష్టములు కలుగును. వీరియొక్క గుణము మంచిది.

## స్త్రీ జాతక లక్షణము :

8, 17, 26 తేదీలలో జన్మించిన స్త్రీలు ఎప్పుడు చూసినా చింతగానే కనిపిస్తారు. నవ్వుతున్నప్పుడు గూడా వీరి ముఖమందు విచారరేఖలు గోచరిస్తవి. పొడుగుపాటి మెడ, శుష్కించిన సన్నిని దేహము, ఎండి పోయిన పెదవులు, ముందుకు వంగిన భుజాలు ఎండిపోయిన రొమ్ములు, చంచలమైన నేత్రాలు ఎత్తు కల్గిన పై పళ్ళు, కోల ముఖము, నల్లని శిరోజాలు కలిగి వుంటారు. ఆచార వ్యవహారములందు ప్రీతి. వీరికి అందమైన గొప్ప స్నేహితులుంటారు. వీరిలో గల కొన్ని ప్రత్యేక లక్షణములు అందరినీ ఆకర్షిస్తవి. కామప్రకోప మధికము. ఊపిరితిత్తులు, సరాలు, పళ్ళు, చెవులకు సంబంధించిన వ్యాధుల వలన బాధలుంటవి.

**విద్యారంగము:** వీరికి 9, 18, 27, 36 సం॥లలో విఘ్నము లుంటవి. 17, 24, 26, 35 సం॥లలో విద్యాజయం కలుగుతుంది. సాంకేతిక విద్యలు, ఇండ్రస్టీయల్ ట్రైనింగులు, ఇంజనీరింగు విద్యలలో రాణింపు కలదు.

**ఆరోగ్యము** : వాత సంబంధిత వ్యాధులు, క్షయ, ఉబ్బసం, కేన్సర్ లాంటి భయంకర వ్యాధులు పీడించగలవు. 17, 26, 27, 35, 36, 44, 53, 62, 71 సం॥లు అనారోగ్య ప్రదము, 35, 44 సం॥లు గండములున్నవి.

**ఉద్యోగము** : 26 లేక 31, 37 సం॥లలో వృత్తి ఏర్పడును. 44 సం॥ నుంచి సంపాదన బాగుండగలదు. 17, 26, 44, 49 సం॥లలో ఉద్యోగాభివృద్ధి కలదు. 15, 23, 24, 32, 33, 42, 51, 70 సం॥ అనుకూలంగా వుంటవి. 18, 27, 36, 45, 54, 63 సం॥ మంచివి కావు.

**ధనము** : వీరికి తలవని తలంపుగా ధనలాభము లుంటవి. ఇతరుల ఆస్థిని, ధనాన్ని అనుభవింపగలరు. 25వ సం॥మున స్థిరాస్థిలో మార్పు లుండగలవు. 8, 17, 26, 35, 44, 27, 49, 53, 62, 71 సం॥లలో ధనలాభము లుంటవి. 9, 18, 36, 45, 54, 63. 72 సం॥రములో ఖర్చు లధికము.



# 9 వ సంఖ్య

# కుజుడు

గ్రహములన్నింటియందు చెప్పుకోదగిన ప్రత్యేకత గలవాడు చాలా తీక్ష్ణమైన స్వభావము కలిగి శని తర్వాత పాపాధికృత యెక్కువగా కలిగిన వాడునైన కుజగ్రహము 9వ నెంబరు గల వ్యక్తులకు అదృష్ట ప్రదుడు. జన్మ సమయములందు స్వకీయ, ఉచ్ఛ, మిత్ర, క్షేత్రములందు, నీచక్షేత్రము నందు గల ద్వితీయ ద్రేక్కాణము నందు, లాభ భావమందు వున్న ఎడల యోగప్రదుడు కాగలదు. వీరి హస్తము లందు కుజస్థానములు మూడూ ఉచ్ఛ నీచలు లేక సమముగా వుండి, మంచి రేఖలు ఉంటవి. కుజుడు వక్రగతిలో నున్నప్పుడు గానీ, రాత్రి సమయమందు గానీ జన్మించిన వారికి కుజబలం అధికంగా వుండి యోగప్రదం కాగలడు.

9, 18, 27 తేదీలలో జన్మించిన కుజ వ్యక్తులు సహజంగా కోప స్వభావులు అయితే వీరి కోపము ఎక్కువ కాలము వుండదు. వీరు పైకి చాలా కఠినులవలె కనుపింతురు. కానీ చాలా దయా హృదయులు గౌరవమర్యాదల కొరకు పాటుపడుచుందురు. నిష్కపటముగా సంచరింతురు. రహస్యములను దాచలేరు. మనసులోని విషయములు నిరభ్యంతరముగా బైటికి చెప్పివేయుదురు. వీరు అపార మేధా సంపన్నులు. ప్రతి పనిని దేవునిపై భారముంచి చేయుచుండెదరు. వీరికి పట్టుదల అధికము, తాము పట్టినపట్టు నెరవేరువరకు వదలకుండా కార్య సాధనము చేయుచుందురు. అయితే ముందాలోచన తక్కువ. చురుకుతనము, శౌర్యము, సాహసము, దర్పము వీరికి స్వభావ సిద్ధములు.

స్నేహపాత్రులు, నిజాయితీపరులు, మంచి స్నేహితుల కొరకు ప్రాణములకైనై నివ్వగలరు. కార్య నిర్వహణములో ఎక్కువ సమర్థత చూపెదరు. ప్రేమపాత్రలు, వీరు చేయుపనులు వెనువెంటనే కలిసిరాక విఘ్నములు కలుగుచుండును. జీవితములో ప్రతి ఘట్టమును ఎదుర్కొనవలసి వచ్చును. పోరాటకరమైన జీవితము మాటలయందు గానీ, పనులయందు గానీ ముందు వెనుక ఆలోచింపక తొందర పడుచుందురు. కొందరు ఇతరులను నీచముగా చూచు స్వభావము కలిగి వుందురు. చాలా దయార్ద్ర హృదయము గలవారుగా గానీ ఎదుటి వారి మంచి చెడ్డలను గుర్తించకయే ప్రతివానిని నమ్ముచుందురు. వీరిని విరోధములో కంటే విహితముగా మంచి మాటలతో వశపర్చుకొన వచ్చును. పైకి దగాకోరుగాను, పెడసరంగానూ కనిపించినప్పటికి స్నేహపాత్రులై యుందురు. అయినవారికి, అభిమానులకు ఆపదలో తోడ్పడగల వ్యక్తులు.

ఈ 9వ నెంబరు గల జాతకులు ధైర్య సాహసములు మూర్తీభవించి వుంటారు. నిగ నిగలాడే బలిష్టమైన శరీరము, గుండ్రని తల కండ్లలో రక్తజీరలు, యెడములేని చక్కని పెదవులు, చిన్న పలువరుస, సాఫీగా సాగిన చిన్న కనుబొమ్మలు కంటికి దగ్గరగా వుంటవి. కండపట్టి బలంగా వున్న భుజములు, మెడ కల్గి గంభీరాకారంగా వుంటారు. ప్రేమ, కీర్తి, మర్మము లేకుండుట ఏ విషయమైనా సూటిగా మాట్లాడుట వీరిలో గల ప్రత్యేక లక్షణములు. వీరికి ఓర్పు తక్కువ. చిన్నతనంలో చాలా శ్రమలుపడ్డా వయసు పెరిగే కొలది తమ శక్తి సమర్థ్యాల వల్ల అదృష్టవంతులై బాగా సుఖపడతారు.

వీనికి ధనభావం బాగుంటుంది. వ్యవసాయరీత్యా గానీ లేక వ్యాపార ఉద్యోగముల రీత్యా గానీ ధనార్జన పరులవుతారు. స్వార్జితమైన ధనము, అకస్మాత్‌గా ఇతరుల ఆస్తుల సంక్రమించుట వలన కలిగే ధనము వీరికి లభించగలదు. కుటుంబంలో చిక్కులు తటస్థించును. వీరి మాటలు న్యాయ బద్ధముగానూ, సూటిగానూ వుంటవి. నిర్మొహమాటంగా మాట్లాడెదరు. ఏ ఎండకా గొడుగు పట్టగలరు. వేడితో కూడిన పదార్థములు, అధికముగా షడ్రుచులతో కూడిన బలవర్ధ కాహారములను భుజింతురు. ద్రవపదార్థముల కంటే ఘన పదార్థముల యందు మక్కువ. కొందరు తమ మాటలతో బూత పదజాలముల నుపయోగింతురు. భాతృభావము బలము కలిగి వుంటుంది. వీరికి సోదరీ సోదరీమణులపై ప్రేమ అధికము. అట్టివారు హీనస్థితిలో నుంటే

చూడలేరు. తమకు చేతనైనవరకు సమాయములనొనర్తురు. మాటతప్పిన వారిని మర్మముగా ప్రవర్తించే వారిని చూచిన వీరికి గిట్టదు. తనలాగే అందరూ సూటిగా వుండాలను కుంటారు. ఏ పరిస్థితినైనా కొంత కాలం గడిచిన తర్వాత గానీ గ్రహింపలేరు. ముందుచూపు లేకుండా ధైర్యసాహసాలు ప్రదర్శిస్తుంటారు. నీతి, నిజాయితి వీరిలో అధికంగా కనుపిస్తుంటవి. ఇరుగు పొరుగు వారితోనూ, సన్నిహిత బంధువులతోనూ మంచిగా వుంటారు. ఉత్తర ప్రత్యుత్తరములు వ్రాయుట యందు కడునేర్పరులు.

మాతృభావము యోగ్యమైనది. తల్లిప్రేమకు పాత్రులయ్యేదరు. తల్లికి సంబంధించిన ఆస్థి, ధనము చేకూరగలదు. పారంపర్యముగా సంక్రమించిన ఆచార వ్యవహారములు కలిగి వుంటారు. బాల్యము నందు విద్యా విఘ్నములు కలుగును. హూణ భాషాధ్యయనము గావించి కృతార్థులగుదురు. ఇంకను పారిశ్రామిక విద్య, వైద్య శాస్త్రము, వృక్షశాస్త్రము, బీజ గణితము, క్షేత్ర గణితము, జ్యోతిష ఖగోళశాస్త్రము మొదలగు విద్యలయందు కూడ రాణింపు కల్గును. ముఖ్యంగా గణితశాస్త్రం, ఇంజనీరింగులకు సంబంధించిన విద్యలలో పరిపూర్ణత కలవారగుదురు. భూ గృహ, క్షేత్ర, వాహన సుఖము లుండగలవు. జీవితంలో ఉత్తరార్ధము అనగా సుమారు 44 సం॥ తర్వాత అదృష్టవంతులు కాగలరు. సుఖ శాంతులు, గౌరవ మర్యాదులు లభించగలవు. వీరికి పుత్ర భావము కూడా బాగుండగలదు. యోగ్యులైన సంతానముండును. స్త్రీ పురుష సంతతి కల్గును. సంతానము యొక్క అభివృద్ధి కొరకు ఆరాటపడు చుందురు. కొందరికి స్వలప్ప సంతాన నష్టము లుంటవి. పుత్రులవలన కీర్తి గౌరవము పొందెదరు. వీరి బుద్ధి ఏదో ఒక విషయముపై కేంద్రీకృతమై వుండును. ఆలోచనా సరళి అభివృద్ధికరమై నదిగా వుంటుంది. ప్రపంచ జ్ఞానము, అపార మేధాశక్తి, జ్ఞాపకశక్తి కలిగి వుందురు. ప్రాపంచిక విషయములను, వ్యవహారములను సాధించుటలో పట్టుదల కలిగియుండెదరు. తమకు తోచిన వెంటనే ఆచరించుటయే వీరికి లక్షణము. కాలమునకు విలువ నిచ్చెదరు. వృధాకాలయాపన గిట్టదు. భక్తి దైవారాధన వీరికుండును. ఆచారము అంతగా వుండదు. శివారాధన తత్పరులు దుర్గను పూజించుట శక్తి ఉపాసన చేసి మంత్రశక్తిని కలిగి శత్రు భయంకరు లయ్యేదరు ఆటపాటలయందు, సినిమా నాటక వినోద ప్రదర్శనయందు, వ్యాపారము మొదలగు సంపాదనాకరమైన ఇతర పనులందభిలాష కలవారగుదురు. శత్రు భావము ఒక్కొక్కరికి ఒక్కొక్క

రకముగా నుండును. మొత్తము మీద వీరికి శతృవృద్ధి వుంటూనే వుంటుంది. వృత్తి శతృత్వము కొందరికి జ్ఞాతి (దయాది) శతృత్వము మరొకొందరకి భార్య ఆమె సంబంధించిన బంధువులు శతృవులగు కొందరికి కలుగును. ముఖ్యముగా వీరికి కుజుడు జాతకమునందు 6,8,12 స్థానములందున్న యెడల శతృవృద్ధి అధికంగా వుంటుంది. వీరి శతృసముదాయ ములు సాధించుటకొరకు ప్రయత్నము చేయుట అందుకొరకు కృతకృత్తులు కాగలుగుట జరుగుచుండును. ఋణబాధలు సామాన్యంగా వుంటవి. ఆరోగ్యం మాత్రం అంత బాగుండదు. శ్లేష్మవ్యాధులు, కడుపు, చర్మము, గాయములు, కురుపులు, స్ఫోటకము మొ॥నవి కలుగగలవు. శరీరము కాలుట, హెర్నియా, గార్‌స్టాన్, మలేరియా, వడదెబ్బ, రాచకురుపులు, అంటువ్యాధులు కొందరి కుండగలవు. స్త్రీలకు సంధ్యా దోషములు, గర్భస్రావములు, అగ్ని ప్రమాదములు కలుగవచ్చును. ఈ వ్యక్తులకు ఆపరేషన్ చికిత్సలుండగలవు. చోరబాధలు ఆశాభంగములు కొందరికి తటస్థించును.

వీరికి కళత్రభావము దోషప్రదమైనది. ఎక్కువగా వ్యభిచార దోషములు కలిగియుందురు. కళత్ర (భార్య) సౌఖ్యము తక్కువ. దంపతులకు అన్యోన్యత యుండదు. ఒకవేళ బాగున్నప్పటికీ అభిప్రాయములు భేదింపగలవు. వీరు ఒక రకంగా భార్యకు లొంగి వుండే స్వభావం కలిగి వుంటారు. అందువలన దాంపత్య జీవితానికాటంకముండదు. స్వల్పమైన కలతలు, మనస్పర్ధలు సహజంగా వుంటూ వుంటవి. కొందరికి 24, 42 సం॥లలో కళత్రనష్టము కాగల అవకాశము లున్నవి. పునర్వివాహయోగ ముండును కానీ దాని వలన సుఖశాంతులుండవు. కొందరు అన్యస్త్రీ వశపర్తుడై భార్యను లెక్కచెయ్యరు. వీరికి స్త్రీ మోహం చాలా ఎక్కువ. చన్ని వయసునందే స్త్రీ పరచయాలు కలిగి వివాహత్పూర్వవే వ్యభిచరించగలరు. కామాధికృతవల్ల కొందరు గౌరవమర్యాదలను గూడా లెక్కచేయక అస్య స్త్రీ సాంగత్యము లందు చరించెదరు. మరికొందరు భార్య వుండగానే వేరొక స్త్రీని గృహముందుంచుకొని కాలక్షేపము చేయుచుండగలరు. ఇట్టి భార్యకుగల గండ దోషమువలన వివాహోత్పూర్వ స్త్రీ సంబంధము విషయంలో మాత్రమే) వ్యవహార సంబంధమైన వివాదాలు, కోర్టు పేజీలు వుంటవి. రాజకీయంగా అనుకూలత సామాన్యం.

ఆయుర్భావం మంచిది. సుమారు 80 సం॥ ఆయుర్ధాయం వుంటుంది. కానీ కొందరికి 21, 22 సం॥లలో మారకలక్షణములుంటవి. మరికొందరికి

32, 41 సం॥45వ సం॥ మంచికావు. గండములు తటస్థించును. 50 సం॥ గూడా దాటితే 77, 80 సం॥ ఆయుర్ధాయం కలుగుతుంది. 63 సం॥ ఆరోగ్య లోపం వుండును. భాగ్యభావం సామాన్యమైన బలం కలది. వీరికి తండ్రికి అంతస్పర్ధలుంటవి. తండ్రియొక్క భాగ్యము వీరికి జెందుట చాలా కష్టము. వీరికి తండ్రిపై గౌరవముండును. కానీ పట్టుదలలు, పేచీలు ఎక్కువగా వుంటవి. వీరికి ధనార్జన విపరీతము. స్వశక్తిమీద భోగ భాగ్యములు నందెదరు. కీర్తి ప్రతిష్ఠలు, గౌరవ మర్యాదలు, పలుకుబడి హోదా, దర్పము, దయాశీలత, ధర్మ కార్యచరణము మొ॥ లక్షణములు కలిగివుంటారు. తీర్ధయాత్రలు, దైవారాధనలు, పెద్దలను గౌరవించుట వీరికుండును. చాలా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తుంటారు. విదేశ యానము చేయువలెననే తలంపు లుండగలవు. స్నేహ సఖ్యత ఎక్కువ. జ్యోతిష విషయాలందాసక్తి వేదాంత గ్రంథములను చదివి గురువుల ద్వారా ప్రాణాయా మాది యోగ విషయములను గ్రహించుట జరుగును. వీరిలో వున్న తమోగుణము వీరిని జ్ఞాన మార్గము వైపుగా పోనీయదు. కుటుంబ లంపటం వుంటుంది. వీరికి కటుంబంలో కలతలున్నా ఇంటా బైట గూడా గౌవవింపబడతారు. వీరికి జీవితంలో మూఢ నమ్మకంతో దైవపూజ చేయటం, భక్తిజ్ఞాన కర్మ మార్గముల ద్వారా ముక్తిని పొందే ఊహ జనించదు.

రాజ్యభావము ఉత్తమమైనది. వీరు ఏ వృత్తి యందైనా గానీ అధికారులుగా మాత్రమే వ్యవహరిస్తుంటారు. సుమారు 18 లేక 27 సం॥లకు వృత్తియందు ప్రవేశించటం జరుగుతుంది. వీరు యంత్రశాలలోనూ, శస్త్రచికిత్సా నిపుణులు గానూ (ఎమ్.ఎస్), సైనిక శాఖలలోనూ, న్యాయవాదులు గానూ వుండగలరు. కొందరు చేతిపనులు చేయుట, కట్టడములు యంత్ర పరికరములు, వర్తకము నలుపుట, నావికా సంబంధమైన పనులు, యుద్ధ సామాగ్రిని తయారు చేయుట, అమ్ముట మొదలగు వృత్తులు కలిగివుంటారు. మరికొందరు రెవిన్యూ, క్రిమినల్ శాఖలలో పేరు గడించగలరు. కొందరు పోలీస్ ఆఫీసర్లుగానూ, బ్యాంక్ అధికార్లుగానూ, అవినీతి నిరోధక శాఖలు, ఎక్స్‌యిజు, ప్రొహిబిషన్ సి.ఐ.డి. శాలలోనూ అధికారము వహించగలరు. కొందరు వ్యవసాయ క్షేత్రములు స్థాపించుట, పనులు త్రవ్వ కాంట్రాక్టర్లుగా నుండుట. సినిమా, నాటక కళాకారులుగాను నుండగలరు. ఏ వృత్తిలోనైనా తగిన గుర్తింపును పొంది క్రమశిక్షణ, దీక్ష, నీతి నియములతో పనిచేసి గొప్పతనమును,

అధికారమును పొంది గొప్ప అదృష్టవంతులై కీర్తిని, ధనాన్ని సంపాదించగలరు. పట్టుదలతో వ్యవహరించి అన్ని విషయములందు జయమును సాధించుట జరుగును.

లాభా లాభములందు వీరికి లాభశాతమే అధికము. తల్లి, మేనమామలు, స్నేహితులు, భార్య, పిల్లలు, గవర్నమెంటు భూమి వీటికి సంబంధించిన లాభములు లుంటవి. అన్నగార్లు, వారి భార్యపిల్లల యందు ప్రేమాభిమానము లుండగలవు. వీరి వ్యక్తిత్వము గొప్పది. ఆశయములు మంచివి. పరిచితులు, మంచి స్నేహితులు సలహాదారులు వుండగలరు. వ్యాపారములో గానీ, వృత్తిలోగానీ నష్టములుతక్కువ. ఏనుగులు, పక్షులు మొ॥ వాటియందు జాలి, కరుణ కలిగి వుందురు. కష్టములు సంప్రాప్తించినప్పుడు మనసు చాలా ఉద్రేకపూరితమై పరి పరి విధములుగా ఆలోచించెదరు. సుఖ సంప్రాప్తి కాలములందు, నిండుగానూ, గంబీరముగానూ వుండి, తమ ప్రయోజకత్వమునకు మరిసిపోవు చుండెదరు. వీరికి వ్యయ భావము నందు ఖర్చు లధికముగానే వుంటవి. తాము చేయు ఖర్చులను ఎవ్వరికి తెలియనీయరు. విశ్వాసనీయమైన స్నేహితుల కొరకు, బంధువుల కొరకు, తన హోదాదర్పము చూపుటకొరకు, కుటుంబ ఔన్నత్యము కొరకు, ఆరోగ్యము కొరకు, పట్టుదలలు సాధించుట కొరకు ఎక్కువగా ధన వ్యయము జరగును. సుఖమూ, దుఃఖము సమానము, అవమానము కన్నా గౌరవము అధికము. వీరు తమ భార్యాపిల్లలకు లోకువై యుందురు.

ఈ 9వ సంఖ్యా జాతకులకు సగటున పై ఫలితములు జరుగుచున్ననూ 18, 27 తేదీల వారికి కొన్ని ప్రత్యేక ఫలితము లున్నవి. 18వ తేదీన జన్మించిన వారు కోపము ఎక్కువగా గలవారు. పెద్దలను గూడా లెక్క చేయక దూషించు స్వభావము. వీరికి ఆకస్మిక ప్రమాదములు తటస్థించును. చేయు పనులు వెను వెంటనే పూర్తికాక విఘ్నములు తటస్థింపు చుండును.ఏ పనినైననూ పూర్తి అగువరకు విడిచి పెట్టరు. స్త్రీ విషయంలో వాని వరుసలను గుణింపరు. ఎక్కువ నిర్లక్ష్యము ఎవ్వరినీ లెక్కచేయక పోవుట వీరికుండును. విరోధుల మూలముగా ధన నష్టములు సంభవింపుచుండగలవు. తమ పనుల కన్నా ఇతరులకు సహాయము చేయుటకు ముందుకు వత్తురు. విద్యావిఘ్నము లుండగలవు. సుమారు 15, 24 సం॥ ప్రాంతమున వృత్తుల యందు

ప్రవేశించెదరు. 27వ సం॥ నందు వృత్తిలో స్థిరత్వము కల్గును. వీరు గణిత శాస్త్రము నందు ప్రవీణులై నూతన పద్ధతులలో గణిత గ్రంథములు వ్రాయగలరు. కొందరు ఇనుప సామానులను అమ్ముట, బాగుచేయుట యందు ప్రవీణు లయ్యెదరు. స్థానిక సంస్థలలో ఉద్యోగము లుండగలవు. కొందరు భూస్వాములుగా నుండి గృహ కుటుంబ సంతాప సౌఖ్యములును పొందెదరు. కొందరు ఉన్నతాధికారులై పెద్ద ఉద్యోగములను చేయువారుందురు. మరి కొందరిలో ఉపాధ్యాయులు, శాస్త్ర గ్రంథములు వ్రాయువారు, వ్యవసాయదారులు వుందురు. రసాయన, వృక్ష శాస్త్రజ్ఞులైనవారు కూడా నుండగలరు. మరికొందరు వైద్యుడై అందనేక చిక్కులు కల్గియుందురు. కామ వ్యాపారములందు వీరిది అందివేసిన చెయ్యి. కానీ హృదయము మంచిది. ఈ తేదీన పుట్టిన వారికి 21, 22 సం॥ మంచివికావు. ప్రమాద సూచనలున్నవి. జాగ్రత్త అవుసరం.

27వ తేదీన జన్మించిన వ్యక్తులు అపార మేధావంతు లయ్యెదరు. గణితము నందందెవేసిన చెయ్యి. ఎల్లప్పుడు ఏదో ఒక కృషి చేయుదురు. జ్యోతిష సిద్ధాంతములో పాండిత్యము సంపాదించెదరు. ఎంతటి చిక్కు సమస్యనయినా తృటిలో తేల్చి వేయగలరు. సాధారణముగా నిట్టివారికి ధన భూ, గృహ వసతులు కల్గి భోగములతో జీవించువారుగా నుందురు. ఇతరుల వలన అపకారములు, ప్రమాదములు తటస్థింపు చుండును. వ్యవసాయ రీత్యా లాభము లధికము. ఇట్టివారు అన్ని ప్రభుత్వ ప్రైవేటు శాఖలలో అన్ని తరహాల ఉద్యోగములు చేయుదురు. భౌతిక రసాయనికి శాస్త్ర వేత్తలై నూతన యంత్రములను తయారు చేయువారుందురు. వీరికి బుద్ధి కుశలత అధికము. వీరిలో చాలామంది గొప్ప పదవులలో నుండెదరు. కొందరు ఇంజనీర్లుగాను, డాక్టర్లుగాను రాణించగలరు. 9 సం॥ నుండి 18వ సం।7వరకు మంచి కాలము. 20వ సం॥ సామాన్యంగా వుంటుంది. విద్యకు అపజయం 27వ సం॥ అనుకూలమైన మార్పులు కలిగి యోగించును. 45వ సం॥లో శారీక బాధలు, రోగములు, కల్గును. వీరికి దీర్ఘాయువు యుండును. 50వ సం॥ తర్వాత కొందరికి పిచ్చి లేక ఉన్మాదము తటస్థింపగలరు. పేద వాని నుండి భాగ్యవంతుని వరకు, ప్రభువు మొదలు సేవకుని వరకు వారి వారి యోగ్యతల కనుగుణ్యంగా ఈ తేదీన జన్మించు వారుండుదురు.

9, 18, 27 తేదీలలో జన్మించిన కుజ వ్యక్తులకు యోచన కంటే కోప మధికంగా వుంటుంది. పంతాలు, పట్టింపులు ఎక్కువ. కయ్యానికి కాలుదువ్వే స్వభావం. (తమో) తామస గుణం కలిగి వుంటారు. విద్యలో మధ్య మధ్య విఘ్నములు కలిగినా చివరకు జయం లభిస్తుంది, వాహనాదుల వలన, కత్తులు, మొదలగు ఆయుధాల వలన వీరికి అఉనకోని ప్రమాదాలు సంభవిస్తుంటవి. వీరికి తమయొక్క జీవిత మధ్యకాలంలో ఏదో ఒక సమయంలో శాస్త్ర చికిత్సలు జరుగుతవి. పైకి కఠిన స్వభావం కనుపించినా వీరిలో కరుణ, దయ అంతర్లీనంగా వుంటవి. మధ్యాహ్న వేళలలో జన్మించినవారు కౄర శిక్షలు విధించువారుగా గానీ, కౄరముగా సంచరించు వారుగా గానీ నుందురు. సంఘ సంస్కరణాభిలాష, విప్లవోద్యమ నాయకత్వము, వీరిలో కొందరి కుండగలవు. మొదట బీదల ఇండ్లయందు పుట్టినప్పటికి తమ ప్రతిభా విశేషంతో ధనవంతులు కాగలరు. అకస్మాత్ ధనలాభము లుండగలవు. వీరిది పోరాటకరమైన జీవనమైననూ, సుఖశాంతులు, భోగ భాగ్యములు, గౌరవ మర్యాదలు పొందగల వారగుదురు.

## స్త్రీ జాతక లక్షణము :

9, 18, 27 తేదీలలో పుట్టిన స్త్రీలు, సాహస గుణ సంపన్నులు వీరు బాగా ఎత్తుగా వుండి, చంద్రబింబము లాంటి గుండ్రని ముఖ్యము వంపులు తిరిగిన పొట్టితల వెంట్రుకలు, పెద్దనోరు, కండ్లు, మెలి తిరిగిన పెదువులు, పొట్టిగా వుండి లావు కలిగిన మెడ, ఎత్తయిన విశాలమైన ఛాతీ ఉన్నత భుజములు కలిగి ఆకర్షణీయంగా వుంటారు. కనుగ్రుడ్లు చక్రాల లాగా త్రిప్పటం వీరికి ప్రత్యేక లక్షణం. పనులలో చురుకుదనం చూపిస్తారు. వీరికి వచ్చిన కోపాన్ని దిగమ్రింగి హృదయంలో పదిల పరుస్తారు. వీరి సాహసం ఒక్కొక్కప్పుడు వికటించే ప్రమాదమున్నది. జన్మ లగ్నంలో కుజుండుట పురుషులకు మంచిదే కానీ, వీరికి మాత్రం మంచిదికాదు సన్నగా, అందంగా వుండేవారిని తమ భర్తలుగా కోరుకుంటారు. వీరిలో కొందరికి సంసార సుఖం సరిగా వుండదు. భర్తచేత విడువబడుట లేక వరులచేత మోసగింపబడుట జరుగును. కొందరికి సంధ్యాదోషముల వలన వ్యాధిగ్రస్థులై సంతాన భాగ్యానికి నోచుకోరు. మరికొందరు ఎవ్వరినీ లెక్క చెయ్యక స్వేచ్ఛా ప్రవృత్తి కలిగి సంచరిస్తూంటారు. ఏమైననూ ఈ సంఖ్య గల స్త్రీల విషయంలో ఫల నిర్ణయం చేయటం చాలా కష్టము.

**విద్యారంగం** : వీరికి విద్యా విఘ్నము లున్నప్పటికీ అంతిమ విజయము కలుగుతుంది. 9వ సం॥ నుండి 18వ సం॥ వరకు విద్యాభివృద్ధి 14, 23, 32 సం॥ విద్యా విఘ్నం. 18, 19, 20 22, 27, 30 సం॥లో విద్యాజయం కలుగుతవి.

**ఆరోగ్యము** : శరీర ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తగా వుండాలి. 23, 32, 41, 50, 68, 77 సం॥ ఆరోగ్యం సరిగా వుండదు. 45, 59 సం॥లలో దీర్ఘవ్యాధులు సంభవించే అవకాశము లుండును.

**ఉద్యోగము** : వ్యవసాయం, వైద్యం, ఇంజనీరంగ్, గణిత సంబంధంగా బాగా అనుకూలిస్తవి. 27 సం॥నుండి యోగారంభం. 33, 36 సం॥లో ఉచ్ఛస్థితి. 18, 20, 27, 29, 38, 45, 48 54, 56 సం॥లలో ఉద్యోగ వ్యాపారాభివృద్ధి కలుగుతుంది. 23, 32, 41, 50, 68 సం॥లలో కష్టనష్టములు కలుగగలవు.

**ధనము** : స్వార్జిత సంపద, ఆకస్మిక ధనలబ్ధి, స్త్రీ ధనము, వీరికి 23, 32, 36, 41, 50, 63, 68 సం॥ అధిక వ్యయం జరుగును. 15, 18, 21, 24, 27, 30, 33, 36, 42 45, 55, 63 సం॥లలో ధన లాభములు కలుగును. 30వ సం॥నందు భూలాభం లేక ఆకస్మిక ధనలాభం కలదు. వీరు 40 సం॥ దాటువలరకు స్వార్జిత ధన సంపాదన చేయలేరు.

జనవరి తేదీల ననుసరించి సంఖ్యా రీత్యా వారి వారి సంఖ్యలకు శుభ శుభ ఫలితాలు ఎలా కలుగుతుండగలవో, ఆ ప్రకారమే వారి వారి పుట్టిన మాసములు కొన్ని ఫలితాలను కలుగజేయగలవు. ఒక నిర్ణీతకాలం ప్రతి మాసమునందు ఆయా రాసులలో నంచరించేవాడు సూర్యుడొక్కడే అందువలన సూర్యరాశి ప్రవేశాన్ని ప్రధానంగా తీసుకొని కొందరు ఫలితాలు చెప్పారు. కొందరు జనవరి లగాయతూ వరుసగా పన్నెండు నెలలకు ఫలితాలు చెప్పారు. కొందరు ఆయన ప్రవేశములను దృష్టిలో నుంచుకొనినట్లు కనుపించుచున్నది. ఏది ఏమైననూ పూర్వ సంఖ్యా వాస్త్రవేత్తల సాంప్రదాయమును దృష్టిలో నుంచుకొని పై మూడు విధముల కలుగుఫలితములను క్రోడికరించి 12 మాసములందు పుట్టిన వారికి ఆయా మాస ఫలితములు వ్రాయబడు చున్నవి.

# జనవరి

ఈ నెలలో పుట్టినవారు అన్యస్థలములందు జన్మించువారై యుందురు. చక్కని రూపము, మంచి హృదయము, ఆరోగ్యము, ధైర్యము, కలిగి వుంటారు. తల్లిదండ్రుల స్థితిగతులు బాగా యుండగలవు. పట్టుదల, దూరదృష్టి కలిగి వుంటారు. సత్యము, నిష్పక్షపాతము, నిజాయితీ కలిగి మంచి యోచనా పరులగుదురు. పొదుపు జేయుట, ముందు జాగ్రత్త, పరిశీలన వీరికి స్వభావ సిద్ధములు. ప్రత్యేకమైన ఒక వ్యక్తికి ఉపకారము చేయుట వీరి అభిమతము. పరోపకార బుద్ధి భగవద్భక్తి యుండగలవు. తమను తాము నమ్మలేరు. చిత్తము కఠినమైనను స్వభావము మంచిది. నిర్మొహమాటముగా మాట్లాడుట వీరి కలవాటు. ఆటల యందు, పనిపాటలయందు బాగా రాణింపు కలిగి యుండెదరు ఇతరులను లక్ష్య పెట్టరు.

వీరిలో కొందరు స్నేహితుల వల్లగానీ, ఇతరుల వల్లగానీ తమ ఆస్థిని పోగొట్టుకొని తిరిగి స్వయం కృషితో సంపాదించు కోగలరు. వీరికి స్వతంత్ర శక్తి అధికము. కొందరికి భోజన, మత, ఆచార నియమము లుండవు. సత్కార్యములు చేయవలెననెడు. సంకల్పము దృఢముగా నుండును. ఇతర మతాభిమానము, సర్వ మానవ సౌభ్రాతృత్వము కలిగి యుందురు. ఎవరైననూ తమ కెదురు చెప్పిన సహింపలేరు. వీరు కాంత చిత్తులు, వేదాంత భావములను తమ జీవితమును కన్వయింపు కొనుచుందురు. గృహ సంబంధమైన అశాంతి, చిక్కులు తరచూ కలుగుచుండ గలవు. వీరు గృహ విషయము లందుక్కువగా పాటుపడుచూ తమ జీవితమును ధారపోయుదురు.

వీరిలో కొందరికి విప్లవాత్మక భావము లుండగలవు. సంఘంలో గొప్ప మార్పు తేవాలని ప్రయత్నిస్తుంటారు. పాతపద్ధతులను రూపుమాపి నూతనత్వాన్ని సృష్టించాలనే భావం కలిగి వుంటారు. కొందరు బాగా ధనవంతుల ఇండ్లయందు జన్మిస్తారు. మరికొందరు సామాన్య కుటుంబీకుల ఇండ్లలో పుట్టి గొప్ప అభివృద్ధిలోకి వస్తారు. స్నేహబలం, వర్గబలం బాగా వుంటుంది. వీరు దేశ దేశాలు తిరగాలనే అభిలాషతో చరిస్తుంటారు. ప్రపంచ పరిస్థితులను గురించి అనేక కొత్త కొత్త విషయాలు తెలుసుకోగలరు. ఉన్నదానిని చెడగొట్టుట, లేనిదానిని సృష్టించుట వీరి స్వభావము. 28 సం॥ పైన గానీ జీవితంలో స్థిరత్వం కలుగదు. వివేకానంద స్వామి, సుభాస్‌చంద్రబోసు, ఇస్సాక్, పిట్మన్, కె.ఎమ్.కరియప్ప భారత సైన్యాధ్యక్షుడు) లాంటి గొప్పవారీ నెలయందే జన్మించి యున్నారు.

# ఫిబ్రవరి

ఈ మాసమందు జన్మించినవారు అతిగా మాట్లాడుట, ముక్కోపము, మిత్ర వాత్సల్యము కలిగి యుందురు. వీరి జననము కష్టసాధ్యముగా గలదు. మంచి తెలివితేటలు, విద్యా వివేకములు కల్గును. అశాంతి నుంచి శాంతిని స్థాపించుటకు కృషి చేయుట వీరి స్వభావము. దివ్య శక్తులకు, మహిమలకు ప్రలోభపడెదరు. అట్టి వారిని సాధించుటకు కృషినల్పెదరు. సగుణోపాసన వీరికి గిట్టదు. గంభీరమైన ఆలోచనలు కలిగి ఆదర్శవాదులుగా వుంటారు. వీరికి మృత్యువన్న చాలా భయము. ఇతరుల అభిప్రాయములు, గుణములు త్వరగా గ్రహించే శక్తి వీరి కుంటుంది. వీరికి ప్రేమ, క్రోధము కూడా ఎక్కువగా వుంటవి. వీరికి చాలా పెంకితనముండును. అనుమానము లెక్కువ. నూతన విధానములను కనిపెట్టువలెననెడి కుతూహల ముండును. మిత్రులకు సహాయములను చేతురు. పర, వశీకరణ శక్తి, ఇతరులను ఓదార్చు శక్తి వీరికి సహజ లక్షణము. భావోన్మాదపరు లయ్యెదరు.

వీరికి 10వ సం॥ కొన్ని దోషములు కల్గి సరిగా నుండదు. ఆయుర్దాయము అధికంగా వుంటుంది. ప్రతి విషయమునందు క్రోధ మెక్కువ. ఇట్టి క్రోధగుణము వలన జీవితంలో తటస్థించే లాభాలను పోగొట్టుకొను వాడగుదురు. ఎవరిపైనగానీ కోపము కల్గినయడల తమ క్రోధమును తీర్చుకొనుట కొరకు దీక్ష కల్గి కృషి చేసి ఇతరులకు హాని కలిగించువరకు నిద్దరపోరు. ప్రకృతి శాస్త్రములను తెలుసు కొనుటలో అభిలాషకల్గివుందురు. తమయొక్క గొప్పతనము ఉపయోగించుట కొరకు తగిన సమయమున ఎదురు చూచుచుందురు. కానీ అట్టికాలము సమీపించినప్పుడు వీరికట్టి అవకాశములు దొరకవు. ఏకాంముగా కాలము గడపలేరు. తరచూ ఏదో ఒక ప్రదేశమున తిరుగుచుందురు. 20వ సం॥ చాలా మంచిది. తమను గురించి హాస్యముగా మాట్లాడినప్పటికీ నొచ్చుకొను స్వభావము. ఇతరుల కుపకారము కలిగించు పనులయందు తమ సర్వస్వము త్యాగము చేయగలరు. అదృష్టము వీరికి దూరంగా వుంటుంది. పదిమందిలో వున్నప్పటికీ తాము ఒంటరిగా వున్నట్లుగానే భావన జెందెదరు.

37వ సం॥ నుండి యోగదశ ప్రారంభించగలదు. 43వ సం॥లో స్థానచలన ముంటుంది. తమయొక్క వివేకశక్తి వలన ఆశయములను ఆచరణాత్మకంగా నిర్వమించగలరు. గూఢశతృబాధ లధికము. వీరిలో కొందరు

ఆత్మతత్వమును గురించి ముక్తి మార్గమును గురించి అన్వేషించి గలరు. కొందరు పీడిత ప్రజానీకాన్ని ఉద్ధరించేటందుకు ప్రయత్నిస్తుంటారు. కొందరు రాజ్యాధిపత్యం కలిగి సుఖభోగలాలసులుగా వుంటారు. వీరికి అదృష్టము కన్నా కీర్తి గౌరవాలు అధికంగా వుంటవి. ఇట్టివారికి మరణం విచిత్రంగా ఉంటుంది. వీరు ఉచ్చనీచలు, మంచిచెడ్డలు చూడక తమ స్వార్థప్రయోజనాలు, ఆశయసిద్ధిని నెరవేర్చుకొనెదరు.

ఇంగ్లండు రాణి 1. చార్లెస్ డివెన్సు, సి. హెచ్. అమ్మన్నరాజా, సరోజినీ నాయుడు, అబ్రహాంలింకన్, కోపర్నికస్, రామకృష్ణపరమహంస మొదలగు వారీ నెలయందు జన్మించి యున్నారు.

# మార్చి

ఈ నెలలో జన్మించినవారు, చూచెడివారికి చాలా విచారగ్రస్థులుగా కనుపింతురు. చేయు ప్రయత్నములయందు కార్యదీక్షత పట్టుదల గలవారు ఇతరుల సహకారము లేనిదే జీవితంలో పైకి రావటం కష్టము. ఇతరుల మనస్థత్వమున కనుగుణ్యముగా నంచరించెదరు. సమయానుకూలముగా గుణములు వీరి బుద్ధి మార్పుజెందుచుండును. ఏ అలవాటునైనా త్వరలో మార్చుకొను శక్తి కలిగియుందురు. నీటి సమీప ప్రదేశములందు నివసించు వారై యుందురు. ధనము యొక్క విలువలను గుర్తింపక దుబరా ఖర్చులు చేయుదురు. వీరి గుణం యిట్టిదని తెలిసికొనుట చాలా దుర్లభము. ఏ విషయమునైననూ సులువుగా గ్రహింపగల తెలివితేటలుండును. ధన సంపాదనయందు ఆశ అధికము.

మార్చి నెలలో పుట్టిన వ్యక్తుల యొక్క స్వరూప స్వభావాలు నిర్ణయించటం చాలా కష్టం. వీరిలో అనేక రకాలకు జెందిన వ్యక్తులు వుంటుంటారు. మేధావంతులు, రాజకీయవేత్తలు, ఐ.ఎ.యస్. ఆఫీసర్లు, మామూలు ఉద్యోగస్థులు, వ్యవసాయదార్లు వ్యాపారస్తులు కవులు, పౌరాణికులు, చిత్రకారులు, గాయకులు, గణిత ప్రవీణులు, దుర్మార్గులు, రౌడీలు, నేరస్తులు ప్రపంచమునకు గొప్ప గొప్ప ఉపకారలొనర్చువారుగూడా ఈ నెలలో జన్మించిన వారుగా నుండగలరు. కొందరు ఇతరులను విమర్శించువారై వుందురు. పరుల గొప్పతనము జూచి సహింప జాలరు. అధికాశకల్గి తమ బుద్ధివిశేషముచేత తమ కోరిక నెరవేర్చుకోజూతురు.

పదిమందిలో కూడిన వ్యవహారములందు మాట్లాడవలసి వచ్చినప్పుడు నిస్పృహ జెంది సంచరిస్తుంటారు. సాధారణముగా పూచితో కూడిన వృత్తులు వీరి కనుకూలింపగలవు. సామాన్య కుటుంబములందు జన్మించిన వారై నప్పటికీ ఇతరులచేత ఆకర్షింపబడుచుందురు. వీరిలో చాలామందికి శీలము మంచిది కాదు. స్త్రీల విషయమునందు వీరి ప్రవర్తన చెడుగా నుండును. కానీ స్త్రీ జనమల కుపకారము చేయువారై యుందురు. వ్రాత పనులవలన స్త్రీ ధనము వలన కొందరు జీవించువారై యుందురు. తిరుగుబాటుదారులు, బందిపోటు దొంగులగా కొందరుందురు. కొందరికి అంగవైకల్య యోగము లుండగలవు.

వీరికి 30 సం॥ దాటిన పిమ్మట గానీ యోగదశ ప్రారంభం కాదు. 32 సం॥ తండ్రికి సంబంధించిన మంచిది కాదు. మంచివారైననూ, చెడు వారైననూ వీరి నైజము మంచిది. త్రాగుడు మొదలగు ఇతర మత్తు పదార్థము లకు అలవాటు పడి యుందురు. వీరి ప్రవర్తన చాలా ఆశ్చర్యకరమై యుండును. స్వభావ విరుద్ధమైన విషయములను గూడా నమ్మగలుగుట వీరలోని బలహీనత, ధార్మికగుణము తక్కువ. తీరికలేని పనులు ప్రయాణములు చేయుట మొ॥వి ఎక్కువ ఇష్టముగా నుంటవి.

నెపోలియన్, ఎలిజిబెత్, బ్రౌనింగ్, సర్ హెన్రీబెసిమర్, శ్రీరామ చంద్రుడు, ధర్మరాజు, గౌతమబుద్ధుడు, రామానుజాచార్యులు, మోతీలాల్ నెహ్రూ మొదలగు మహానుభావులు ఈ నెలలోనే జన్మించినవారై యున్నారు.

# ఏప్రియల్

ఈ నెలలో జన్మించినవారు కేవలం మధికార గర్వముతోనూ, అహంకార ముతోనూ విర్రవీగుచూ కరుణ లేనివారై యుందురు. అందరినీ ద్వేషించు స్వభావ ముండగలదు. ప్రపంచ మంతయు వీరి వలననే నడచుచున్నట్లుగా గొప్పలు మాట్లాడుచుందురు. 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు జన్మించినవారు మాత్రము గొప్పవారై తమ కీర్తిని దిగంత వ్యాపితము గావించుకొని గౌరవ ప్రతిష్ఠలు కలిగి వుంటాడు. ఇట్టివారు గొప్ప మనోబలము, పట్టుదల, పరాక్రమము, శూరత్వము కలిగి దేశ సౌభాగ్యమునకు పాడుపడెడి వారగుదురు. అక్షేపణలు వీరికి నచ్చవు. వీరికి స్వతంత్ర భావము లధినము. భార్యద్వారా గానీ, సంతానము ద్వారా గానీ పేచీలు సంభవించుచుండును.

వీరి కనుకూలవతియగు భార్య లభించటం చాలా దుర్లభం. ప్రతి విషయమునందు విపరీత బుద్ధి కల్గియుండుట వలన జాగ్రత్త తక్కువగా నుందురు. చాతుర్యము, యుక్తి సమయస్ఫూర్తి లేకుండా ఏ విషయము నైననూ నిర్భయముగానూ, నిర్మొహమాటముగాను మాట్లాడు చుండుట వలన ఆకస్మిక విరోధములు తటస్థించి శతృత్వమునకు బలము చేకూరగలదు.

మార్చి నెల జాతకులకు, ఏప్రియల్ నెల జాతకులలకు కొన్ని సందర్భాలలో పోలిక లుంటాయి. త్రాగుబోతుతనము, వ్యభిచారము, దుర్వ్యసనము కలిగి యుండెడువారు. జమీందారులు, భీమా కంపెనీలలో నుద్యోగము చేయువారు, పోలీస్ శాఖలో పదవులు గలవారు ఈ నెలయందు జన్మించిన వారిలో నుండగలరు. ఉన్నత వంశీయులై విశాల దృక్పథము కలగినవారిలో తమ క్రింది వారిని బాధింపక తమ పనిని ఎక్కువగా వారిచే చేయించుకొనుచు వారిని తమ అదుపు ఆజ్ఞలలో నుంచుకొనెదరు. ఇక నీచమైన మనస్థత్వము కల్గిన అధములు కొందరు తమకు ప్రాప్తించిన అధికారముచే గానీ, ఐశ్వర్యముచే గానీ మదోన్మత్తులై అందరినీ దుర్భాషలాడుచుండెదరు. వీరికి మూర్ఖత్వము ఎక్కువ. తమ క్రింది వారిని తరచూ బాధింపుచూ చాలా క్రైర్యముగానూ, పశుతుల్యముగాను ప్రవర్తించెదరు. ఇట్టివారికి సాగినంతకాలం సాగి ఆకస్మాత్‌గా జీవితంలో ఎదురు దెబ్బలు తినటంగానీ, లేక దుర్మరణం తటస్థించుట గానీ జరుగును.

ఈ నెలయందు పుట్టిన వ్యక్తులు స్త్రీల యొక్క మనో భావములు గుర్తింపలేరు. స్త్రీలకు సంబంధించిన వ్యవహారము లందు సుఖ శాంతులు లోపిస్తవి. వీరికి 26 సం॥ దాటిన గానీ యోగదశ ప్రారంభింపదు. 36 సం॥ పైన అభివృద్ధిగా వుంటుంది. కానీ 30, 33 మధ్యకాలంలో అనేక కష్టనష్టాలు కలుగగలవు. వీరు ఆర్థికంగా అనేక విధములైన అగచాట్లు పడగలరు. ఆప్త బంధువులు, మిత్రులు విరోధము కల్గి, వీరిని సాధించుచుందురు. వీరికి అగ్ని వలనను, ఇంజనులు, తుపాకులు, కత్తులు మొదలగు వాటి వలన చెరుపు కలుగగలదు. వీరి ప్రవర్తన, మాట సక్రమముగా నుంచుకొని జాగ్రత్తగా ప్రవర్తింపుచున్న యెడల ఎట్టి ఉన్నత పదవి నైననూ పొందగలరు. పొగడ్తల ద్వారా తమని తాము మరిచిపోయి, గర్వమును జెంది ఎట్టి పనియైననూ ఆలోచింపకనే చేయుచుందురు. తద్వారా సంభవించు కష్టములు తరచు కలుగుచుండును.

దలై లామా (టిబెట్), నాథూరాం గాడ్సే, పేత్‌జుగల్ విశోర్ బిర్లా, ఆడాల్ఫ్ హిట్లర్ (జర్మనీ నియంత), షేక్స్పియర్, వి. నాగయ్య (నటుడు), కందుకూరి వీరేశలింగం మొదలగు ప్రముఖులు ఈ మాసమందు జన్మించినవారై యున్నారు.

# మే

ఈ నెలలో జన్మించినవారు పెంకితనము కల్గి, తాము పట్టినపట్టు విడువనివారై యుందురు. ఎట్టి నష్టతరమైననూ పట్టుదల కల్గి చివరి వరకూ సాధించగల ధీశాలురు. ఇతరులను తమ చెప్పుచేతలలో నుంచుకొనుటకు ఎల్లవేళలా ప్రయత్నించు చుందురు. వీరికి ఓర్పు, జ్ఞాపక శక్తి ఉదార స్వభావము. ప్రేమ ఎక్కువగా వుంటవి. బాగా అసూయ గలవారు. భోజన ప్రియులు. అతి వేగము గల ఆలోచనా సరళి కలిగి. దేనికైననూ కొలది కాలములోనే నిర్వహింపగల సమర్థులు. తమ శక్తికి మించిన డాబులు షోకులకుపోయి దర్పము వెలయింపు చుందురు. వీరు ప్రేమించిన వారి యందు ఎక్కువ అభిమానము, ఉదార స్వభావము. చూపించి వారి కొరకై పాటుపడుచుండెదరు. ఆ ప్రకారముగానే తమ యొక్క శత్రువుల యందధిక కోపంగల వారై వారి నాశనమును కాంక్షించు చుందురు. విరోధం కల్గిన ఎడల పట్టుదల కలిగి చనిపోవు వరకు సాధింపు చుందురు. మాయోపాయముల తోడ, కుతంత్రములతోనూ శత్రువుల నెదుర్కొనుట వీరి కిష్టముండదు. తమయొక్క సాధింపు చర్యలను ముందుగానే శత్రువులకు తెలియబరచి ముఖాముఖిగా నెదుర్కొందురు. దెబ్బలాటలలందు ఆవేశంతో ప్రవర్తింపుచూ ఎవరో ఒకరి చచ్చువరకూ ఆ దెబ్బలాట మానరు. తమకు అశాంతిని కలిగించేవారిని చుట్టుప్రక్కల నుంచి తరిమివేసే వరకూ వారు నిద్రపోరు.

ఈ నెలలో పుట్టిన వ్యక్తులు తాము ఆచరింపక ఇతరులకు మంచి మార్గములు బోధించువారై యుందురు. బాల్యదశయందే వివాహము జరుగగలదు. ప్రథమ కళత్రానుకూలత లోపించును. ద్వితీయ వివాహ యోగమున్నది. వీరికి ఏకాంతపు ఆలోచన వలన మంచి కలుగును. ఇతరుల ఆలోచనలు పాటిస్తే అథోగతి కలుగుతుంది. భాషాభివృద్ధి జెందిన కవులు, జ్యోతిష్కులు, శిల్పులు, రసాయన శాస్త్రజ్ఞులు, న్యాయశాస్త్ర ప్రవీణులు, భౌతిక,

రసాయన, ఖగోళశాస్త్ర పండితులు, గాయకులు, కవీశ్వరులు, చిత్రకారులు మొదలగువారు వీరిలో నుండగలరు. కొందరు నీచాభిప్రాయములు కల్గి నీచ మార్గవలంబకు లగుట, నీచ స్త్రీ సాంగత్యములచే ఉన్న ఆస్థి నంతయూ పోగొట్టుకొని దేశదిమ్మలగుట జరగును. కొంద రసూయవరులై ఎట్టి దుష్కారము లను చేయుటకైనా వెనుకాడని మనస్తత్వం కలిగి వుంటారు. తరువాత పశ్చాత్తాపబడట కూడా నుండును. దయతో కూడి ప్రాధేయపడిన వారి తప్పులను క్షమించగలరు. వీరికి ధనసంపాదన సామాన్యం.

ఈ మాసము నందు జన్మించిన స్త్రీలు గొప్ప అదృష్టవంతులు కాగలరు. వీరిని పెండ్లి యాడిన వారికి అనేక విధములుగా కలిసి వచ్చి, అధికారము, గౌరవము, ధన గృహ వాహన సౌఖ్యములు కల్గి బాగా సుఖ పడగలరు. వీరికి 25 సం॥ నుండి జీవితంలో స్థిరత్వం కలుగుతుంది. 31 సం॥ నుండి గొప్ప యోగదశ కలుగుతుంది. దేహసౌష్టవము, ఆరోగ్యము కలిగిన వారగుదురు. కానీ హృదయ సంబంధిత రోగములుండును.

ఈ మాసమునందు గుల్జారిలాల్‌నందా, కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు, ట్రూమన్ (పి.ఎన్.), రాజారామమోహన్‌రాయ్, విక్టోరియా మహారాణి, వీరేంద్రనాధ్ టాగూర్, మేరీరాణి మొదలగువారు జన్మించి యుండిరి.

## జూన్

ఈ నెలలో పుట్టినవారు చాలా తెలివిగలవారు. కానీ ఏ విషయము నందు ఏకాగ్రత ఉండదు. చూచువారలకు బాగా ఆకర్షణీయులుగా కనుపింతురు. న్యాయాఽన్యాయ విచక్షణ లేక సమయానుకూలముగా సంచరింపగలరు. పొడవైన తల, కోల ముఖము తర్వగా గ్రహింపగల శక్తి కలిగి యుందురు. ఆలోచనాపరులు బుద్ధి స్థిరత్వము మాత్రముండదు. క్షణ క్షణము మారుచుండు అభిప్రాయములు కలవారగుదురు. తమ వాక్చాతుర్యము వలన, తెలివితేటల వలన ఇతరులను నమ్మించి వంచించు స్వభావము కల్గి యుందురు. వీరియొక్క స్నేహము అంతగా నమ్మదగినది కాదు. కొన్ని దినములు అభివృద్ధి కల్గుట మరికొన్ని దినములు క్షీణదశలో నుండుట సంభవింపగలవు.

జనవరి నెలలో పుట్టిన వారికీ ఈ నెలలో జన్మించినవారికీ కొన్ని పోలిక లుంటవి. వీరి మనోగతాభిప్రాయములు, గుణములు ఒకేలాగున ఉన్నప్పటికీ, వారికన్నా ఈ నెలలో జన్మించినవారు అదృష్ట జాతకులు కాగలరు. వీరి యొక్క హృదయాంతర్గత విషయము లను గ్రహించుట చాలా కష్టం. మాట చాలా కఠినంగా ఉంటుంది. ఇతరులను సాధించుట వీరి నైజం. ప్రతి విషయమునందు క్షణిక కోపము, క్షణిక శాంతము వీరికి కలుగుచుండును. వీరు తమ తెలివితేటలతో అందరికీ అన్ని విషయములందు ఎక్కువ నమ్మకమును కలిగింపగలరు. ఏ సమయంలో ఏమి చెయ్యాలో వారికి సమయానికి స్ఫురింపదు. ప్రతి విషయము నందు ప్రారంభంలో ఒక విధంగా ప్రవర్తించి చివరలో దానికి విరుద్ధంగా ప్రవర్తిస్తుంటారు. వీరి ఉద్దేశ్యములు, అంతగా విశ్వసింప దగినవిగా నుండవు. వీరు తమ ప్రవర్తనను గురించి భావించు విధానముల కనుగుణ్యముగా ఎన్నడూ ప్రవర్తించరు. నిరుపయోగమైన ఆలోచనలు, వ్యర్థ సంభాషణలతో విశ్రాంతిలేని పనులేవో ఎప్పుడూ చేయుచునే యుందురు. ఇతరులను చులకనగా జూచుట, అందరినీ అక్షేపణ చేయుట వీరికి సహజ లక్షణములు. ఓరు తక్కువతో ఇతరులను కించపరచవలెననే భావంతో వుంటాంటారు. ఆంగ్ల విద్యాభ్యాస ముండగలదు.

వీరికి 27 సం॥ నుండి యోగదశ ప్రారంభింపగలదు. 33 సం॥ నుండి చాలా బాగుండి కలసివస్తుంది. వీరిలో టక్కరివాళ్ళు, నీతి, నిజాయితీలు గలవారు, సహృదయము, దేశ రక్షణాధికారులు, ప్రజా సంరక్షకులు, న్యాయశాస్త్రవేత్తలు, వేదశాస్త్ర పండితులు, కళాకారులు, రాజకీయవేత్తలు, ప్రభువులు, సేవకులు గూడా నుండగలరు. మేధా సంపన్నులై తాము చేయు కృషియందు ఎక్కువ శ్రద్ధ కలిగి యుండగలరు. కీర్తి ప్రతిష్టలు కలిగి రాణించెదరు. కీర్తియో, అపకీర్తియో వీరికి ఉచ్ఛస్థితిలో కలుగును. మోస గుణము అప్పుడప్పుడూ కలుగుతుంటుంది. చిక్కులు, చికాకాలు, బాధలు కలిగినప్పుడు తట్టుకోలేక స్వభావము. ఎక్కువగా నరముల, బలహీనత, మెదడు పనిచేయకపోవుట, మతిభ్రమణములకు లోనగుచుందురు.

ఎడ్విన్ బెర్నార్డ్, ఫీల్డుమార్షల్ హేగ్, పోనా-**IX**, జార్జి చక్రవర్తి-**V**, మరియు **VI** లోకమాన్య బాలగంగాధర తిలక్ లాంటి మహామహులీ జూన్ నెలలో జన్మించి యున్నారు.

# జూలై

ఈ నెలయందు పుట్టినవారు సున్నితమైన మనస్తత్వం కలిగి సహజంగా ప్రతి విషయంలోనూ ఆవేశం పొందుతుంటారు. కుటుంబమునందు ప్రీతి, మిత్ర వాత్సల్యం, దైవభక్తి కలిగి మాతృ సేవా తత్పరు లగుదురు. సామూహిక సంఘ జీవనాభిషులు. ప్రకృతి సౌందర్యములందు ప్రీతి. జీవితంలో ఒడుదుడుకులు కల్గుతుంటవి. ఆకస్మిక ప్రమాదములు తటస్థింపగలవు. ఉత్తమ వంశములందు జన్మించిన విద్యా, వినయ, ధన సంపదలు గల వారయ్యేదరు. వీరిది క్షణిక కోపము. హృదయము చాలా మంచిది. దయ, కారుణ్యము, ప్రేమ, వాత్సల్యము, వీరికి సహజ గుణములు. ఒకరు చెప్పినట్లు నడుచుకొనుట వీరికి గిట్టదు. స్వతంత్ర భావములు మెండు. పొగడ్తలకు పొంగిపోదురు. ఇతరుల మనోగత విసయములను తెలిసికొనగల నేర్పురులై సమస్త కార్యములందు కార్యసాధకులు కాగలరు.

వీరికి ఆలోచనలు ఎగుడు దిగుడుగా సాగి అటుపిమ్మట అదృష్ట వంతులు కాగలరు. ధనార్జన యందు, కుటుంబ విషయము లందు తీరిక లేని వారై యుండగలరు. కుటుంబ సమస్యల యందు జయము కల్గును. ఏ కార్యమునైనను కష్టపడి నిర్వహింపగలరు. వ్యాపారము నందనుకూలత తక్కువ. వీరికి అనుకోని విధముగా మంచి చెడ్డలు సంప్రాప్తించును. తమకు తెలియని కార్యములకు పూనుకొనక ఇంగిత జ్ఞానము కలిగి సంచరించెదరు. వీరికి సంసార జీవితము నందు సుఖము తక్కువ. చూచువారలకు అన్ని విధములా సౌఖ్యదాయకములుగా నున్నప్పటికీ గృహసంబంధమైన అశాంతితో బాధ నందెదరు. వీరి మనసులోని ఉద్దేశ్యములను త్వరగా వెల్లడి చేయలేరు. బంధుప్రతీ, స్వజన వాత్సాల్యము, దేశభక్తి వీనికెక్కువ. చారిత్రక సంఘటనలు, వీరోచితమైన కథలు, పురాణము లన్న వీరి కభిమానము.

వీరికి సుమారు 20 సం॥ లేక 25 సం॥ అదృష్టము కలిసి వస్తుంది. 38 సం॥ నుంచి బాగా అభివృద్ధికరంగా వుంటుంది. వీరిలో కొందరికి బాల్యంలోనే పిత్రార్జిత భాగ్యము నష్టము కాగలదు. ఆంగ్ల విద్య గలవారై ఇతర భాషలయందు కూడా ప్రవేశము సంపాదింతురు. వీరిలో న్యాయవాదులు, కవులు, చిత్రకారులు, వ్రాతపనులు చేయువారు, రెవిన్యూ, నావికాశాఖల యందు ఉద్యోగస్థులు, గ్రామోద్యోగులు, ఆరోగ్య శాఖలు, ఉపాధ్యాయులు, గాయకులు, హరికథకులు, రాజకీయవేత్తలు నుండగలరు. కొందరు తర్క

వేదాంత శాస్త్ర పండితు లయ్యెదరు. కొందరికి కొంత వయసు గడిచిన పిమ్మట విరక్తి భావము కల్గి సంసారము వదలి దైవచింతనల యుందుడుట, సన్యసించుట జరుగును. కొందరు పీఠాధిపతులుగా గానీ, దానితో సమానమైన స్థితిని గానీ పొందెదరు. ప్రపంచమునందౌన్నత్యము కలిగి దివ్యమైన మహిమ గలవారై కీర్తి నార్జించెదరు. కొందరు నీచమైన పద్ధతుల ద్వారా ధనార్జన గావింపుచూ మోనగాండ్రై సంచరించెదరు. ఇట్టివారు ఎక్కువ కాలము నిలువక బహిర్గతములగుచుండి అప్రతిష్ఠల నందు చుండెదరు. వీరికి జీర్ణకోశము మంచిదికాదు. అందువలన తేలికగా జీర్ణించే పదార్థాలను వాడుతుండాలి. మాంసాహారము వారి ఆరోగ్యమునకు సరిపడదు.

ఈ నెలయందు జన్మించిన వారిలో శ్రీ అరవింద ఘోష్, సర్వేపల్లి రాధాకృష్ణన్, జాన్సన్, అలెగ్జాండర్ చక్రవర్తి లాంటి మహానీయులు, వీరులు గూడా జన్మించి ఉన్నారు.

## ఆగష్టు

ఈ నెలయందు జన్మించినవారు శక్తి, ఉత్సాహము, ధైర్య సాహసములతో కూడి యుండెదరు. ఉదారత, మానవత్వము, దృఢ నిశ్చయము సహజ లక్షణములు. తమ బాధ్యతలను గుర్తించి సక్రమంగా నిర్వహింపగలరు. వీరికి పెత్తనం చెలాయించే స్వభావము. దయా దాక్షిణ్యములు ఎక్కువగా కలిగి వుందురు. దగాకోరులను, స్వామి ద్రోహులను జూచిన వీరి కమిత కోపము కలిగి యుందురు. ఎట్టి పనినైననూ నిర్భయముగా చేయగలరు. వీరు జీవితంలో ఎక్కువగా ప్రేమ కావలెనని కోరుచుందురు. కాని అది వీరికి దూరమగుచుండుటయే గాక ఇతరుల వలన వీరు దగాపడెదరు. తనని వంచించిన వారిపై ఎనలేని క్రోధము వహించి యుందురు. గర్వము, దర్పము, డాంబికము ఎక్కువగా నుండును. ఇతరులు చేయు ఆక్షేపణలకు నొచ్చుకొనుచుందురు. అన్ని విషయాలలోనూ ప్రజ్ఞ సంపాదింపగల దిట్టలు. వీరి యందు క్షమాగుణ మధికము. పట్టుదల కలిగి యున్ననూ సమయం వచ్చినప్పుడు శత్రువులైననూ క్షమించగలరు.

వీరు ఉదార స్వభావము, ధార్మిక బుద్ధి గలవారు. నిగ్రహ శక్తి అధికము. పనులు నిర్వహించుటలో గట్టి పట్టుదల గలిగి ఎన్ని ఆటంకాలు కలుగుచున్ననూ ఆ పనిని ఓర్పుగా పూర్తి చేయుదురు. వీరికి ఓర్పు సహజమే కాని ఇతరులెవరైనా పురికొల్పినప్పుడు, విపరీతమైన కోపం వహించి మంచి చెడ్డలనైనా చూడక, అపజయం తటస్థించు పనులు గూడ చేయగలరు. నిర్మొహమాటముగాను, నిర్భయంగానూ మాట్లాడెదరు. సంఘమునకు పనికివచ్చే పెద్ద పెద్ద కార్యములను నిర్వహించెదరు. పేరు ప్రతిష్ఠలు గల పెద్ద మనుష్యులయ ఉండెదరు. తలకు మించిన పనులు వీరి కుండవలెను. వీరు అట్టి పనులు లేనప్పుడు మందముగాను, విచార గ్రస్తముగాను కనుపింతురు. మరణము, కష్టములన్నను వీరి కమిత భయము. గొప్పవారితోటి పరిచయములు, విదేశ ప్రయాణములు కలుగుచుండును. తలవని తలంపుగా ఊహించని తావుల నుండి ధన లాభములు కలుగుచుండగలవు. మరియు న్యాయంగా ధనార్జనము చేయుదురు.

వీరికి 5,6, సం॥ల యందు బాలారిష్టములు కలుగును. 11 సం॥ నుండి 17 సం॥ వరకు విద్యారంగమందు అభివృద్ధి, అటు పిమ్మట విఘ్నములు కలుగుచున్నను, 24వ సం॥న విద్య పూర్తి యగును. ఆంగ్ల విద్యయందు ఉత్తీర్ణులగుదురు. వీరికి 37వ సం॥ నుండి అదృష్ట యోగ దశ ప్రారంభించును. 8, 46 సం॥లలో నీటి గండము లుండగలవు. ఊహా ప్రపంచమందు ఆకాశ సౌధములు నిర్మించుకొనుచుందురు. 60 సం॥ పైన ఆయుర్దాయం కలదు. జ్యోతిష్యము, కవిత్వము, చరిత్రము, రాజకీయాల యందభిమానము, ఆసక్తి ఉండును. వీరిలో చక్రవర్తులు, మహారాజులు, ప్రభుత్వ యంత్రాంగమున ప్రధానాధికారులు, రాయబారులు, మంత్రులు, శాస్త్రవేత్తలు, వేదాంతులు, సన్యాసులు, డాక్టర్లు, న్యాయవాదులు, వర్తకులు నుండగలరు. కొందరు చదువులేని వారు, మూగవారు, చోరులు, వ్యభిచారులుగా ఉండెదరు. సామాన్యంగా సామాన్యులు నిర్వహింపలేని అతి భారమైన కార్యాలను వీరు నిర్వహింపుచుందురు.

ఈ నెలయందు పుట్టిన వారిలో శ్రీ అరవింద యోగి, ఆదిభట్ల నారాయణదాసు, బ్రెడ్‌హర్బు (రచయిత) నెపోలియన్ **I** విల్హెల్మినా, గ.ప్యాంకర్రి (ఫ్రెంచి ప్రధాని), సర్ శౌంఠి రామమూర్తి **(I.C.S.)**, టైకోబ్రాహి, (జ్యోతిశ్శాస్త్రవేత్త), లూయీ **XV** (ఫ్రెంచి చక్రవర్తి) ఎలిజిబెత్ మహారాణి, విజయలక్ష్మి పండిట్, జార్జి హిగర్ (వేదాంతి), రామతీర్థ బ్రహ్మానంద స్వామీజీలాంటి గొప్పవారుకలరు.

# సెప్టెంబరు

ఈ నెలలో జన్మించినవారిలో సూక్ష్మబుద్ధి, ఏకసంత గ్రాహ్యము చురుకుదనమూ వుంటవి. వీరు ఏ రకమైన, జీవితమైననూ గడుపుట కలవాటు పడియుందురు. సామాన్య కుటుంబములయందు జన్మించి కష్టపడి విద్యా వినయములను సంపాదించెదరు. వీరికి సాహిత్య పరిజ్ఞానమధికమై యుండును. స్వతంత్ర జీవనాభిలాష కలిగియుందురు. కానీ ఆ విధముగా జరుగుట, బహుకష్టము. పెద్ద పెద్ద పదవులు గలవారిని భాగ్యవంతులను ఆశ్రయింపుచూ వారికి తోడ్పడి జీవించుచుందురు. ఏ విషయమందైనా వీరికి స్వయం ప్రతిపత్తి తక్కువ. వివేకము కలగి అందరికీ అనుకూలముగా వుంటూ, మంచితనం స్నేహ సౌశీల్యముల వలన, కార్యసాధకులై జీవితంలో బాగా రాణింపగలరు. ఆశావాదులు, అదృష్టం అందివస్తుంది. కృషియందు గల పట్టుదల మూలముగా బాగా అభివృద్ధిలోనికి రాగలరు. వ్యాపార, వ్యవహారాదులందు జయము గాంచెదరు. ధనార్జనమే ముఖ్య ధ్యేయముగా నంచరించెదరు.

వీరు అసాధారణ మేధా సంపత్తి గలవారై కీర్తిని, ధనాన్ని పొందగలరు. కాలమును వృధాచేయక ఏదో ఒక వ్యాపకములను కల్పించుకొని దానియందే నిమగ్నమై యుండెదరు. చదువుటయందు హెచ్చు శ్రద్ధ గలవారవుదురు. బాల్యము నందుగల మానసిక పరిస్థితులు కాలక్రమేణా మారి అనేక రకములుగా తయారగుదురు. ఊహాపోహలమోఘం. వెంట్రుకను కట్టి కొండను లాగాలనే ప్రయత్నాలుంటవి. ఆటలలో నేర్పరులు. వీరి హృదయంలో దయ, కరుణలాంటి వాటికి తావు వుండదు. స్వార్థంతో నిండి వుందురు. వివాహం కూడదని తలంచుదురు. కానీ పెండ్లి జరిగి పిల్ల పాపలతో సంసారవంతులయ్యెదరు. కొందరికి రెండు మూడు పెండ్లిండ్లు జరిగే అవకాశము లున్నవి. తర్కవాదము చేయుటలో దిట్టలు. వీరు కక్షసాధించు స్వభావం కల్గి అట్టి పగను సాధించుటకు కుట్రను తమ తెలివితేటలతో కప్పిపుచ్చి పరులద్వారా తమ కక్షను సాధించుకొందురు. ఇతరులను మభ్యపరచి, ఆశ గొలిపి తమ పనులను చేయించుకొనుటలో వీరికి వీరే సాటి. ఇతరులను మోసగించి ధనార్జన జేయువారు కొందరుందురు. ఏది ఏమైననూ తన జీవితమునకు కావలసిన సాధన సంపత్తును సమకూర్చుకొనుటలో చాలా నేర్పరులు.

వీరిలో కొందరు రాజకీయవేత్తలే ఉద్యమములు నిర్వహించి జైళ్ళ పాలగుదురు. కొందరు మోనగాళ్ళై ప్రజలను వంచించి శిక్షలనుభవించెదరు. ఎక్కువగా రచయితలుగానూ, కవులుగానూ, ఉపాధ్యాయులుగానూ పేరు ప్రఖ్యాతులు గడించినవారుందురు. గ్రామ కరణములుగా కొందరు. లిటికెంట్లు, ప్రైవేటుదారులు కొందరు. పీడ్లరు, గుమస్తాలు, బ్రోకర్లు, సాధారణ ఉద్యోగులుగా కొందరు నుండగలరు. సరుకులు దాచి ప్రజలకు అవి దొరకని పరిస్థితు లేర్పడినప్పుడు వాటిని అధిక ధరలకు విక్రయించే వ్యాపారస్తులు, మానవుని బలహీనతలను గుర్తించి వాటిని అడ్డుపెట్టుకొని అట్టివారి వలన డబ్బు గుంజేవారుగా కొందరు ఏరు దాచి తెప్ప తగులవేయు నయవంచకులుగా కొందరు ఈ నెల యందు జన్మించిన వారిలో నుండ గలరు. వీరికి 2 సం॥ 20సం॥ 38 సం॥ ప్రాణగండములు సంభవించును. 25 సం॥ దాటిన పిమ్మట యోగప్రారంభం జరుగును. కొందరు గొప్ప వ్యక్తులు గూడా నుండగలరు.

ఈ నెలలో తాపీ ధర్మారావునాయుడు, నరేంద్రనాథ్ దత్, (పత్రికా సంపాదకులు), శరత్‌చంద్రబోస్, చిలకమర్తి లక్ష్మీనరశింహం (కవులు), డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ **P.I.**, మోక్షగుండం విశ్వేశ్వరయ్య (ఇంజనీర్) లాంటి వారెందరో జన్మించి వున్నారు.

## అక్టోబరు

ఈ నెలయందు జన్మించిన వారు ఏదో ఒక విషయంలో గొప్ప వారుగా నుండగలరు. వీరికి శారీక బలంకన్నా బుద్ధిబలం ఎక్కువ. చిన్న తనమందే విద్యాబుద్ధులు కలిగి వివేకవంతు లయ్యేదరు. వివిధ భాషా పాండిత్యము కలుగును. స్థిరమైన మనోబలము, ఆత్మశక్తి, కార్యదీక్ష, ఆలోచనా పటిమ వీరికి సహజ లక్షణములు, స్వతంత్ర శక్తి కలిగి ప్రతి పనియందును దూరాలోచన మొనర్చు వారగుదురు. మంచి చెడ్డలను, కష్ట సుఖములను సమానంగా చూచు స్వభావము. వీరి యొక్క మాటగానీ, తీర్పులుగానీ, సూటిగానూ, న్యాయబద్ధంగాను ఉండగలవు. చుట్టు ప్రక్కల వారితోను, సంఘము నందును సమయోచితంగా తూచినట్లు మాట్లాడుచుందురు. ప్రకృతి సౌందర్యము, నూతన

అంశములు అన్న వీరి కభిమానము. వీరి ఆలోచనలు ఎల్లప్పుడూ పదిమందికి పనికివచ్చే కార్యముల పైనే యుండును. విలాస చింతన లున్నప్పటికీ, భగవద్భక్తి కలిగి యుందురు. సత్యము, అహింస, సర్వ మానవ సౌభ్రాతృత్వములే భగవంతునికి ప్రతిరూపములుగా తలంచు చుందురు. వీరిలో కొందరు ఉపాసనా పరులై సంఘమున కుపయోగించు పనులు సాధించెదరు.

వీరు తమ మాటల నైపుణ్యము వలన ఇతరులను ఆకర్షింపగలరు. సౌందర్యోపాసన, కళానురాగము, భూతదయ, ప్రేమ, వాత్సల్యము కల్గిన వారగుదురు. నైపుణ్యంగానూ, కాకచక్యంగాను పనులు సాధించుటలో వీరిది అందె వేసిన చెయ్యి. గృహ దాంపత్య సుఖము, సంతాన సౌఖ్యము కలవారగుదురు. నిస్వార్థము, త్యాగము కలిగిన యథార్థమైన ప్రేమతత్వం గలవారు. సంస్కార వంతులై ఐకమత్యమును నెలకొల్పుటకు ప్రయత్నించెదరు. వీరిలో నిబిడీకృతమైన, ఒక విధమైన దివ్యశక్తికి, అందరూ లోబడి యుందరు. వీరికి ఆర్థికంగా సామాన్యంగా వుంటుంది. జన్మతః భాగ్యవంతులైనప్పటికీ మధ్య జీవితంలో ఆస్థి అంతయూ పోయి అప్పుల పాలగుదురు. కాని ఈ నెలయందు పుట్టినవారికి అన్న వస్త్రాదులకు లోపముండదు. అఖండ కీర్తి ప్రతిష్ఠలు కలిగి ప్రపంచచరిత్రలో మహానుభావులుగానూ, యుగపురుషులుగాను ఖ్యాతి నందగలరు. కొందరు న్యావాదులయ్యేదరు. సైనికాధికారులైన విప్లముల నణచి శాంతి సుస్థిరతలు నెల కొల్పువారు ఉందురు. కవులు, పత్రికాధిపతులు, సమాజ స్థాపకులు, రాజకీయ వేత్తలు, వైద్యులు, పరిశోధకలు, జడ్జీలు మొదలగు అన్ని రంగములకు జెందినవారు ఈ మాసమందు జన్మించగలరు. 24 సం॥లకు పైన అఖండ ఖ్యాతి కలిగి ఖండాంతర యానములు సంభవించును. 36 సం॥లో ఆస్థి నష్టము. 40 సం॥ అదృష్టముగానీ, దురదృష్టముగాని గల్గును. 48, 58 సం॥లలో గండములు, గుప్త శతృ బాధలు, శరీర శ్రమలు సంభవింపగలవు.

స్వాహా రామతీర్థ, మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, శ్రీమతి అనిబిసెంటు, మార్షల్‌ఫోల్ (ఫ్రెంచ్ జనరల్), ఫెరడే, దువ్వూరిజీ రామిరెడ్డి, బ్రహ్మర్షి ఆర్. వెంకటరత్నం నాయుడు మొదలగు మహానుభావులు ఈ నెలయందే జన్మించి యున్నారు.

# నవంబర్

ఈ నెలలో జన్మించిన స్త్రీ పరుషులకు అపారమైన మేధాసంపత్తి, బుద్ధిబలము వుండును. తమ యొక్క యోచనా శక్తితో, బుద్ధిబలముతో వీరు మహత్తర కార్యములు సాధించగలరు. ఇతరుల కర్థముగాని వ్యూహ రచన శక్తి వీరికుండదు. సహజంగా వీరు తిరుగు పరిసర వాతావరణాలు మనుష్యుల ప్రభావం వీరిపై బాగా వుంటుంది. పూర్వాపర సందర్భాలను మననం చేసుకొని ముందు దృష్టితో వీరి పనులు సాగును. అదను చూచి కార్యాలు సాధించే నైపుణ్యం కలిగి వుంటారు. వీరికి కోపం ఎక్కువ. ఓర్పు, సహనశక్తి, వాక్చాతుర్యత, గంభీరము, ఇతరులను ఆకర్షించి వశీకరణ చేసుకొను శక్తి వీరికి సహజ లక్షణాలు. తమకు రాబోయే కష్టాలను ముందుగానే గ్రహించి తగు జాగ్రత్త వహించగలరు. కొందరు పరిమార్థ పరమైన వేదాంత జీవితమును గడుపు వారగుదురు. వీరు దేశభక్తులై దేశాభివృద్ధి కొరకు పాటుపడెదరు.

వీరు శాంతచిత్తము కలగినవారు. మెత్తని స్వభావము, పరోపకార బుద్ధి యుండును. సహజముగా ధనవంతుల ఇండ్లయందు జన్మించెదరు. శక్తిసామర్థ్యాలు, చురుకుదనము, బలము, కార్యశీలత కలిగి వుంటారు. అయితే ఈ సమర్థతలను క్రమమార్గాన పెట్టుకోవటం చాలా అవుసరం. లేకుంటే చాలా అనర్థాలకు దారితీయగలవు. హింసావాదులు నిర్భయంగా సంచరిస్తుంటారు. వీరి కంఠ ధ్వనికి అందరూ పరవశిస్తారు. వీరిలో అనూహ్యమైన మహత్తర శక్తి దాగి వుంటుంది. అది అందరినీ ఉత్తేజ పరచి వీరి వైపునకు ఆకర్షించేటట్లు చేస్తుంది. సంగీత, సాహిత్య, శిల్ప, వైద్య, గణితశాస్త్రము లందభిమాన ముండును. వ్యాపారమునందు, దేశాభివృద్ధి కార్యక్రమము లందు మంచి తెలివితేటలు గలవారగుదురు. డిగ్రీలు పుచ్చుకొనుట లేక విశ్వవిద్యాలయ పట్టభద్రులగుట జరుగును. ఆధిపత్యం పెత్తనము వహించుట, ఉన్నత స్థానములు కలిగి యుందురు. సాధ్యమైనంత వరకు ప్రతి విషయమునందున సామరస్య ధోరణి వహించెదరు. అదుపు తప్పినప్పుడు అన్ని విధములుగా ప్రయత్నించి ఆ విషయమును సాధించెదరు. శత్రువులను పైతము మిత్రులుగా మార్చగలరు. వీరి వాక్పటిమ, వ్రాతలు అద్భుతముగా నుండి ప్రతికూలురకు సిగ్గు కల్గు లాగున చేయును. 40వ సం॥ యోగారంభ మగును. కానీ 42-43 సం॥లలో అనారోగ్యము, గండములు కల్గును. తీరిక అనునది లేక తాము చేయు పనులందు ఎక్కువ పనిని

సమధికోత్సాహంతో నిర్వహించెదరు. వీరికి ఆశయములు చాలా గొప్పవి. ఆచరణ స్వార్థముతో కూడినవి. వీరికి జీవితము నందు గొప్ప అపకీర్తి ఒకటి తటస్థింపగలదు. లౌకిక ప్రపంచము నందు గొప్ప అదృష్టవంతులు. కానీ వీరికి శత్రుబాధలు అధికము. వీరు ఇతరులచే హత్య చేయబడుట గానీ, ఇతరులను హత్య చేయుట గానీ జరగును. వీరిలో గొప్ప గొప్ప శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు, డాక్టర్లు, జర్నలిస్టులు, కవులు, రాజకీయ నాయకులు, వ్యవసాయదారులు, వ్యాపారస్తులు, సినీరంగమునకు సంబంధించిన వారు, జ్యోతిష శాస్త్రవేత్తలు, సంగీత విద్వాంసులు, వివిధ శాఖలలో నుద్యోగస్థులు నుండగలరు. సాధారణంగా ఈ నెలలో పుట్టినవారు రాజయోగ జాతకులు కాగలరు. ఆశామోహము లధికము. కొందరు పరమ వేదాంత విజ్ఞానులై తమ బోధల ద్వారా ప్రజాచైతన్యమును కలిగించగలరు. సర్వసంగ పరిత్యాగులు కూడా కలరు. సుమారు 70 సం౹౹ ఆయుర్ధాయము. జీవితంలో కష్టము, సుఖము గూడా పరిపూర్ణంగా అనుభవింప గలరు. అఖండ కీర్తి, భూ, గృహ, వాహన సౌఖ్యాలు కలిగి వుంటారు. విదేశ విద్య లుండగలవు. వీరి పేరు చిరస్థాయిగా వెలుగొందును.

గురునానక్, రాణీ ఝాన్సీలక్ష్మీభాయి, ఇందిరాగాంధీ, చక్రవర్తుల రాజగోపాలాచారి, ఎడ్వర్ట్ **VII**, జవహర్ లాల్ నెహ్రూ, జగదీశ్ చంద్రబోస్, షీర్, జనరల్ చార్లెస్‌డిగాల్, ద్వారం వెంకటస్వామి నాయుడు, బి.యన్.రెడ్డి (దర్శకుడు), రూజ్వెల్టు **(U.S.A.)** మొదలగు విఖ్యాత పురుషులు ఈ నెలలోనే జన్మించి యున్నారు.

# డిశంబర్

ఈ నెలలో జన్మించిన స్త్రీ పురుషులు చాలా నిర్భయులు. దగాకోరు తనము, అన్యాయము, మోసము, అక్రమము వీరికి గిట్టదు. న్యాయవర్తనులై లోకోపకారమునకు పాటుపడెదరు. శాంతి, సామరస్యము, లోకోపకారత, మానవత్వము, సానుభూతి, సమయోచిత బుద్ధి వీరికి సహజ గుణములు. ప్రతి విషయము నందును మంచి చెడ్డలు గమనించు శక్తి వీరికి కలదు. స్వలాభాపేక్ష వున్ననూ, ఒకానొకప్పుడు తమకు సర్వస్వమును త్యాగమొనర్పగల మనస్తత్వము. వీరు బాల్యంలో ఆకతాయిలుగా తిరిగినా ఆకస్మాత్తుగా మార్పు

గలిగి, చక్కని విద్యాబుద్ధులు గలవారగుదురు. ఏ విషయమునైననూ అతి సూక్ష్మముగా గ్రహింపగల వివేచనాశక్తి ఉండును. వ్యాయామములు, యోగ్యాభ్యాసములుచేసి, పుష్టిని, శక్తిని సంపాదించెదరు. వీరి కిష్టమైన విద్యలయందు, వృత్తుల యందు కొనసాగిన యెడల బాగుగా రాణించి పైకి వత్తురు. వాతాధిక్య శరీరమైనందువలన తరచూ అనారోగ్యములు సంభవింప గలవు. వీరేచేయు వృత్తులయందు బాధ్యత, యోచనా కలిగి అట్టి పనిని సక్రమంగా నిర్వర్తించెదరు.

వీరిది నిలకడలేని జీవన విధనమై యుండును. ఎట్టి వృత్తినైననూ సునాయానముగా స్వీకరించి నిర్వహింపగల సమర్థులు. జనబాహుళ్యమున కుపయోగించు సంస్థలకు విరాళము లిచ్చుట, సేవచేయుట వీరి కభిమతము. నమ్మినవారి యెడల గౌరవ భావము, దీనజనుల పట్ల దయ, శత్రువుల పట్ల సానుభూతి జూపగల మహనీయులగుదురు. కొందరు 17 సం॥ వయస్సులో దేశము పట్టిపోయి, అడువులలో, పర్వతాలలోను నివసించి తిరిగి వచ్చిన తర్వాత గొప్పవారగుదురు. వీరికి 27 సం॥ల కల్లా విద్యా పూర్తి కాగలదు. 32వ సం॥ నుండి యోగదశ ప్రారంభించును. ఇతరుల వలన విద్యా విఘ్నములు, ఆస్థినష్టము జరుగగలదు. కొందరు వేదాంత విద్యా కోవిదులై స్వమతవ్యాప్తికి బద్ధకంకణులయ్యెదరు. కొందరు దైవిక శక్తులను సాదించి, ప్రపంచమునకు తమ లీలలద్వారా అద్భుతములు చూపించగలరు. ఇట్టివారు అప్పుడప్పుడూ లౌకిక ప్రపంచ వ్యవహారములందు, రాజకీయాల యందు జోక్యము చేసుకొనుచుండగలరు. నిర్మొగమాటముగా మాట్లాడుట వలన కొందరు శత్రుత్వము వహించి వీరి కపకారములు తలపెట్టెదరు. కొందరు ఉద్యోగస్తులు గాను, వ్యాపార, వ్యవసాయముల ద్వారానూ జీవించెదరు. వీరిలో జ్యోతిష్యశాస్త్ర వేత్తలు భూగోళ, వేదాంత, వ్యాకరణ శాస్త్రజ్ఞులు, ప్రముఖ రాజకీయవేత్తలు, సంగీత విద్వాంసులు, లలితకళలు, జర్నలిస్టులు, తాంత్రికులు, పోలీస్ ఆఫీసర్లు, మతప్రవక్తలు, పౌరాణిక హరికథా పండితులు, మత సంబంధ కార్యములు నిర్వహించువారు. సైనిక శాఖోద్యోగులు మొదలగువారుండగలరు. ఈ నెలయందు జన్మించినవారు మూడు రకములుగా విభజింపబడి ఉన్నారు. ఒకటవ రకంవారు యితరులను హేళనచేయు స్వభావము కలిగి, ధనసంపాదనమే ప్రధాన లక్ష్యము గా నుండి డాంబిక ప్రవనులై యుందురు. రెండవ రకం వారు అతి చురుకైన బుద్ధి కలిగి అస్థిరత్వంగా వుంటూ, ప్రతి విషయంలోనూ అతికిపోతూ వుంటారు. వీరు చేసిన తప్పును ఎంతమాత్రం

ఒప్పుకొనరు. వీరికి దాంపత్య సుఖము తక్కువ. వీరికి భార్యవలన మాత్రమే గౌరవ మర్యాదలు కలుగుతాయి. నూతన ప్రయత్నాలు, విశేషమైన అధికారము, ఉద్యోగము కలిగి అదృష్టవంతులు కాగలరు. వీరికి సంపూర్ణాయర్థాయ మున్నను; 26, 45, 54, 53, 62 సం॥లలో ఆరోగ్య భంగములు, గండములు కలుగును. ఒక మూడువరకం వ్యక్తులు నిస్వార్థ సేవాపరాయణులై, ప్రాపంచిక భోగములకు దూరంగా కాలం గడుపువారగుదురు. వీరు యోగాభ్యాసాది సాధనల ద్వారా బ్రహ్మజ్ఞానము నార్జించి తపోధను లయ్యెదరు. ఖండ ఖండాంతరముల యందు మత ప్రచారము గావించి, తమ దివ్యత్వమును, మహిమలను వెల్లడి చేయగలరు. వీరిలో మరి కొందరు ప్రజా బహుళ్యమునకు దగ్గరగా జేరి వారి సాదన బాధక పరిస్థితులను జాలినొంది, వారి బాగుకోసమే కృషి సల్పెదరు. కొన్ని సమయములం దిట్టివారు రాజకీయంగా విప్లవములు లేవనెత్తి ప్రభుత్వమున కెదురునిచ్చి అనేక కష్టనష్టములను పొందెదరు.

డిసెంబర్ నెలలో వివిధ తరగతులకు జెందిన వ్యక్తుల జన్మింప వచ్చును. సామాన్య మానవుడు మొదలు మహారాజులవరకు అనేక వృత్తులు గలవారు. ఈ మాసమందు జన్మించెదరు. ఈ నెల జాతకులకు, ఆగష్టు, నెల వారికి కొన్ని కొన్ని పోలిక లుండగలవు. రవి, శని, గురువులు బాగా బలం గలవారు ఉత్తమ శ్రేణికి జెంది అన్ని విధములా అదృష్టవంతులై అధికార, కీర్తి, గౌరవాదులు, ధన, భూ గృహ, వాహన, భోగభాగ్యములు గలవారై, సుఖ సౌఖ్యముల నందెదరు. రవి, గురులు మాత్రమే బలము కలవారై యున్న, విద్యా, వినయములు, కీర్తి – ప్రతిష్ఠలు గలవారై, ఖ్యాతి నార్జింపగలరు. కేవలము గురువు మాత్రమే బలము గలవాడైన అన్న వస్త్రాదులకు లోటులేని సామాన్య జీవనులయ్యెదరు. రవి, శని, గురువులు బలహీనులై, బుధ, శుక్రులు బలవంతులై యున్నవారు, వ్యసనవరులై, జీవితంలో అనేకానేక కష్టనష్టములు ప్రాప్తించి, దుర్వ్యశనము గడించెదరు.

ప్రభువు ఏసుక్రీస్తు, శ్రీశారదామాత, రామకృష్ణపరమహంస భార్య, జార్జి చక్రవర్తి **VI**, కొసిగిన్ (రష్యా), రిచర్గ్ యం. నిక్సన్, డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్, నొస్త్రాదమీల్ (జ్యోతిష శాస్త్రవేత్త) మేక్స్ ముల్లర్, న్యూటన్, మహమ్మదాలీజిన్నా, కెప్లర్, మదనమోహనమాలవ్యా మొదలగు గొప్ప వ్యక్తులు ఈ డిసెంబర్ నెలలో జన్మించి యుండిరి.

## ప్రతీ రోజూ ఉదయాది గ్రహములు పరిపాలించు కాలచక్రము (హోరా టేబుల్)

| వారం | కాలం | 6 మొ 7 | 7 మొ 8 | 8 మొ 9 | 9 మొ 10 | 10 మొ 11 | 11 మొ 12 | 12 మొ 1 | 1 మొ 2 | 2 మొ 3 | 3 మొ 4 | 4 మొ 5 | 5 మొ 6 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆది | పగలు | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని |
| | రాత్రి | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ |
| సోమ | పగలు | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి |
| | రాత్రి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు |
| మంగ | పగలు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర |
| | రాత్రి | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర |
| బుధ | పగలు | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ |
| | రాత్రి | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని |
| గురు | పగలు | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ |
| | రాత్రి | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి |
| శుక్ర | పగలు | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు |
| | రాత్రి | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర |
| శని | పగలు | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర |
| | రాత్రి | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ |

F ప్రతి దినము సూర్యోదయ, సూర్యాస్తమయ కాలములుబట్టి ఒక గంట కాలము కలుపుకొని ఫలములు చూచేది F

## సూక్ష్మ హోరా టేబుల్

| ఉదయం నుండి నిమిషములు / హోరాధిపతులు | 0 to 0 4<br>0-28 to 0-32<br>0-56 TO 1-00 | 0-4 to 0-8<br>0-32 to<br>0-36 | 0-8 to 0-12<br>0-36 to<br>0-40 | 0-12 to 0-16<br>0-40 t0<br>0-44 | 0-16 to<br>0-20<br>0-44 to<br>0-48 | 0-20 to<br>0-24<br>0-48 to<br>0-52 | 0-24 to<br>0-28<br>0-52 to<br>0-56 |
|---|---|---|---|---|---|---|---|
| రవి | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ |
| చంద్ర | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ |
| కుజ | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు |
| బుధ | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి | శుక్ర |
| గురు | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర | శని |
| శుక్ర | శుక్ర | బుధ | చంద్ర | శని | గురు | కుజ | రవి |
| శని | శని | గురు | కుజ | రవి | శుక్ర | బుధ | చంద్ర |

**చూచేపద్ధతి :** హోరాధిపతికిగల 1 గంట కాలంలోనూ ప్రతి 4 నిమిషములకు, హోరాధిపతి మొదలుకొని వరుసక్రమంలో సూక్ష్మహోరాధిపతులు సంచరిస్తుంటారు. పై టేబిల్‌లో గంలోగల ప్రతి నాలుగు నిమిషముల కాలమునకు క్రిందగా హోరాధిపతికి యెదురుగా సూక్ష్మహోరాధిపతి సూచింపబడ్డాడు.

**ఉదా :** బుధవారం : సా॥ 4 నుంచి 5 గం.వరకు హోరాధిపతి గురువు. మనకు 4–42 నిమిషములకు సూక్ష్మ హోరాధిపతి కావాలంటే పై టేబుల్ హోరాధిపతి బుధుని కెదురుగా చూస్తే 40 to 44 నిమిషముల కాలం వున్న గడి క్రింది సూక్ష్మ హోరాధిపతి గురువు అని తెలుస్తుంది.



ఆదిపూడి వేంకట శివ సాయిరామ్ గారి రచనలు
శ్రీ గణేశారాధన
సుబ్రహ్మణ్యారాధన
నవగ్రహారాధన
శ్రీ ఆదిత్యారాధన
శ్రీ లక్ష్మీ ఆరాధన
శ్రీ శివ ఆరాధన
శనగ్రహారాధన
శ్రీ సాయి ఆరాధన
హనుమదారాధన
రుద్రాక్షలు
నవరత్నములు
శ్రీ గణేశోపాసన
మోహన్ పబ్లికేషన్స్,
కోటగుమ్మం-అజంతాహోటల్ ఎదుట రాజమండ్రి-1. ఫోన్.246 2565

# హోరాధిపతుల ప్రాధాన్యత

కాలగమనంలో భూలోకవాసులకు శుభాశుభ ఫలితాలను అందించేవారు నవగ్రహాలు. అట్టి గ్రహాలు తమ కక్ష్యా సంచారమందు భూమికి తమ కిరణశక్తి కేంద్రీకృతమైన సమయమే హోరాకాలము. ఇట్టి గ్రహహోరాకాలములను గుర్తించి ఆయా సమయములందు ఆ గ్రహాధిపత్యము కలిగిన వ్యక్తులు ఏ కార్యము ప్రారంభించిననూ దిగ్విజయంగా వుంటుంది. 1వ సంఖ్యగలవారు రవిహోర యందు, 2వ సంఖ్య గలవారు చంద్రహోరయందు, ఆ ప్రకారం ఆ గ్రహ సంఖ్యలు గలవారు. ఆ గ్రహ హోరలో తమ ముఖ్యమైన పనులు నెరవేర్చుకోవచ్చును. 4వసంఖ్య గలవారికి రవిహోర, 7వ సంఖ్య గలవారికి చంద్రహోర ప్రాధాన్యమైనవి. అనుకూలమైన హోరయందు సూక్ష్మహోరా సమయమును గూడా పరిశీలించి, హోరాధిపతి, సూక్ష్మ హోరాధిపతి గూడా తమ స్వంత సంఖ్య గలవారైన యెడల అట్టి సమయమునందు ఏపనికైనా ఎదురుండదు. ఇది సంఖ్యాశాస్త్రము యొక్క ఉద్దేశ్యము, కానీ మన పూర్వ జ్యోతిష సాంప్రదాయరీత్యా యెల్లరకూ గురు, శుక్ర, చంద్ర హోరలు శుభమైనవిగాను;కుజ, బుధ హోరలు మధ్యమ ఫలితములైనవిగాను; రవి, శని హోరలు అశుభమైనవిగానూ చెప్పబడి యున్నవి. అవియునుగాక, రవికి రాజకీయములు, వ్యవహారములు, రాచకార్యములు, పదవులు, పట్టాభిషేక ములు, సన్మానములు, ఉద్యోగ సంబంధము గల పనులు ముఖ్యమైనవి. అలాగే,

# హోరా కాలములో చేయు పనులు

**1. రవి :** రాజకీయ వ్యవహారములు, నోట్లు, దస్తావేజులు వ్రాయుటకు, క్రమవిక్రయాదులకు, ఉద్యోగ ప్రయత్నములకు, అప్లికేషనులు వ్రాయుటకు, సన్మానములకు, దావా, అపీళ్ళు చేయుటకు, ప్లీడర్లను, వైద్యులను కలుసుకొనుటకు సాహస కార్యములకు, అధికార దర్శనమునకు, చట్ట సంబంధమైన వ్యవహారములు నడుపుటకు మంచిది.

**2. చంద్ర :** ఉద్యోగములో ప్రవేశం, వ్యవసాయం, తోటపనులు, పెద్దలను దర్శించుట, స్త్రీలను కలియుట, నీటి ప్రయాణము, గృహసంబంద పనులు, నూతులు, చెఱువులు త్రవ్వుటకు, నూతన ఆభరణములు ధరించుటకు, వెండి పాత్రలు వాడుకొనుట, భుజించుట, తెలుపు వస్తు వ్యాపారములకు, స్థల మార్పులకు మంచిది.

**3. కుజ :** సాహస కార్యములకు, కృషికి, అగ్ని సంబంధమగు పనులు చేయుటకు, సైన్యములో చేరుటకు మంచింది. పొయ్యి వేయుటకు, శుభకార్యములకు మంచిదికాదు. కష్టనష్టములు, విరోధములు, చిక్కులు కలుగును. అశుభమైనది. గ్యాస్ స్టౌ, ఫ్రిజ్, మిక్సీ, గ్రైండర్ మొ॥నవి వాడుటకు మంచిది.

**4. బుధ :** వ్యాపారమునకు సంబంధించిన పనులు, శుభ ప్రయత్నములు, నూతన కట్టుబడులకు, సమస్త వ్రాత పనులు, ప్రయాణమునకు, జ్యోతిష, శిల్ప, గణితములు నేర్చుకొనుటకు, రాయబారము సలుపుటకు, స్వర్ణ, వస్త్ర వ్యాపార విషయములకు మంచిది.

**5. గురు :** ఔషధ సేవకు, బాకీలు వసూళ్ళకు, లాటరీలు వేయుట, నూతన వస్తు వస్త్రాదులు ధరించుట, ఉద్యోగం, పిల్లలను ఉయ్యాలలో వేయుట, నూతన గ్రంథ పఠనము, వివాహ ప్రసంగములకు, అన్నిరకములైన శుభకార్యము లకు, ధనము బ్యాంకులలో నిల్వ చేయుటకు మంచిది.

**6. శుక్ర :** స్త్రీ – పురుషుల సమాగమం, శుభప్రయత్నములు, స్త్రీలతో ప్రసంగము, నూతన వస్తు వస్త్రధారణ, ప్రయాణం, ఔషదసేవ, పత్యం పెట్టుట, అలంకారములు చేయించుట. నిశ్చయ తాంబూలములకు, తీర్థయాత్రలు చేయుటకు, అధికారులకు కలుసుకొనుటకు, నూతన వాహనములు ఉపయోగించుటకు అన్నింటికి శుభం.

**7. శని :** సేవకావృత్తికి, ఇనుము, మినుగులు, నూనె, తారు కీలు, చేపలు, ఆయిల్సు, పాతయినుము వ్యాపారములకు, భూమి వ్యవహారములందు మంచిది. సేవకావృత్తియందు ప్రవేశించుటకు మంచిది. మిగిలిన ఎట్టికార్యములు చేయరాదు.

**స్వంత హోరాధిపతి కాలంలో** :- స్వంత సూక్ష్మ హోరాధిపతి కాలం అత్యంత శుభప్రదం.

**స్వంత హోరాధిపతి కాలంలో** :- మిత్ర సూక్ష్మ హోరాధిపతి కాలం- సామాన్య శుభప్రదం.

**స్వంత హోరాధిపతి కాలంలో** :- సమ సూక్ష్మ హోరాధిపతి కాలం- మిశ్రమ ఫలప్రదం.

**స్వంత హోరాధిపతి కాలంలో** :- శత్రు సూక్ష్మ హోరాధిపతి కాలం- కార్యాటంకం,ఆలస్యం.

**మిత్ర హోరాధిపతి కాలంలో** :- స్వంత సూక్ష్మ హోరాధిపతి కాలం- శుభప్రదం.

**మిత్ర హోరాధిపతి కాలంలో** :- మిత్ర సూక్ష్మ హోరాధిపతి కాలం- సామాన్య శుభం.

**మిత్ర హోరాధిపతి కాలంలో** :- సమ సూక్ష్మ హోరాధిపతికాలం - మిశ్రమఫలం.

**మిత్ర హోరాధిపతి కాలంలో** :- శత్రు సూక్ష్మ హోరాధిపతి కాలం - అరిష్టప్రదం

**సమ హోరాధిపతి కాలంలో** :- స్వంత సూక్ష్మ హోరాధిపతి కాలం - సామాన్య శుభప్రదం.

**సమ హోరాధిపతి కాలంలో** :- మిత్ర సూక్ష్మ హోరాధిపతి కాలం - మిశ్రమ ఫలప్రదం.

**సమ హోరాధిపతి కాలంలో** :- సమ సూక్ష్మ హోరాధిపతి కాలం - విఘ్నములు ఆలస్యం.

**సమ హోరాధిపతి కాలంలో** :- శత్రు సూక్ష్మ హోరాధిపతి కాలం - అపజయం, అశుభం.

శత్రు హోరాధిపతికాలం ఏ విషయమునందూ పనికిరాదు. ఈ స్వంత, మిత్ర, సమ, శత్రు తేడాలు టేబిల్ నెం. 2 లో చూడగలరు.

## సంవత్సర ఫలాధిపతులు

| జన్మించిన నెలలు / జనన తేదీలు | జనవరి | ఫిబ్రవరి | మార్చి | ఏప్రిల్ | మే | జూన్ | జూలై | ఆగష్టు | సెప్టెంబర్ | అక్టోబర్ | నవంబర్ | డిశంబర్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1-10-19-28 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 1 | 1 | 3 | 4 | 5 |
| 2-11-20-29 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 1 | 2 | 2 | 4 | 5 | 6 |
| 3-12-21-30 | 5 | 6 | 7 | 8 | 9 | 1 | 2 | 3 | 3 | 5 | 6 | 7 |
| 4-13-22-31 | 6 | 7 | 8 | 9 | 1 | 2 | 3 | 4 | 4 | 6 | 7 | 8 |
| 5-14-23 | 7 | 8 | 9 | 1 | 2 | 3 | 4 | 5 | 5 | 7 | 8 | 9 |
| 6-15-24 | 8 | 9 | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 6 | 8 | 9 | 1 |
| 7-16-25 | 9 | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 7 | 9 | 1 | 2 |
| 8-17-26 | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 8 | 1 | 2 | 3 |
| 9-18-27 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 9 | 2 | 3 | 4 |

**తెలుసుకొను విధానం** : ఎవరి జన్మతేదీకి ఎదురుగా వారు పుట్టిన నెలకు క్రింది గడిలోనున్న ఒక సంఖ్యకు (సెంచరీని తీసివేసి) కావలసిన సంవత్సర సంఖ్యను కలిపి, ఆ మొత్తం ఏక సంఖ్య చేయగా అది సంవత్సర ఫలాధిపతి సంఖ్య అగును.

**ఉదాహరణ :**

జనవరి నాల్గవతేదీన పుట్టిన వారికి పై టేబుల్ ప్రకారం ధృవక సంఖ్య 6 వచ్చింది. 1983వ సంవత్సరమునకు ఫలాధిపతిని తెలుసుకోవాలంటే ఈ 1983లో సెంచరీ 19ని వదలి, మిగిలిన 83ను ధృవక సంఖ్యకు కలపాలి. 83+6=89. 8+9=17 - 1+7=8. అలా కలిపి ఏకసంఖ్య చేయగా వచ్చినది 8. ఇది 1983వ సంవత్సరమునకు ఫలాధిపతి సంఖ్య.

ఈ ప్రకారం 2000 సంవత్సరముల వరకు చేయవచ్చు. ఆ తర్వాత అనగా 2001వ సంవత్సరం నుంచి ఫలాధిపతి సంఖ్యకు అనగా 1 కలిపి చూచుకోవాలి.

**మాసాధిపతిని తెలుసుకొనుట :**

సంవత్సర ఫలాధిపతి సంఖ్యకు ఆ సంవత్సరంలో ఏ మాస సంఖ్య, కలిపితే ఆ మాసఫలాధిపతి సంఖ్య వస్తుంది.

ఉదా :- సంవత్సర ఫలాధిపతి సంఖ్య డిశంబర్ నెలకు ఫలాధిపతి కావాలంటే 8+12=20=2 మాసాధిపతి సంఖ్య 2 అవుతుంది.

**దినాధిపతిని తెలుసుకొనుట :**

ఏ తారీఖున దిన ఫలాధిపతిని తెలుసుకోవలెనో ఆ మాసాధిపతి సంఖ్యకు ఆనాటి తారీఖును కలిపిన దిన ఫలాధిపతి అగును.

ఉదా:- 14 తారీఖునకు కావలెనన్న, మాసాధిపతి సంఖ్య 2+14=16 1+6=7. ఇదే దిన ఫలాధిపతి సంఖ్య జనవరి 4వ తేదీ పుట్టినవారికి, 13-12-1983వ తేదీన సంవత్సరాధిపతి (3) శని, మాసాధిపతి (2) చంద్రుడు, దినాధిపతి (7) కేతువు అవుతారు.

## సంవత్సరాధిపతుల ఫలితం

1. **రవి సంవత్సరాధిపతియైన :-** ఈ సంవత్సరము అదృష్టప్రదంగా వుంటుంది. ఆత్మ విశ్వాసంతో నమ్మకంగా చేసే అన్ని పనులు కలిసివస్తవి. మనసులోని కోరికలు నెరవేరి గౌరవ ప్రతిష్టలు కల్గుతవి. ముఖ్య విషయాలలో మాత్రం ఇతరులను నమ్మటం మంచిదిగాదు. శత్రువులున్నా ఏమీ చెయ్యలేరు. జాగ్రత్తగా బాధ్యత కలిగి ప్రవర్తిస్తుంటే అన్నిటా మేలు కలిగి లాభము, సుఖము, జయము కలుగగలవు.

2. **చంద్రుడు సంవత్సరాధిపతియైన :-** ఈ సంవత్సరము క్రొత్త ఆలోచనలతో జీవితమున కుపయోగించగల మంచి మార్పులు సంభవించే కాలము. కానీ అజాగ్రత్తవల్ల, అసమర్థతవల్ల వచ్చిన అవకాశములు పాడుకాగల సూచనలున్నవి. ఏదో ఒక అపాయం కలుగవచ్చు. దురాశాపరులవల్లగానీ, మోసగాండ్ర వల్లగడానీ వంచింప బడే ప్రమాదమున్నది. గుట్టుగా గుంభనగా జాగ్రత్తగా మెలగాలి.

3. **గురువు సంవత్సరాధిపతియైన :-** ఈ సంవత్సరము శుభాశుభ మిశ్రమ మైనది. క్రొత్త క్రొత్త ఆలోచనలు కల్గి పాత పద్ధతులు మార్చి నూతన మార్గాలలో ప్రవేశిస్తారు. ఆరోగ్యం బాగానే ఉంటుంది. కానీ కుటుంబం కొరకు విరివిగా ధనవ్యయం కాగలదు. జయాపజయములు, లాభనష్టాలు సమంగా వుంటవి. మెలకువగా ప్రవర్తిస్తుండాలి.

4. **రావువు సంవత్సరాధిపతియైన :-** ఈ సంవత్సరము చాలా దుర దృష్టకర మైనది. స్థాన చలనాలు ఎక్కువగా వుంటవి. మీ అభిప్రాయాలు మారుతూ ఉండగలవు. ముందు జీవితానికి నష్టం కలిగించే విధానాలు కొనసాగవచ్చు. శత్రువులెవరో మిత్రులెవరో గుర్తించకుండా ఇతరుల మాటలు నమ్మి మోసపోగలరు. అవవాదులు, అవాంతరాలు సంభవిస్తవి. మీ గురించి తప్పుడు ప్రచారం సాగే ప్రమాదమున్నది. కలతలు, కష్టనష్టాలు తప్పకపోవచ్చు. ఎవరినీ నమ్మదగిన కాలంకాదు. మీ బుద్ధి బలంతో ఓర్పుగా ప్రవర్తించాలి.

5. **బుధుడు సంవత్సరాధిపతియైన :-** ఈ సంవత్సరము ఆర్థిక పరమైన వ్యాపార వ్యవహారాలలో అనుకూలంగానే ఉంటుంది. కానీ యితర వ్యవహారాలు ప్రమాదకరంగా తయారవుతవి. నిప్పు, నీరు, జనసమర్థం వీటికి దూరంగా వుండటం మంచిది. అనురోని ప్రమాదాలు తటస్థింప వచ్చును. లాటరీలు, పందెములు, జూదాలలో నష్టాలు విపరీతంగా ఉంటవి. జాయింటు వ్యాపారాలు నష్టపోతారు. పాత వ్యాపారాలు మార్చటం అంత మంచిదికాదు. సామాన్యులు మాత్రం సౌమ్యంగాను, జాగ్రత్తగాను గడపవలసిన కాలం అంతర్జాతీయ నాయకులు, వడ్డీ వ్యాపారస్తులు, ముఖ్యమైన ఉద్యోగాలు చేయు వారలకు మాత్రం కొంత బాగుంటుంది.

6. **శుక్రుడు సంవత్సరాధిపతియైన :-** ఈ సంవత్సరం చాలా అదృష్టమైనది. ధన సంపాదనకు అనుకూలమైన కాలము. అకస్మాత్తుగా అన్ని రంగాలలోను కలసి వస్తుంది. అనేక అభివృద్ధికరమైన మార్పులు సంభవిస్తవి. నూతన మిత్రుల సహాయ సంపత్తు లభించి ముందు జీవితానికి కావలసిన ఏర్పాట్లు చేసుకోగలరు. వృత్తి యందనుకూలత లాభం కలుగుతుంది.

7. **కేతువు సంవత్సరాధిపతియైన :-** ఈ సంవత్సరము దురదృష్టము వెతుక్కుంటూ వస్తుంది. చెడు ఫలితాలు, ప్రమాదాలు కలుగవచ్చు. ముఖ్యంగా కుటుంబంలోని ముఖ్యులకు ఏదో విపత్కర ప్రమాదం కలుగుతుంది. అభివృద్ధియొక్క శక్తి సామర్థ్యాల మీద ఆధారపడి వుంటుంది. అశాంతి, ఆశాభంగం, వృధాప్రయాస కల్గి, అనేక కష్టనష్టాలకు గురికావలసి వస్తుంది.


8. **శని సంవత్సరాధిపతియైన :-** ఈ సంవత్సరం ఎక్కువగా మిశ్రమ ఫలితాలు కలుగును. మబ్బులు పట్టిన ఆకాశంలాగా మనసు వుండును. బుద్ధిమాంద్యము సంభవించి ఏ పనీ చురుకుగా చేయలేరు. లాటరీలు, జూదాలు, పందెములు లాభించవు. ఇతరులను నమ్మటం అంత మంచిదికాదు. ప్రతిపనీ స్వయంగా చూచుకుంటూ ధైర్యంగా వుండాలి. తగిన గ్రహశాంతులు చేసుకొని, ధృఢమైన సంకల్పంతో చేసేపనులు కొంతవరకు అనుకూలించగలవు.

9. **కుజుడు సంవత్సరాధిపతియైన :-** ఈ సంవత్సరము సామాన్యంగా లాభదాయకమైనదే అయినా చాలా విచిత్రమైన సంఘటనలు తటస్థ పడతవి. కుటుంబములో సన్నిహితుల ద్వారా గూడా మోసగించ బడతారు. మీరు ఆశించే ఫలితాన్ని మీ ప్రక్కవారు చాలా చాకచ్యంగా పొందజూస్తారు. మీ ప్రక్కల చేరే వారంతా శ్రేయోభిలాషులని నమ్మవద్దు. చాలా జాగ్రత్తగా మెలుగుతుండాలి. అగ్ని, నీరు వలన అపాయములు కలుగవచ్చు. డాక్టర్లు, ఆయుధాలతో పనిచేసేవారు; మందుల వ్యాపారస్తులు, పరిశ్రమలు, మిల్లులు, ఫ్యాక్టరీలతో పనిచేసే వారికి, వీళ్ళకు సంబంధించిన వ్యాపారస్థులకు లాభసాటిగా వుంటుంది. ఇతరులకు అంత మంచిదికాదు.

## మాసాధిపతులు

| ఫలాధిపతి కావలసిన మాసములు / సంవత్సరాధిపతి సంఖ్యలు | జనవరి | ఫిబ్రవరి | మార్చి | ఏప్రిల్ | మే | జూన్ | జూలై | ఆగష్టు | సెప్టెంబర్ | అక్టోబర్ | నవంబర్ | డిశంబర్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 1 | 2 | 3 | 4 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 1 | 2 | 3 | 4 | 5 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 4 | 5 | 6 | 7 | 8 | 9 | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 5 | 6 | 7 | 8 | 9 | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 6 | 7 | 8 | 9 | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 7 | 8 | 9 | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 1 |
| 8 | 9 | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 1 | 2 |
| 9 | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 1 | 2 | 3 |

**చూచే విధానం :** ఏ నెలలో ఫలాధిపతిని తెలుసుకోవాలో ఆ నెలకి క్రింది భాగంలో సంవత్సర ఫలాధిపతి సంఖ్యకు ఎదురుగా ఉన్న గడిలోన సంఖ్యాధిపతియే ఆ మాసాధిపతి.



## మాసాధిపతుల ఫలితాలు

1. **మాసాధిపతి రవి.** తూర్పు దిశగా ప్రయాణములు కలుగ వచ్చును. శారీర త్రిప్పట అధికం. పనులన్నీ శ్రమతో కూడి వుంటవి. ఒత్తిడి, నిరుత్సాహము, ఆశాభంగములు కలుగవచ్చు. కోపాన్ని తగ్గించుకొని ఓర్పుగా మెలిగితే మంచిది.

2. **ఈ మాసాధిపతి చంద్రుడు.** కృషి ఫలిస్తుంది. మంచి వర్తమానాలు తెలుస్తవి. సంఘంలో గౌరవ మర్యాదలు లభిస్తవి. మనస్సు నిర్మలముగా నుండి ఆనందాన్ని పొందుతారు. స్త్రీలతో కూడిన పనులు నెరవేరగలవు. ఆర్థికంగా బాగుంటుంది.

3. **ఈ మాసాధిపతి గురువు.** కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. బాకీలు వసూలు అగును. పశ్చిమ దిశగా ప్రయాణములు లాభిస్తవి. ప్రశాంత మయిన జీవితం సాగించెదరు. స్థిరాభివృద్ధి, ధనాదాయం బాగుంటుంది. దైవకార్యక్రమాలుంటవి.

4. **ఈ మాసాధిపతి రాహువు.** మనోధైర్యం బాగుంటుంది. యుక్తిగా వ్యవహరిస్తుంటారు. తొందర పనులుంటవి. కొలది అస్వస్తత కలుగవచ్చును. వ్యసనములకు దూరంగా వుండటం మంచిది. స్వల్ప తగాదాలు, పేచీలు, స్మశాన దర్శనం కలుగును.

5. **ఈ మాసాధిపతి బుధడు.** ప్రయత్నాలు నెరవేరగలవు. భవిష్యత్‌కు సంబంధించి యోచన చేస్తారు. వ్యాపారాభివృద్ధి కలుగుతుంది. హాస్యప్రసంగాలు బంధుమిత్రులతో ఉల్లాసంగా కాలం గడుపుగలరు.

6. **ఈ మాసాధిపతి శుక్రుడు.** సుఖసంతోషాలు, ఆనందభోగాలు లభిస్తవి. స్త్రీల యందాసక్తి అధికం, వ్యసనములు కలుగవచ్చును. నూతన పరిచయము లేర్పడును. ఖర్చులధికం, అయినా రాబడి బాగుంటుంది వినోదకార్యక్రమాలుంటవి.

7. **ఈ మాసాధిపతి కేతువు.** ఆధ్యాత్మచింతనలకు తగినకాలం, కోపం అధికంగా కలుగగలవు. ఇతరులతో వాదోపవాదాలుంటవి. మనస్సు చంచలంగా వుంటుంది. తీర్థయాత్రలు, పుణ్యపురుషుల దర్శనం కలుగుతుంది.

8. **ఈ మాసాధిపతి శని.** విరక్త భావాలుండును. కలహాలు, కవ్వింపులు, బద్ధకంగా వుంటారు. అన్ని పనులు ఆలస్యం, నీచజనుల వలన భీతి, దుష్టవార్తలు వినగలరు. నీచకార్యాలలో పాల్గొనటం జరుగవచ్చు. ఆదాయం అంతంత మాత్రం. ఖర్చు అధికం.

9. **ఈ మాసాధిపతి కుజుడు.** అకారణ విరోధాలు కల్గుతవి. శరీరమునకు గాయములు కల్గి రక్తదర్శనం కావచ్చు. వ్యవహారాలలో ఆటంకాలు సంభవింపగలవు. దక్షిణ–నైఋతి దిశలుగా ప్రయాణములు కలిగి ధన నష్టం కలుగుతుంది. శత్రు,రోగ, ఋణబాధలుంటవి. ఆర్థిక ఒత్తిడి, మనసు కఠినంగా వుంటుంది. కోపం అధికం.

## ధినాధిపతులు

| మాసాధిపతి సంఖ్యలు / ఫలితం కావలసిన తారీఖులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1-10-19-28 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 1 |
| 2-11-20-29 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 1 | 2 |
| 3-12-21-30 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 1 | 2 | 3 |
| 4-13-22-31 | 5 | 6 | 7 | 8 | 9 | 1 | 2 | 3 | 4 |
| 5-14-23 | 6 | 7 | 8 | 9 | 1 | 2 | 3 | 4 | 5 |
| 6-15-24 | 7 | 8 | 9 | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7-16-25 | 8 | 9 | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 8-17-26 | 9 | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9-18-27 | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |

**చూచే పద్ధతి :** మాసాధిపతి సంఖ్యకు క్రింది గడిలో ఆయా తారీకులకు ఎదురు గళ్ళలోనున్న సంఖ్యలే ఆయా తేదీలకు దినాధిపతి సంఖ్యలు.

# దినాధిపతుల ఫలితాలు

1. **ఈ రోజు సూర్యదినము.** గొప్పవారిని సందర్శించగలరు. శరీరంలో వేడి అధికం. రాజకీయగోష్ఠి, శరీరశ్రమ కల్గుతవి. వృథాగా తిరగటం వుంటుంది. అకాల భోజనం చేస్తారు. ఆశాభంగము, భీతి ప్రయాణము లుండవచ్చును. కార్యములకు అంతరాయం ఏర్పడగలదు. సాహస కార్యాలలో లాభిస్తుంది.

2. **ఈరోజు చంద్ర దినము.** శుభవార్త వింటారు. మిత్రులతో కలసి ఆనందంగా గడుపుతారు. గౌరవం, మనోనిర్మలత్వం వుంటవి. స్త్రీ సౌకర్యం కలదు.

3. **ఈ రోజు గురుదినము.** పండితులతో పరిచయం కలుగుతుంది. చాలా ఉత్సాహంగా గడప గలరు. మంచి బట్టలు ధరించుట. సుఖ భోజనము, శయ్యాసౌఖ్యములభిస్తవి. కార్యానుకూలత కలిగి లాభకరంగావుంటుంది.

4. **ఈ రోజు రాహు దినం.** అకస్మాత్కలహాలు, అకారణ ధనవ్యయం వుంటవి. తొందరతో గూడిన ప్రయాణాలు, పనులు వుండగలవు. మనసులో తెలియని ఆందోళన, కించిత్ అస్వస్థత, వ్యాపారాలు, కార్యాలు మందం, అకాల భోజనం, శ్రమ.

5. **ఈ రోజు బుధ దినం.** చేసే ప్రయత్నాలు ఫలిస్తవి. మంచి వస్త్రధారణ చేస్తారు. మంచి వార్తలు వింటారు. ఎక్కువ ప్రయోజనం ఉన్నవారితో మాట్లాడగలరు. బంధువులు లేక మిత్రులు రాగలరు. చిక్కులు వుండవు. ధనలాభం కలుగుతుంది.

6. **ఈ రోజు శుక్రదినం.** అధికారులవల్ల కావలసిన పనులు పూర్తికాగలవు. క్రొత్తబట్టలు ధరిస్తారు. నగలు కొనటానికి తగిన రోజు, తాంబూలాది పరిమళ ద్రవ్యాలు ఉపయోగించగలరు. స్త్రీ సౌఖ్యం, ఆనందం, భోగం లభిస్తవి. బాకీలు వసూలు అగును.

7. **ఈ రోజు కేతుదినం.** మనస్సు చంచలంగా ఉంటుంది. కఠిన సంభాష ణలుచేయగలరు. చాలా కోపంగా ఉంటారు. అపకారుల వలన భీతి, ఇతరుల వలన శ్రమ తర్కవితర్కా లుండగలవు. దుష్టజంతువుల వలన ప్రమాదములు గలుగవచ్చు.


**8.** **ఈ రోజు శనిదినం.** హృదయం కలవరంగా వుంటుంది. విపరీతమైన బద్దకంతో ఏ పనియందు శ్రద్ధ ఉండదు. కార్యములకు ఆటంకములు, అనవసరపు శ్రమకు లోనయ్యెదరు. తొందర మాటల వల్ల కలహాలు, విరోధం, దుష్టవార్తలు వినగలరు. ప్రయాణాలు మానివేయుట మంచిది. ప్రమాద సూచనలున్నవి.

**9.** **ఈ రోజు కుజదినం.** ప్రతి పనిలోనూ సంకోచ మేర్పడును. మనస్సు కఠినంగా ఉంటుంది. ధనము, వ్యవహారమునకు సంబంధించి ఆలోచిస్తారు. దూర వార్తలు వింటారు. ప్రయాణ తొందర లుండగలవు. కార్యక్రమములు సాఫీగా సాగవు. అపవాదులు, కలహాలు సంభవించవచ్చును. కోపం తగ్గించి శాంతంగా వుంటే మంచిది. శత్రుబాధలు, గాయాలు, పుండ్లు, ఎదురు దెబ్బలు బాధించగలవు.

## వివాహ పొంతన చక్రం

| స.సంఖ్యలు | అనుకూలమైన సమిష్టి సంఖ్యలు | ప్రతికూల స.సంఖ్యలు |
|---|---|---|
| 1 | 4,5,6 | 2,3,5,8,9 |
| 2 | 3,5,8 | 1,2,3,4,6,7,9 |
| 3 | 6,8,9 | 1,2,3,4,5,7 |
| 4 | 1,7,9 | 2,3,5,6,8, |
| 5 | 2,3,8 | 1,4,5,6,7,9 |
| 6 | 3,6,9 | 1,2,4,5,7,8 |
| 7 | 1,4,8 | 2,3,5,7,9 |
| 8 | 2,4,5 | 1,3,6,7,8,9 |
| 9 | 3,6,7 | 1,2,4,5,8,9 |

**చూచు విధానం :-** వధూవరులలో ఎవరికైనా పుట్టినతేదీ, నెల, సంవత్సరము కలిపి ఏకసంఖ్య చేయగా వచ్చిన సమిష్టి సంఖ్యకు అనుకూలమైన సమిష్టి సంఖ్య గలవారితో వివాహము జరిపించ వచ్చును, ప్రతికూల సమిష్టి సంఖ్యగలవారు పనికిరారు.



## లాటరీలు, రేసులు మొదలగు వాటిలో విజయవంతమైన సంఖ్యలు :

ప్రతిమానవుడూ తనయొక్క అదృష్టాన్ని పరీక్షించుకోవటం సహజం. ఈ అదృష్ట మనేది దైవనిర్ణయం. అయినా మానవ ప్రయత్నం గూడా దాని కనుగుణ్యంగా శాస్త్రబద్ధంగా ఉండాలి. ఒకే తరగతికి జెందిన ఎందరో వ్యక్తులు ఒక విషయంలోనే తమ అదృష్టాన్ని పరీక్షించుకొంటుంటారు. వారి అందిరిలోనూ దైవబలం ఎవరికి ఎక్కువగా వుంటే వారినే ఆ అదృష్టదేవత వరిస్తుంది. అదృష్ట పోరాటంలో దైవబలం కలవారు విజయాన్ని పొందటానికి దిగువ టేబుల్ బాగా ఉపయోగపడుతుంది.

| పుట్టిన తేదీ, నెల సంవత్సరముల సమిష్టి సంఖ్యలు | అదృష్ట మిచ్చే తేదీలు | అదృష్టాన్ని ఇవ్వగల టిక్కెట్లు మొదలగు సమిష్టి సంఖ్యలు |
|---|---|---|
| **1** | **4,13,22,31,(10,28)** | **1,4,5,7** |
| **2** | **1,7,16,25, (20)** | **1,6,5,8** |
| **3** | **3,6,18,30** | **3,6,7,9** |
| **4** | **1,10,19,18, (4,22)** | **1,4,7,8** |
| **5** | **9,14,23,27,(5,7)** | **2,5,7,9** |
| **6** | **6,15,24,30,(3,9)** | **1,3,6,9** |
| **7** | **2,11,20,29, (10,4)** | **1,2,4,8** |
| **8** | **5,10,15,23, (6,15)** | **1,2,6,8** |
| **9** | **2,11,20,29, (3,24)** | **2,3,6,7** |

## జనన సంఖ్యలకు అదృష్ట-అనుకూలము కలిగించే విషయాలు

| జనన తేదీలు | మంచి తేదీలు | మంచి వారాలు | మంచి నెలలు | మంచి రంగులు | మంచి రత్నాలు రాళ్ళు | మంచి లోహాలు |
|---|---|---|---|---|---|---|
| 1. 10,19, 28 | 1,4,10<br>19,22<br>13,28,31 | ఆది<br>సోమ | మార్చి<br>ఆగష్టు<br>అక్టోబర్ | ఎరుపు<br>పసుపు<br>తెలుపు | కెంపు,ఎల్లో<br>డైమండ్<br>టోపాజ్,అంబర్ | బంగారము<br>రాగి |
| 2. 11, 20, 29 | 1,4,2,7,10,11<br>13,16,19,20,22<br>25,28,29,3 | ఆది<br>సోమ<br>శుక్ర | ఏప్రిల్,మే<br>జూన్, జులై<br>నవంబరు | తెలుపు<br>లేతాకుపచ్చ<br>లేతరంగులు | ముత్యము<br>వైక్రాంతము | వెండి<br>రాగి |
| 3. 12, 21, 30 | 3,6,9,12<br>15,18,21,24<br>27,30 | గురు<br>మంగళ | ఫిబ్రవరి<br>జూన్,సెప్టెం<br>డిశంబర్ | పసుపుపచ్చ<br>ఎరుపు | పుష్యరాగము<br>గోల్డెన్ బ్రౌన్ | బంగారము<br>వెండి |
| 4. 13, 22, 31 | 1,24,7,10,11<br>16,19,20<br>25,28,29 | ఆది<br>సోమ | జూన్<br>జూలై | ఊదాడార్కు<br>గోపంచితం<br>రంగు | గోమేధికం | సీసం<br>కంచు |
| 5. 14, 23 | 5,14,23 ముఖ్యం<br>ఇంకా 1,4,14,15<br>19,22,28,31 | బుధ<br>శుక్ర | జూలై<br>ఆగష్టు | ఆకుపచ్చ<br>బ్రౌన్‌కలర్ | మరకతం<br>(పచ్చ) | తగరము<br>అల్యూమినియం<br>యం – గాజు |

| జనన తేదీలు | మంచి తేదీలు | మంచి వారాలు | మంచి నెలలు | మంచి రంగులు | మంచి రత్నాలు రాళ్ళు | మంచి లోహాలు |
|---|---|---|---|---|---|---|
| 6. 15, 24 | 6,15,24 ముఖ్యం యింకా 3,9,12,18,21,27,30 | శుక్ర గురు మంగళ | మే అక్టోబరు | తెలుపు బ్లూ | వజ్రం (రవ్వ) ప్రవాళము ముత్యము | బంగారము-వెండి-ప్లాస్టిక్ పాలరాయి |
| 7. 16,25 | 2,4,11,13,20 22,25 | ఆది సోమ | మార్చి-ఏప్రిల్ మే-జూన్-సెప్టెం అక్టో-నవం-డిశం | తెలుపుమిశ్రం వర్ణం ఆకుపచ్చ | వైడూర్యము ముత్యములు చంద్రకాంత | పింగాణి ప్లాటినం లక్క |
| 8. 17,26 | 8,17,26 ముఖ్యం ఇంకా 5,4,14,15,23 24(1,10,29,28) | ఆది శని శుక్ర | డిశంబరు-జనవరి ఫిబ్రవరిమినహా అన్నీ మంచివి | నీలిరంగు ముదురు ఆకుపచ్చ | ఇంద్రనీలము టోపాజ్ సఫైర్ | ఇనుము-స్టీలు రాళ్ళు (రాతిచిప్పలు) |
| 9. 18,27 | 3,6,9,12,15,18 21,27 యింకా 1,10,19,28 | మంగళ గురు శుక్ర | మార్చి-ఏప్రిల్ జూన్ సెప్టెంబరు | ఎరుపు | పగడము,కెంపు గోమేధికము | రాగి పంచ లోహాలు కర్ర రాత్రిపాత్రలు |

ప్రతి ఒక్క సంఖ్యకు కొన్ని తేదీలు, వారాలు, నెలలు అదృష్టప్రదమైనవిగా వుండి విషయాన్ని చేకూరుస్తవి, అలాగే వాడవలసిన రంగులు, రత్నాలు, లోహాలు అనుకూలమైనవిగా నిర్ణయించుకొంటే శుభం కలుగుతుంది. లాటరీ పందెములు ఎప్పుడు ఏఏ సమయాలలో వెయ్యాలి గూడా తెలుసుకోవాలి. ఇంకా మనకు సంభవించే చెడుకాలాలు, ఆపదలు, ప్రమాదాలు ఏ ఏ సమయాలలో కలుగతవో తెలుసుకోవటం మన విధి. ఈ పై టేబిల్స్ ద్వారా వారి వారి జన్మసంఖ్య (తేదీలకు)లకు ఆయా విషయాలు వివరంగా తెలుపబడి వున్నవి.



# నవగ్రహములు, వాటి శాంతి విధానము

సూర్యాది నవగ్రహములలో ప్రతి గ్రహము ఒక్కొక్క సంఖ్యకు ఆధిపత్యమున హీనవైన గ్రహము ఆసంఖ్యగల వ్యక్తులయొక్క శుభఫలితములను, అదృష్టమును గూడా అట్టి గ్రహమునకు సంబంధించిన దుష్ఫలితములు, శతృరోగ, బాధా, రూపముగా ఆయా సంఖ్యా వ్యక్తులకు కలిగింపుచుండును. ఆ సమయములను జ్యోతిశ్శాస్త్రరీత్యా గుర్తించి, తగిన శాంతివిధానములను జరిపించిన ఎడల, ఆ గ్రహములు తమబలములు తిరిగి పుంజుకొని, ఆయా సంఖ్యా జాతకులకు శుభఫలితములు సమకూర్చుగలవు.

నవగ్రహములు దుష్టస్థాన సంచారము గావింపుచూ చెడు ఫలము నొసంగుచున్నప్పుడు ఈ క్రింద కనబరచిన యంత్రధారణ, ధాన్యము, దానము, నియములను చేయుచున్న గ్రహశాంతి కలుగును. సామాన్యముగా ఈ యంత్రము లను ఎర్రచందనపు కల్కమున, జాతిపుల్లతో భూర్జరపత్రమున వ్రాసి, శుచిగా పూజించి, ధూపమువేసి తావీజులోపెట్టి కుడిచేతి దండకు (భుజమునకు) కట్టుకొనుటగానీ లేక మెడలో ధరించుటగానీ చేయవలెను. మొలత్రాడుకు కట్టకూడదు. స్త్రీలు బహిష్టు సమయాలయందు ఐదవరోజున తిరిగి స్నానముచేసి ఈ యంత్రముగల తావీజును పసుపు నీటిలో తడిపి, సాంబ్రాణి ధూపమువేసి మరలా ధరింపవలసియున్నది. నియమములను తప్పకుండా భక్తిశ్రద్ధలతో ఈ విధానములను పాటించువారికి తప్పక గ్రహ తీవ్రతవల్లకలిగే అనర్థాలు, అపమృత్యు భయాలు, గండదోషాలు, తొలగి సుఖశాంతులు లభించగలవని పూర్వీకులయిన మహర్షులు గ్రంథముల ద్వారా తెలిసియున్నారు.

**1. సూర్యుని వలన కలిగే దోషాలు, వాటికి శాంతి :**

సూర్యుడు, ఆత్మ పితృకారక గ్రహము, తండ్రితో విరోధము, వ్యవహారములు, ఎదురు తిరుగుట, పంటలు సరిగా పండక పోవుట, గుండె జబ్బులు కలిగినప్పుడు రవిబలం లోపించినదని గుర్తించాలి.

**సూర్య ధ్యానం :**

**ప్రత్యక్షదేవం విశదం సహస్ర మరీచి భీశ్శోభిత భూమి దేవమ్ ।**
**సప్తాశ్వగం సద్వృత్తహస్తమాద్యం భజేఽ హం మిహిరం హృదబ్జే ॥**
**జపాకుసుమ సంకాశం కాశ్యపేయం మహద్యుతిం ।**
**తమోరిం సర్వపాపఘ్నం ప్రణతోస్మి దివాకరమ్॥**

## సూర్యయంత్రం :

**ఓం హ్రీం శ్రీం అం గ్రహాధి రాజాయ ఆదిత్యాయ స్వాహా ॥**

| | | |
|---|---|---|
| □ | □ | □ |
| □ | □ | □ |
| □ | □ | □ |

**సూర్యయంత్రం**

ఆదివారం మధ్యాహ్నం రవిహోర అనగా 1 గంట 2 గంటలు మధ్యకాలములో ఈ యంత్రమును ధరించవలెను.

ప్రతినిత్యం ఉదయం స్నానానంతరము శుచిగా సూర్యధ్యానము 12 సార్లు చేసి, మంత్రజపం 108 పర్యాయములు జపించి పైన చెప్పిన ప్రకారము ఈ యంత్రాన్ని పూజించి ధరించాలి. 12 ఆదివారాలు గోధుమలు దానం యివ్వాలి. ఆదివారం రోజు నూనె రాసుకొనుట, క్షారము, సంభోగము, మంచముమీద పరుండుట, రాత్రిభోజనము, మాంసాహారము, పరనింద, పాపకృత్యములు వగైరా విసర్జించి నియమంగా నుండవలెను.

**2. చంద్రునివల్ల కలిగే దోషాలు, వాటికి శాంతి :**

మాతృ సంబంధమైన కష్టములు, అశాంతి, గృహవ్యయము, క్షయలాంటి వ్యాధులు, కుష్ఠు, రక్త విరోచనములు, విషజంతువుల వలన బాధలు మొదలగునవి చంద్రబలము లోపించుటవల్ల కలుగును.

## చంద్ర ధ్యానం

**శంఖ ప్రభుం వేణుప్రియం శశాంకం, ఈశాన మౌళిస్థిత మీడ్యరూపమ్**
**తమీపతించామృతసిక్తగాత్రం, ధ్యాయే హృదబ్జౌ శశినంగ్రహేంద్రమ్॥**

**దదిశంఖ తుషారాభం క్షీరోదార్ణావ సముద్భవమ్ ।**
**నమామి శశినం సోమం శంభోర్మకుటభూషణమ్ ॥**

| | | |
|---|---|---|
| □ | □ | □ |
| □ | □ | □ |
| □ | □□ | □ |

**చంద్ర మంత్రం :**

ఓం శ్రీం క్లీం హం రం చం, చంద్రాయనమః ॥

**చంద్రయంత్రం**

సోమవారం చంద్ర హోరలో అనగా రాత్రి గం. 8-9 గంటల మధ్య ఈ యంత్రం ధరించాలి.

ప్రతినిత్యం ఉదయము స్నానం చేసి శుచిగా చంద్ర ధ్యానం 16సార్లు చేసి, మంత్ర జపం 108 మార్లు జపించి పై విధంగా యంత్రాన్ని పూజించి ధరించాలి. 10 సోమవారములు తెల్లని బియ్యము దానమివ్వాలి. సోమవారం గాని, పౌర్ణమి రోజున గానీ తలంటుకొనుట, నలుగు పెట్టుకొనుట, జుట్టు విరబోసుకొనుట, నల్లనివస్త్రములు ధరించుట, మాంసాహారము, సంభోగం, రాత్రిభోజనము, జూదము, మద్యపానము, మంచముపై పరుండుట వగైరా విసర్జించి నియమంగా ఉండాలి.

### 3. గురుని వల్ల కలిగే దోషాలు, వాటికి శాంతి :

బృహస్పతి (గురువు) విద్యా, ధనములకు కారకుడు, స్థిరాస్తి తరిగి పోవుట, అపనిందలు, అయినవారు శత్రువులగుట, కాలేయము, ఊపిరితిత్తులు, చర్మవ్యాధులు మొదలగునవి గురుని బలము లోపించినప్పుడు జరుగును.

## గురు ధ్యానం

**తేజోమయం, శక్తి త్రిశూల హస్తం, సురేంద్రసం సేవిత పాదపద్మమ్ ।**
**మేదానిథింమత్స్యగతం, ద్విబాహూ గురుంస్మరేన్మానసపంకజేఒహమ్॥**

**దేవానాంచ ఋషీణాంచ గురుం కాంచన సన్నిభమ్ ।**
**బుద్ధిమంతం త్రిలోకేశం తం నమామి బృహస్పతమ్ ॥**

**గురుమంత్రం :**

**ఓం హ్రీం శ్రీం గ్లౌం బృహస్పతయే వీంఠ :; శ్రీఠః ఐంఠః స్వాహా॥**

| | | |
|---|---|---|
| □□ | □ | □□ |
| □ | □ | □ |
| □ | □□ | □ |

### గురుయంత్రం

గురువారం మధ్యాహ్నం గురుహోరలో అనగా గం. 1-2 గంటలకాలం మధ్యన ఈ యంత్రం ధరించాలి.

ప్రతినిత్యం ఉదయం స్నానంచేసి శుచిగా గురు ధ్యానం 14 సారులు పఠించాలి. మంత్రజపం 108 మార్లు జపించి, పైవిధముగా ఈ యంత్రం పూజించి ధరించాలి. 7 గురువారాలు శనగలు దానం ఇవ్వాలి. గురువారం రోజు రాత్రి భోజనం, మంచంపై పరుండుట, సంభోగము, అభ్యంగనము, యితరచోట్ల భోజనము, బహిస్టు అయిన స్త్రీలతో మాట్లాడుట ఛండాల జాతుల సమాగమము, మాంసాహారము, మత్తుపదార్థములు ఉపయోగించుట, జీవహింస, వాదోపవాదములు విసర్జించి నియమంగా ఉండాలి.

### 4. రాహువు వల్ల కలిగే దోషాలు, వాటికి శాంతి :

రాహువు పితామహ నీచ జీవన-కారకుడు, సామాన్యంగా ఉచ్ఛస్థితి నుండి దిగజారిపోవుట, నీచకార్యములు చేయవలసి వచ్చుట, అకారణంగా అకస్మాత్ కలహాలు తటస్థింపు చుండుట, ముఖ సంబంధమైన పక్షవాతము, హిస్టీరియా, కాన్సర్, ఎక్కిళ్ళు, వైద్యులు నిర్ణయింపలేని వ్యాధులు కలిగి నప్పుడు ఈ రాహుబలం లోపించినట్లు గుర్తించాలి.

**రాహు ధ్యానం :**

**శీతాంశు మిత్రాంతకమీడ్యరూపం, ఘోరం చ వైడూర్యనిభంద్విబాహుమ్।**
**త్రైలోకరక్షపరమిష్టదం, తంరాహుంగ్రహేంద్రం హృదయేభజేఽహమ్॥**

**రాహు మంత్రం :**

**ఓం క్రోం క్రోం హూం హూం టం టంకధారిణే ।**
**రాహవే, రం హ్రీం శ్రీంభైం స్వాహా ॥**

| | | |
|---|---|---|
| □□ | □ | □□ |
| □□ | □□ | □□ |
| □ | □□ | □□ |

**రాహు యంత్రం**

ఆదివారం సంధ్యాసమయంలో రాహుహోర అనగా సాయంత్రం 5-6 గంటల మధ్య ఈ యంత్రం ధరించాలి.

ప్రతిరోజు ఉదయం స్నానం చేసి శుచిగా రాహుధ్యానం 11మార్లుచేసి మంత్రజపం 108 మార్లు జపించి, పైవిధంగా యంత్రాన్ని పూజించి ధరించాలి. 12 ఆదివారాలు మినుములు దానమివ్వాలి. గోపూజలు చేస్తూ సూర్యనికి వ్రాసిన నియమాల్నే వీరు ఇక్కడ పాటించాలి.

**5. బుధునివల్ల కలిగే దోషాలు వాటికి శాంతి :**

బుధుడు వ్యాపార వైద్య శాస్త్రకారకుడు. సామాన్యంగా వ్యాపారములు సరిగా సాగకుండుట, నష్టములు కల్గుట, తనయొక్క బుద్ధి తెలివి తేటలు మందగించుట, సామర్థ్యము తగ్గుట, మెదడు, ముక్కు, నోరు, నాలుక, జుట్టు, చేతులు, ఊపిరితిత్తులు, నరములు, తైరాయిడ్ గ్రంధి వీటికి సంబంధించిన బాధలు కలిగినప్పుడు బుధుని బలం లోపించినదని గుర్తించాలి.

**బుధ ధ్యానం :**

**సోమాత్మజం హంసగతం ద్విబాహుం శంఖేందురూం ఆసిపాశహస్తమ్।**
**దయానిధిం భూషణభూషితాంగం బుధంస్మరే మానసపంకజేఽహమ్॥**
**ప్రియంగు కలికాశ్యామం రూపేణ ప్రతిమం బుధం ।**
**సౌమ్యం సౌమ్య గుణోపేతం తం బుధం ప్రణమామ్యహమ్॥**

**బుధ మంత్రం**

ఓం హ్రాం క్రోం జం గ్రహనాధాయ బుధాయ స్వాహా ॥

| | | |
|---|---|---|
| □ | □ | □□ |
| □□ | □ | □ |
| □ | □□ | □ |

**బుధయంత్రం**

బుధవారం ప్రభాతవేళ బుధహోర అనగా ఉదయం 6-7 గంటలు మధ్యగానీ లేక ఆదివారం చివరి హోర యందుగాని, ఈ యంత్రం ధరించాలి.

ప్రతిరోజూ ఉదయం స్నానం చేసి బుధ ధ్యానం 25మార్లు చెయ్యాలి. మంత్రజపం 108 మార్లు జపించి 17 బుధవారాలు పచ్చ పెసలు దానం ఇవ్వాలి. పై విధంగా యంత్రాన్ని పూజించి ధరించాలి. ప్రతిబుధవారం రాత్రి భోజనము మంచము, సంయోగము, మాంసాహారము, మద్యపానం అప్పులిచ్చుట, కుష్ఠురోగులను చూచుట, పిల్లలను ఏడిపించుట, నలుపు వస్త్రములను ధరించుట తైల లేపనము విసర్జించాలి.

**6. శుక్రుని వలన కలిగే దోషాలు వాటికి శాంతి :**

శుక్రుడు కళత్రయోగ వాహనకారకుడు. భార్యాభర్తల కలహములు భాగ్యనష్టం, కళలందు రాణింపు లేకపోవుట, కిడ్నీలు, గొంతు, గడ్డము, నాభి సుఖవ్యాధులు, శ్లేష్మవ్యాదులు కల్గినప్పుడు శుక్రుడు బలహీనుడని గ్రహించాలి.

**శుక్ర ధ్యానం**

**సంతప్తకాంచన నిభం ద్విభుజం దయాళుం పీతాంబరం ధతసరో ।**
**రుహద్వందశూలమ్ క్రౌంచాసనం ఆసురసేవిత పాదపద్మం శుక్రం ।**
**స్మరే త్రినయం హృదయేం బుజేఽ హమ్॥**

**హిమకుందమృణాళాభం దైత్యానాం పరమం గురుమ్ ।**
**సర్వశాస్త్ర ప్రవక్తారం భార్గవం ప్రణమామ్యహమ్ ।**

**శుక్ర మంత్రం**

**ఓం ఐం జం గం గ్రహేశ్వరాయ శుక్రాయనమః**

| | | |
|---|---|---|
| □ | □ | □□ |
| □□ | □□ | □ |
| □ | □□ | □ |

**శుక్ర యంత్రం**

శుక్రవారం మధ్యాహ్నం శుక్రహోర అనగా గం. 1-2 గం॥ల మధ్యలో ఈ యంత్రం ధరించాలి.

ప్రతిరోజూ ఉదయం స్నానం చేసి శుచిగా శుక్రధ్యానం 32 మార్లు చెయ్యాలి. మంత్రజపం 108 మార్లు జపించి పైన తెల్పిన ప్రకారం యంత్రాన్ని పూజించి ధరించాలి. 20 శుక్రవారాలు అలచందలు (బొబ్బర్లు) దానమివ్వాలి. మాంసాహారంతో బాటుగా రవికి రాసిన నియమాలన్నీ పాటించాలి. సుహాసినీ పూజ, శివారాధన ముఖ్యంగా చెయ్యాలి.

## 7. కేతువు వలన కలిగే దోషాలు వాటికి శాంతి :

కేతువు మోక్షవిజ్ఞాన కారకుడు చపలత్వము, జ్ఞానహీనత, శత్రుబాధలు, దేశములు తిరుగుట, ఉన్మాదము, దృష్టమాంద్యము, కర్రదెబ్బలు, క్షుద్రము మంత్ర ప్రయోగములు మొదలగునవి కలిగినచో కేతువు బలహీనుడని గుర్తించాలి.

**కేతువు ధ్యానం :**

**లాంగూలయుక్తం భయదంజనానం కృష్ణాంబు భృత్సన్నిభ మేకవీరమ్।**
**కృష్ణాంబరం శక్తి త్రిశూల హస్తం కేతుం భజేమానస పంక జేౖ_హమ్॥**
**ఫలాశపుష్ప సంకాశం తారకా గ్రహ మస్తకం ।**
**రౌద్రం రౌద్రాత్మకం ఘోరం తం కేతుం ప్రణమామ్యహమ్ ॥**

**కేతు మంత్రం :**

**ఓం హ్రీం కృూం క్రూరరూపిణే కౌతలే ఐం సాః స్వాహా ॥**

| | | |
|---|---|---|
| □□ | □ | □□ |
| □□ | □□ | □ □ |
| □□ | □□ | □ □ |

**కేతు యంత్రం**

సోమవారం రాత్రి చంద్రహోరలో అనగా రాత్రి గం.లు. 8-9గంటల మధ్యలో ఈ యంత్రం ధరించాలి.

ప్రతినిత్యం ఉదయము స్నానంచేసి శుచిగా కేతుధ్యానం 39 పర్యాయాలు చెయ్యాలి. మంత్రజపం 108 మార్లు జపించి, పైన తెల్పిన ప్రకారము యంత్రాన్ని పూజించి ధరించాలి. 10 సోమవారాలు ఉలవలు దానం ఇవ్వాలి చంద్రగ్రహానికి వ్రాసిన మాదిరి నియమ నిష్టలుపాటించాలి.

## 8. శనివల్ల కలిగే దోషాలు, వాటికి శాంతి :

